వాణిజ్ ... గత వారం బెస్ట్‌సెల్లర్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
28-6-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 148 పేజీలు: 12 వెల: 8.00

ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లో ఖలిస్థానీ ఉగ్రదాడుల ముప్పు 2లో

మార్కెట్‌లోకి జొన్నగిరి బంగారం 9లో


# వెలిగొండ ఇక నీటి కుండ

## నాలుగు జిల్లాల తలరాత మార్చే ప్రాజెక్టు

### 2027కు పూర్తి, 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు

### హార్టికల్చరల్ హబ్‌గా మార్కాపురం

### నిర్వాసితులతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు



శనివారం గంటవానిపల్లెలో వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు చెక్కును అందజేస్తున్న సీఎం చంద్రబాబు

**మార్కాపురం, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** కరువు కాటకాలతో తల్లడిల్లి పోయే మార్కాపురం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే ఆలోచన దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ రామారావు ఆలోచన చేశారని, ఆ మహనీయుడి ఆలోచన కార్యరూపం దాల్చి వెలుగొండ జలాలతో దశాబ్దాల కల సహకారం కానుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు స్పష్టం చేశారు. మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల మండలం గంటవానిపల్లె సమీపం లోని వెలిగొండ ప్రాజెక్టు టన్నల్ వద్ద శనివారం ఉదయం జరిగిన నిర్వాసితుల ముఖాముఖిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు. నాలుగు జిల్లాల తలరాతలు మార్చే వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం ఓ చరిత్రగా చంద్రబాబు అభివర్ణించారు. గత పాలకుల నిరక్ష ్యం వల్లే ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమైందని, 2027 నాటికి వెలుగొండ ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేసి నాలుగు జిల్లాల్లోని 4. 47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. పెద్ద ఎత్తున వెలిగొండ పనులు చేపట్టమన్నారు. వైకాపా ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసామంటూ అంకితం చేసి తీవ్ర మోసం చేసిందన్నారు. మోసం చేయడంలో గొడ్డలి పార్టీ దిట్టని. కళ్లార్పకుండా అబద్ధాలాడి తేరుకునేలోపే మోసం చేసేస్తారన్నారు.

మోసాలు ఎలా చేస్తారో.. ప్రజలను ఏ విధంగా ఏమారుస్తారోననే విషయంపై అవగాహన కల్పించేం దుకు గొడ్డలిపార్టీ చర్యలను వివరిస్తూ మ్యూజియం పెట్టాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు గత ప్రభుత్వం కేవలం రూ.980కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 6736 కోట్లు ఖర్చు చేయడం జరిగింద >>2



శనివారం సీషెల్స్‌లో తాబేలుకు ఆకులు తినిపిస్తున్న ప్రధాని మోడీ

## అసాధారణ 'విఐపి'ని పరామర్శించిన ప్రధాని మోడీ

### సీషెల్స్‌లో 194 యేళ్ల 'జొనాథన్' అనే తాబేలును సందర్శించిన ప్రధాని

### జాతీయ వేడుకలకు హాజరు

**విక్టోరియా, జూన్ 27:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన సెషెల్స్ పర్యటనలో ఒక ప్రత్యేక అతిథిని కలిశారు. ప్రపంచంలోనే అత్యంత పెద్ద వయసు భూచర జీవిగా గిన్నిస్ రికార్డుల్లోకెక్కిన జోనాథన్ అనే తాబేలును ఆయన సందర్శించారు.సీషెల్స్ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మోడీ, ఈ >>2

# మా బలం కులం కాదు.. జనం

- కుల రాజకీయాలకు జనసేన పూర్తిగా దూరం
- పార్టీ కోసం పనిచేసేవారికే ప్రోత్సాహం
- పార్టీలో 18 వేల మంది సాధక్‌లు: డి. సిఎం పవన్





**విజయవాడ, జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** కుల రాజకీయం కేవలం ఒక పొలిటికల్ విక్టరీ ఇస్తుందేమో కానీ... అది సమాజానికి మేలు చేసే సామాజిక విజయం ఎప్పటికీ కాలేదని జనసేన అధినేత, ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.ఇటు వంటి చెత్త రాజకీయాలకు జనసైనికులు దూరంగా ఉండాలన్నారు.పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే వారికి మరిన్ని పదవులు దక్కుతాయని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించి వారి ఎదుగుదలకు సహాయం చేస్తామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ కార్యాచరణ సమావేశానికి హాజరైన జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జనసైనికులకు పలు సూచనలు చేశారు. జనసేవ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ సభ్యుల ఎంపిక గురించి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వారి వివరాలు, సమాచారాన్ని ఎప్పటికప్పుడు పారదర్శకంగా సేకరించడమే కమిటీల బాధ్యత అని పవన్ అన్నారు. కమిటీల ఎంపికపై కొందరు విమర్శలు చేస్తున్నారని, అది సరికాదని తెలిపారు.

ఎన్నేళ్లుగా కష్టపడుతు న్నారనే దాన్ని బేరీజు వేసుకునే ఎంపిక జరిగిందన్నారు. కమిటీలో ఉన్నవారికి త్వరలోనే విధివిధా నాలు అందిస్తామన్నారు. క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచా రాన్ని తన దృష్టికి తేవాలన్నారు. ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న వారిని గుర్తిం చాలని, అటువంటి కార్యకర్తలను నాయకత్వం గుర్తించకపోతే ఎలా? అని పవన్ హితవు పలికారు. కార్యకర్త ఎదిగేందుకు మనమంతా సాయంచేయాలని, నిజమైన కార్యకర్తలపై ప్రేమ, అభిమానం చూపించాలన్నారు. పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించే వారికి గుర్తింపు ఇస్తామన్నారు. పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే వారికి మరిన్ని పదవులు వస్తాయని స్పష్టం చేశారు. జనసేన పార్టీలో 18 వేలమంది సాధక్‌లు ఉన్నా రన్నారు. ఏ ఉద్యమమైనా కొత్త తరానికి విస్తరించాలని, లేకుంటే ఎదుగుదల ఉండదని పవన్‌తెలిపారు. తానుచెప్పి నట్లు ముందుకెళ్తే జనసేనకు కోటిమంది సభ్యులు ఉండేవారని, పార్టీ మహావృక్షంగా ఎదిగితే ఆ కొమ్మలపై మీరు కూర్చోవచ్చని పవన్ కల్యాణ్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నన్ను అర్థం చేసుకునే వాళ్లు నా చుట్టూ ఒక పది మంది ఉండి ఉంటే, ఈపాటికి జనసేన సభ్యత్వాలు తక్కువలో తక్కువ కోటికి చేరేవి. చిన్నపాటి ఈదురుగాలికి చెదిరిపోయే బలహీ నమైన సమూహాలు జనసేన పార్టీకి అవసరం లేదు. జనసేన సిద్ధాంతాలను బలంగా నమ్మిన 18 వేల మంది సాధకులు మనకు ఉన్నారు. వీరిలో ఉన్న అసలైన శక్తిని, నిబద్ధతను పార్టీ కోసం పూర్తిగా వినియోగించుకోవాలి. అందుకే ఈ బాధ్యతను వేరెవరికో వదలకుండా, నేనే స్వయంగా తీసుకున్నాను. గత 12 ఏళ్లుగా మీరంతా పార్టీ కోసం కష్టపడు తున్నా ఎలాంటి గుర్తింపుకు నోచుకోలేదు. అందుకే మీ అందరికీ సరైన గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ 700 మందిని కమిటీల్లో స్థానం కల్పించాం. ఇది >>2

# ఎయిర్‌పోర్టుల్లో ఇక బార్‌లు

### ఎక్సైజ్‌శాఖ గ్రీన్ సిగ్నల్

**విజయవాడ, జూన్27, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని ఎయిర్‌పోర్టుల్లో బార్ లైసెన్స్‌లకు ఎక్సైజ్ శాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. తిరుపతి ఎయిర్‌పోర్టు మినహా అన్ని ఎయిర్‌పోర్టులకు బార్ లైసెన్స్‌లు వర్తించనున్నాయి. ఎయిర్‌పోర్టు ఆపరే టర్ సిఫారసు ఉంటేనే బార్ లైసెన్స్ మంజూరు అవుతుంది. బార్ లైసెన్స్ దరఖాస్తుకు 5 లక్షల రూపాయల నాన్ రిఫండబుల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ప్రయాణికుల రద్దీ 20 లక్షలకుపైగా ఉన్న ఎయిర్‌పోర్టులకు వార్షిక రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ 25 లక్షలు రూపాయలు ఉండనుంది. ప్రయాణికుల రద్దీ 20 లక్షలలోపు ఉన్న ఎయిర్ పోర్టులకు వార్షిక రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ 15 లక్షలు రూపాయలు ఉంటుంది. ఆ ట్యాక్స్‌ను ఒకేసారి లేదా 6 సమాన వాయిదాల్లో చెల్లించే అవకాశం ఉండనుంది. ఎయిర్‌పోర్టు బార్లను 24 గంటల పాటు నిర్వహించుకునేందుకు అనుమతి ఉంటుంది. భద్రత, ఎయిర్‌పోర్టు ఆపరేషనల్ నిబంధనలకులోబడి 24X7 సేవలు ఉండను న్నాయి. బార్ లైసెన్స్ నిబంధనల్లో సవరణలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# మిషన్ వాత్సల్య

### నిరాదరణకు గురైన చిన్నారులకు 4 వేల సాయం

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో తల్లిదండ్రులు లేని పిల్లలు, ఆదరణ లేని చిన్నారులకు ఉపకరించే మిషన్ వాత్సల్యను ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకం కింద అర్హులైన పిల్లలకు ప్రతి నెలా రూ.4,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ మొత్తం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో ఆరు నెలలకు ఒకసారి జమ చేస్తారు. మిషన్ వాత్సల్య పథకం ద్వారా సంవత్సరానికి రూ.48,000 వరకు అనాథ పిల్లలకు మద్దతు లభిస్తుంది.ఈ సాయం పిల్లలు 18 యేళ్లు వచ్చే వరకు కొనసాగు తుంది. ముఖ్యంగా తల్లిదండ్రులు ఇద్దరూ లేని అనాథపిల్లలు, ఒక తల్లి లేదా తండ్రి మాత్రమే ఉన్నవారు, ప్రాణాంతక వ్యాధులతో బాధపడే తల్లిదండ్రుల పిల్లలు, యాసిడ్ అటాక్ బాధితులు, విడాకులు తీసుకున్న దంపతుల పిల్లలు, వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల్లో తల్లిదండ్రుల్ని కోల్పోయిన చిన్నారులు ఈ పథకానికి అర్హులు. దరఖాస్తు చేసుకోవాలంటే కొన్ని ముఖ్యమైన పత్రాలు అవసరం. పిల్లల బర్త్ సర్టిఫికెట్, ఆదాయ సర్టిఫి కెట్, కుల ధ్రువీకరణ, తల్లిదండ్రులు లేదా సంరక్షకుల >>2

# ప్రముఖ సినీ దర్శకుడు భాగ్యరాజ్ కన్నుమూత

### బహుభాషా నటుడు, రచయితగా గుర్తింపు

### నివాళులర్పించిన తమిళ సిఎం విజయ్, సినీ పరిశ్రమ ప్రముఖులు



**చెన్నై,జూన్ 27:** భారతీయ సినీ పరిశ్రమలో అద్భుతమైన కథా రచయితగా, తమిళ సినీ రంగంలో దిగ్గజ దర్శకుడు, నటుడిగా గుర్తింపు పొందిన కె. భాగ్యరాజ్ శనివారం చెన్నైలో కన్నుమూశారు. 73 ఏళ్ల భాగ్యరాజ్‌కు తెల్లవారుజామున ఛాతినొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. భాగ్యరాజ్‌కు భార్య పూర్ణిమ భాగ్యరాజ్, కుమారుడు శాంతను భాగ్యరాజ్, కుమార్తె శరణ్య భాగ్యరాజ్ ఉన్నారు. ఆయన ఆకస్మిక మరణవార్తతో తమిళ సినీ పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది.మరో విషాదకర విషయం ఏమిటంటే భాగ్యరాజ్ గురువు, ప్రముఖ దర్శకుడు భారతీరాజా మరణించి కేవలం 17 రోజులకే ఆయన కూడా కన్నుమూయడం సినీ వర్గాలను మరింత కలచివేసింది. దేశవ్యాప్తంగా పలువురు సినీనటులు, దర్శకులు, నిర్మాతలు, >>2

# వైసిపి కుట్రలు ఇక సాగవు

### విపక్షం ద్వంద్వ వైఖరే అమరావతి రైతుల ఆగ్రహానికి కారణం: మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, జూన్ 27, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి విషయంలో రాష్ట్ర ప్రజలను, రైతులను మోసం చేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు మళ్లీ రైతుల పేరుతో ( డా వ వా ల ు ఆడుతున్నారని మంత్రి క ి ం జ ం ా ఎ ు అ చ్చె న్నా య ు డ ు తీవ్రస్థాయిలో విమర్శించారు. అమరావతి రాజధానిని ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేసి, వేలాది మంది రైతుల జీవితాలతో చెలగాటమాడిన వారే ఇప్పుడు అమరావతి రైతు పరిరక్షణ పేరుతో కొత్త నాటకాలు ఆడటం సిగ్గుచేటు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అందుకే వైసీపీ నాయకులు ఎక్కడికి వెళ్లినా తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు అని అన్నారు. రాజకీయాల కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, ప్రజల సహనాన్ని పరీక్షిస్తే ప్రజల నుంచి తీవ్ర ప్రతిస్పందనే వస్తుంది. ప్రజలను రెచ్చగొట్టి ఆ తర్వాత బాధితులమని నటించడం వైసీపీకి అలవాటైపోయింది. అమరావతి రైతుల నిరసనలను అణచివేసేందుకు వైసీపీ పాలనలో ఎలాంటి దౌర్జన్యాలు జరిగాయో రాష్ట్ర ప్రజలకు ఇంకా గుర్తున్నాయని, ఇప్పుడు అదే రైతుల పేరుతో రాజకీయ పర్యటనలు చేయడం పూర్తిగా అవకాశవాద రాజకీయమని విమర్శించారు. గొడ్డలి పార్టీ నాయకుల పర్యటన సందర్భంగా శాంతిభద్రతలను కాపాడేందుకు విధుల్లో ఉన్న పోలీసులపైనే దాడి చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని మంత్రి మండిపడ్డారు. ఈ ఘటనలో పలు వురు పోలీసులు గాయపడటం అత్యంత విచారకరమని, ప్రజాస్వామ్యంలో పోలీసులపై దాడులకు ఎలాంటి సమర్థన ఉండదని స్పష్టం చేశారు. ప్రజలను రెచ్చగొట్టడం... ఉద్రిక్తతలు సృష్టించడం... తర్వాత నాటకాలు ఆడటం గొడ్డలి పార్టీ రాజకీయాలుగా మారాయి. అమరావతి రైతుల మనోభావాలను గౌరవించాల్సిందే తప్ప, వారిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం మానుకోవాలి అని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరిం చారు. ప్రజలనురెచ్చగొట్టడం... ఉద్రిక్తతలు సృష్టించడం... తర్వాత నాటకాలు ఆడటం గొడ్డలిపార్టీ రాజకీయాలుగా మారాయి. అలాంటి చౌకబారు రాజకీయాలను ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇక ఏమాత్రం నమ్మరు. అమరావతి రైతుల మనోభావాలను గౌరవించాల్సిందే తప్ప, వారిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం మానుకోవాలి అని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.



శనివారం మర్రిపాడులో రోడ్డుపై ధర్నా చేస్తున్న పొగాకు రైతులను అడ్డుకొంటున్న పోలీసులు

# రోడ్డెక్కిన పొగాకు రైతులు

### గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్

### మర్రిపాడులో ట్రాక్టర్ల ర్యాలీ ఉద్రిక్తం

### రైతులు, పోలీసుల మధ్య తోపులాట

**మర్రిపాడు (నెల్లూరు), జూన్ 27, ప్రభాతవార్త :** ఎట్టకేలకు ప్రస్తుత యేడాది గిట్టుబాటు ధరకోసం పొగాకు రైతులు రోడ్డు ఎక్కడం తప్పలేదు. ఈసందర్భంగా శనివారం మర్రిపాడు మండల కేంద్రంలో నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై పొగాకు రైతులు చేపట్టిన నిరసన ఉద్రిక్తంగా మారింది. గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ట్రాక్టర్ ర్యాలీని పోలీసులు అనుమతి లేదని అడ్డుకోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం మేరకు భారీగా పోలీసు బలగాలను మోహరించిన పోలీసులు ట్రాక్టర్లను ముందుకు వెళ్లకుండా నిలిపివేశారు. దీంతో ఆగ్రహించిన రైతులు జాతీయ రహదారిపై బైఠాయించి రాకపోకలను పూర్తిగా అడ్డుకున్నారు. పొగాకు రైతు >>2

# కృష్ణ లంకల్లో పర్యాటక కేంద్రాలు

### తొలిదశలో ఉద్దండరాయునిపాలెంలో ఏర్పాటు

**విజయవాడ, జూన్ 27, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధానిలో పర్యాటకులను ఆకర్షించే దిశలో ప్రభుత్వం కీలక కార్యచరణ చేపట్టింది.టూరిస్టుల ఆకర్షణకు వీలుగా కృష్ణానది లంకల్లో పర్యాటక కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. దీనికోసం ప్రకాశం బ్యారేజీ నుండి వైకుంఠపురం వరకూ ఏడు లంకలను గుర్తించారు. వీటిల్లో తొలిదశలో ఉద్దండరాయునిపాలెం వద్ద సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న లంకను రివర్ ఫ్రంట్ ఏర్పాటు కోసం ఎంపిక చేశారు. అమరావతికి ఆనుకుని కృష్ణాతీరం వెంబడి 27 కిలోమీటర్ల దూరం ఉండే ఈ ప్రాజెక్టులో కిలోమీటరు దూరం అమరావతి మెరీనా కూడా పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేస్తారు. ఇదే ప్రాంతంలో జెయింట్ వీల్‌ను కూడా ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్టులన్నీ కూడా పిపిపి పద్ధతిలోనే చేపట్టనున్నారు. పర్యాటకం కోసం గుర్తించిన లంకలూ 20 చదరపు కిలోమీటర్ల (5000 >>2



శనివారం లంగర్ ఖానాను ప్రారంభించి భక్తులకు భోజనం వడ్డిస్తున్న మంత్రి నారాయణ

# వైభవంగా రొట్టెల పండుగ

### తొలిరోజు దర్గాను సందర్శించిన భక్తులు 3 లక్షలపైనే

### నేడు 7 లక్షల మంది వచ్చే అవకాశం

### భక్తుల రద్దీకి తగినట్లు భారీ ఏర్పాట్లు: మంత్రి నారాయణ

**నెల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త - కలెక్టరేట్:** రొట్టెల పండుగ రెండో రోజు సందర్భంగా బారాషహీద్ దర్గాలో చేపట్టిన ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ శనివారం పరిశీలిం చారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ నుంచి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జిల్లా ఎస్పీ అజిత, మేయర్ సుజాత, మున్సిపల్ కమిషనర్ నందన్ తదితరులతో కలిసి భక్తుల భద్రత, నిఘా కోసం ఏర్పాటు చేసిననాలుగు అత్యాధునిక డ్రోన్లను మంత్రిప్రారంభించారు. అనంతరం లంగర్ ఖానాను ప్రారంభించి భక్తులకు భోజనం వడ్డించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ రొట్టెల పండుగ తొలిరోజు దాదాపు 3 లక్షల మంది భక్తులు దర్గాను సందర్శించగా, రెండో రోజు 4 నుంచి 5 లక్షల మంది వరకు, ప్రధాన ఘట్టం జరిగే ఆదివారం 6 నుంచి 7 లక్షల మంది వరకు భక్తులు వచ్చేఅవకాశం ఉందన్నారు. >>2

# నేడు రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 28 ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు 49.20 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేం దుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉండవల్లి క్యాంప్ ఆఫీసులో ఈ కార్యక్రమాన్ని సిఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు.

విశాఖలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పోలియో చుక్కలు వేయనున్నారు. అయిదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆరోగ్యశాఖ విజ్ఞప్తి చేసింది.

28-06pg2exHMNWJQEVRS_28-06pg2exHMNWJQEVRS.qxd 28/Jun/26 12:14 AM Page 1



# వెలిగొండ ఇక నీటి కుండ



నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్న వెలిగొండ ప్రాజెక్టు

>> న్నారు. కూటమి ప్రభుత్వం నిర్వాసితులకే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద ఇవ్వాల్సిన రూ. 905 కోట్ల గానూ తొలి విడతలు 2,357 మంది నిర్వాసితులకు రూ.300 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, సోమవారం వారి ఖాతాలో నిధులు జమ కానున్నా యన్నారు.ప్రాజెక్టు నిర్మాణ పనులకు మరో రూ. 3 వేల కోట్లకు పైగా ఖర్చు చేయనున్నామన్నారు. నిర్వాసితులకు గత ప్రభుత్వం పరిహారం ఇవ్వలేదని కనీసం సొరంగాల్లో తవ్విన మట్టిని కూడా తీయకుండా.ఫీడర్ కెనాల్ పనులను పూర్తి చేయకుండా, ఇరుక్కుపోయిన టన్నెల్ బోరింగ్ యంత్రాన్ని తీయకుండానే జాతికి అంకితం అని మోసం చేసిందన్నారు. 2014-19 మధ్య కాలంలోనే సొరంగాల పనులు చాలా వరకు పూర్తి చేశాం. వెలుగొండ ప్రాజెక్టు కోసం పూర్వీకుల మంచి సంక్రమించిన పొలాలను, ఇళ్లను వదిలి వెళ్ళిపోతున్న నిర్వాసితుల త్యాగాలను మరువలేమన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో 7,225 మంది నిర్వాసితులు ఉన్నారని ప్రతి ఒక్కరి వెనుకా ఓ విషాద గాధ ఉంటుందన్నారు. నిర్వాసితుల గోడు వెళ్లబోసుకోవాలని వస్తే కేసులు పెట్టి వైకాప ప్రభుత్వం వేధించిందని నిర్వాసితులు ముఖ్యమంత్రులు దృష్టికి తీసుకువెళ్లారు. మాది ప్రజా ప్రజా ప్రభుత్వమని, ఏ ఒక్కరూ నష్టపోకుండా 2027 నాటికి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నాలుగు జిల్లాల ప్రజల తలరాతలు మార్చేస్తా మన్నారు. హైదరాబాద్ నగరంలో తెచ్చిన ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులు కోట్లాది రూపాయలు గడించారని, అభివృద్ధి చేస్తేనే ఆదాయం వస్తుందనీ. వెలిగొండ ప్రాజెక్టు వల్ల నాలుగు జిల్లాల పరిధిలో భూముల ధరలు పెరగనున్నాయన్నారు. గత ప్రభుత్వం పెట్టిన రూ.140 కోట్ల పెండింగ్ బిల్లులను కూడా చెల్లించామని, కరవు జిల్లా పరిస్థితులను అర్థం చేసుకునే కలెక్టర్ మార్కాపురానికి నియమించామన్నారు. మార్కాపురాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. ఆర్టికల్చర్ పంటల ద్వారా రైతుల ఆదాయం మరింత పెరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పూర్వోదయ ప్రాజెక్టులో మార్కాపురం జిల్లాను కూడా చేర్చామని అగ్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా రైతులకు ఆదాయం పెరుగుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, రామాయపట్నం పోర్టు కూడా మార్కాపురానికి సమీపంలో ఉండడం వల్ల ఎగుమతులకు అనుకూలంగా ఉంటుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా నిధులు జమ చేశాం. మైక్రో ఇరిగేషన్ ద్వారా 90 శాతం సబ్సిడీపై పరికరాలు పంపిణీ చేస్తూ మరింత ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. హంద్రీనీవా ద్వారా కుప్పం చివరి భూముల వరకు నీళ్లిచ్చామని, పోలవరం ప్రాజెక్టులో డయా ఫ్రం వాల్ పడ గొట్టేలా చేసింది గత ప్రభుత్వమేనన్నారు.

ప్రభుత్వాన్ని నమ్మి అమరావతికి రైతులు భూములిస్తే.దాన్ని నిర్వీర్యం చేసి రాజధాని లేని రాష్ట్రంగా మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. అమరావతిని రాజధానిగా కేంద్రం చట్టం చేస్తే..మావిగన్ కొత్త నాటకానికి తెర తీశారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామ నాయుడు, గొట్టిపాటి రవికుమార్, డోలా భాల వీరాంజనేయులు, జిల్లా కలెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి,మార్కాపురం కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి,ఉగ్ర నరసింహారెడ్డి,ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, 20 సూత్రాల పథకం అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏలూరి డాక్టర్ రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి కందుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు గుర్తింపునిచ్చే పార్టీ తెలుగుదేశం

### - మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, జూన్ 27 ప్రభాతవార్త:** పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపునిచ్చేది తెలుగు దేశం పార్టీ అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవా సాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం విజయనగరం బంగ్లాలో పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ నాయ కుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఇతర నాయకులు నివాళులర్పించారు. ఎంపిక కాబడిన 42 మంది సభ్యులతో పార్టీ నియమ, నిబంధనలను ప్రమాణం చేయించారు. ఈ సంద ర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల అభిప్రా యాలు సేకరించటం కోసం వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆలోచనతో బుధవారాలలో బూత్ లెవెల్, మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయిలలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీ విధివిధానాలను విస్తృతపరచడం కోసం ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుత తరుణంలో సర్ ప్రక్రియలో ఎక్కువ ఓట్లు ఉన్న బూత్‌లో ప్రక్రియ వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్‌ను కలవటం జరుగుతుందన్నారు. ఓటు హక్కు వినియోగం కోసం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని, ఎక్కువ ఓట్లు కలిగిన బూత్‌లలో రోజుకు 50 ఓట్లు మాత్రమే నమోదు ప్రక్రియ జరుగుతుందని దీనిపై బిఎల్ఏ లు దృష్టి సారించాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి సైతం పరుగులు పెట్టిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వా నికి దక్కుతుందన్నారు. సోషల్ మీడియాలో తమ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం ఆర్భాటం తప్ప అధికారంలో ఉన్నప్పుడు గాని, ఇప్పుడు గాని వైకాపా ప్రజల సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఐటీడీపీ సభ్యులతో పాటు తెలుగుదేశం పార్టీ యువకులు సోషల్ మీడియా వేదికగా విస్తృత పరచాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాదులో హైటెక్ సిటీ ప్రారంభించడంతో నేడు ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఐటి ఉద్యోగస్తులుగా స్థిరపడ్డారన్నారు.

## కృష్ణ లంకల్లో పర్యాటక కేంద్రాలు

>> ఎకరాల) విస్తీర్ణంలో ఉన్నట్లు పేర్కొన్నారు. అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎజిఐసిఎల్) ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టులు చేపట్టనున్నారు. దీనికోసం డిపిఆర్ తయారు చేసేందుకు టెండర్లను ఆహ్వానించింది. ఉద్దండరాయునిపాలెం వద్ద ఏర్పాటు చేసే పైలట్ ప్రాజెక్టును 2028లో జరిగే కృష్ణా పుష్కరాల నాటికి పూర్తి చేసేలా చూడాలని ప్రతిపాదనలు రూపొందించారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటులో భాగంగా కృష్ణానదికి వరదలు వచ్చినా తట్టుకుని నిలబడేలా, పర్యావరణానికి హాని లేని విధంగా మొక్కలు ఏర్పాటు చేయనున్నారు. అలాగే లంకల మధ్యలో బోటింగు సదుపాయం కల్పించనున్నారు. ఇవన్నీ కూడా పూర్తిగా పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ పద్ధతిలో ఏర్పాటు చేయనున్నారు. ఇందులో విలాసవంతమైన పర్యాటక సర్క్యూట్లు, థీమ్ పార్కులు, ఓపెన్ ఎయిర్ థియేటర్లు, సాంస్కృతిక ప్రదర్శన వేదికలు నిర్మించనున్నారు. వీటితోపాటు ఘాట్‌లు, పబ్లిక్ ప్లాజాలు, పార్కులు, ఓపెన్ స్పేస్‌లు, సైక్లింగ్, వాకింగ్ ట్రాక్‌లు, గుర్రపు స్వారీలను అభివృద్ధి చేయాలని టెండర్లో పేర్కొన్నారు.

## వైభవంగా రొట్టెల పండుగ

>> ఈరోజు అర్ధరాత్రి గంధ మహోత్సవం, రేపు రొట్టెల పండుగ ప్రధాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నాలుగు అత్యాధునిక డ్రోన్లను వినియోగంలోకి తీసుకువచ్చామని, రాత్రి వేళల్లో కూడా స్పష్టమైన దృశ్యాలను అందించే ఈ డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వైలెన్స్ నిర్వహిస్తున్నామని చెప్పారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీటీవీ కెమెరాల ద్వారా దర్గా పరిసరాలు, ఘాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులందరూ సంతృప్తి చెందేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించిన తర్వాత గతంలో రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తుచేసిన మంత్రి, ఈసారి ప్రభుత్వం మరో రూ.5 కోట్లు కేటాయించిందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు నిధులతో కలిపి రూ.10 కోట్ల వ్యయంతో భారీ ప్రార్థనా మందిరం నిర్మిస్తున్నామని, వచ్చే రొట్టెల పండుగ నాటికి అది అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అలాగే కసుమూరు దర్గా సహా ఇతర ఆధ్యాత్మిక కేంద్రాలను అనుసంధానిస్తూ ప్రత్యేక టూరిజం సర్క్యూట్ ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా జరుగుతున్న రొట్టెల పండుగలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశామని తెలిపారు. చైన్ స్నాచింగ్, పిక్‌పాకెటింగ్, మిస్సింగ్ కేసులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. 12 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలకు ఆర్ఎఫ్ఐడి సమాచార ట్యాగ్‌లు అందజేస్తున్నామని, వాటిలో తల్లిదండ్రుల వివరాలు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ సాంకేతికత ద్వారా శనివారం మధ్యాహ్నం వరకు తప్పిపోయిన సుమారు 45 మంది పిల్లలను గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించినట్లు వెల్లడించారు. దర్గా పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, త్రాగునీరు, అన్నదానం, వైద్య సేవలు సహా అన్ని వసతులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భక్తులు వాహనాల్లో ఓవర్‌లోడ్ ప్రయాణాలుచేయకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలనికోరారు. ఈ నెల 30వతేదీ వరకు రొట్టెలపండుగ కొనసాగనున్న నేప థ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అబ్దుల్ అజీజ్ స్పష్టం చేశారు.

## ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లో ఖలిస్థానీ ఉగ్రదాడుల ముప్పు

**న్యూఢిల్లీ,జూన్ 27:** దేశానికి ఇప్పుడు మరో ఉగ్ర ముప్పు తయారైంది. ఖలిస్తాని ఉగ్ర సంస్థలు దేశానికి ప్రమాదకరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లలో ఖలిస్తాని ఉగ్రసంస్థలు దాడులు చేసే అవకాశం ఉందని కేంద్ర ఇంటెలిజెన్స్ విభాగం హెచ్చరించింది. రాబోయే రోజుల్లో ఢిల్లీ, ఉత్తరాఖండ్ లలోని దేవాలయాలు, ప్రజలు ఎక్కువగా ఉండే రద్దీ ప్రదేశాల్లో దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా విభాగం తెలిపింది. ప్రధానంగా ఇక్కడి దేవాలయాలు, మత పరమైన ప్రదేశాలు, చారిత్రక ప్రదేశాలు, ప్రభుత్వ సంస్థలు, రైల్వే స్టేషన్లు, పోలీస్ స్టేషన్లను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగే అవకాశం ఉన్నట్లు నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఈ హెచ్చరికలో నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. అలర్ట్ కొనసాగిస్తున్నారు. ఒక అనుమానాస్పద ఈ మెయిల్‌ను అధికారులు అందుకున్నారు. అందులో ఈ టార్గెట్ల గురించి ప్రస్తావించారు.

## మా బలం కులం కాదు.. జనం

>> కేవలం సమాచార సేకరణ కమిటీ మాత్రమే. క్షేత్రస్థాయి నుండి సరైన సమాచారాన్ని సేకరించడం మాత్రమే మీ బాధ్యత. మీ నియోజకవర్గాలు, పార్లమెంట్ల పరిధిలో ఎవరు నిజాయితీగా పని చేస్తున్నారు, ఎవరు చేయడం లేదనే విషయాన్ని పరిశీలకులకు స్పష్టంగా తెలియజేయాలి. మిమ్మల్ని నేను చాలా నమ్మి ఈ స్థానాల్లో పెట్టాను. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పనిచేయాలి. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 28 మంది సభ్యులతో కూడిన ఒక బలమైన బృందం పని చేస్తుంది. ఇందులో ప్రతి నియోజకవర్గానికి ఒక పరిశీలకుడు, ముగ్గురు సీనియర్ నాయకులు ఉంటారు. వీరందరితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడానికి 21 మంది సాధక్స్ ఉంటారు.కమిటీ సభ్యులైన 28 మందికి పూర్తి సహకారం అందించేందుకు నా ఆఫీస్ తరఫున ఒక ఐదుగురు సభ్యుల సపోర్ట్ టీమ్‌ను పంపుతున్నాను. క్షేత్రస్థాయి నుండి మీరిచ్చే విలువైన సమాచారం ఎక్కడా మిస్ కాకుండా చూడటమే ఈ టీమ్ ముఖ్య బాధ్యత. ఈ కమిటీ ప్రధాన బాధ్యత పార్టీ నాయకులను ఎంపిక చేయడం, పదవులు ఇవ్వడం కాదు. క్షేత్రస్థాయిలో ఎవరున్నారు, ఎలా పని చేస్తున్నారు అనే సమాచారాన్ని సేకరించడం మాత్రమే.కమిటీలో ఉన్నవారు మాకు తెలియదు, మీకు నచ్చిన వారితోనే కమిటీలు వేశారా? అని కొందరు ప్రశ్నించారు. నేనుస్పష్టంగా చెబుతున్నాను... నా సొంత ఇష్టాయిష్టాల ప్రకా రమో, నాకు నచ్చిన వారికో ఇక్కడ చోటు ఇవ్వలేదు. ఈ కమిటీ సభ్యుల ఎంపిక కోసం నేను ఒక ప్రత్యేకమైన ఫార్మాట్ తీసుకున్నాను. పార్టీలో ఎన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారు? పార్టీ కోసం ఎంత పోరాటం చేశారు? అనే అంశాలను పూర్తిగా బేరీజు వేసుకుని, పరిశీలించిన తర్వాతే వీరిని ఎంపిక చేశాం. సమాచార సేకరణ కోసం నేను మీకు ఒక ప్రత్యేకమైన ప్రొఫార్మా పంపుతాను. సదరు వ్యక్తి ఎన్ని ఏళ్లుగా పార్టీ కోసం పని చేశారు? పార్టీ తరఫున జరిగిన పోరాటాల్లో పాల్గొన్నారా? క్షేత్రస్థాయిలో వారి సమర్థత ఏంటి? వంటి అంశాలు అందులో పొందుపరుస్తాం. ఈ ప్రొఫార్మానే జనసేన పార్టీ నిర్మాణానికి ఒక రూల్ బుక్. దానికి అనుగుణంగానే సమాచారం సేకరించడం మీ బాధ్యత. మీరందించే ఆ స్పష్టమైన సమాచారం ఆధారంగా... పార్టీ ముఖ్యనాయకులతో, మీతో కలిసి కూర్చుని చర్చిస్తాను. ఆ చర్చల తర్వాతే, ఎవరికి ఏ బాధ్యతలు ఇవ్వాలనే దానిపై నేను తుది నిర్ణయం తీసుకుంటానని పవన్ పేర్కొన్నారు.

**బిసిలకు ఒకరు అధికారం ఇచ్చేదేంటి, కలిసి ఉంటే వాళ్లే ఇతరులకు ఇవ్వొచ్చు**

రాష్ట్ర జనభా 50 శాతం ఉన్న బీసీలకు ఒకరు అధికారం ఇచ్చేదేంటి, కలిసి ఉంటే వాళ్లే ఇతరులకు ఇవ్వొచ్చు అని పవన్ అన్నారు. కులం అనే భావన ఎప్పుడూ ఇంటిగడప లోపలే ఆగాలని, గడప దాటాక మన సంస్కృతి, భాష, ధర్మం పాటించాలని సూచించారు. కృష్ణలంకలో చనిపోయిన రౌడీకి కులం అంటగట్టడమేంటని ప్రశ్నించారు. సాయికృష్ణ తల్లి బాధను అర్థం చేసుకోగలనన్నారు. తనను తిట్టేవాళ్లలో ఎక్కువమంది కాపు నాయకులే ఉన్నారని, ఎవరి భుజంపై తుపాకీ పెట్టి కాలుస్తున్నారో అందరూ చూస్తున్నారని వివరించారు. ఇష్టం వచ్చినట్లు తిట్టి, నేరాలు చేసి, కులం వెనుక దాక్కోవద్దని హెచ్చరించారు.

**అభివృద్ధి చేయకుండా ఓట్లు రావు**

సంక్షేమంపైనే ఆధారపడితే ఓట్లు రావని అభివృద్ధి కూడా చేయాలని సూచించారు. అందుకే వైఎస్సార్సీ బటన్ నొక్కినా ఓట్లు రాలేదని పవన్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులు సరిగా పనిచేయకే ప్రజలు ప్రైవేటుకు వెళ్తున్నారని, అందుకే ప్రభుత్వ వ్యవస్థలను బలోపేతం చేయాలని పదేపదే చెబుతున్నానన్నారు. కేంద్రం జల్‌జీవన్ మిషన్ నిధులిచ్చినా పనులు చేయాల్సింది రాష్ట్రాలేనని గుర్తు చేశారు.

## వారం - వర్జ్యం

28-06-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, ఆరుద్ర కార్తె
చతుర్దశి రా.3.06
జ్యేష్ఠ రా.1.08
వర్జ్యం : లేదు
దు.సా.4.54-సా.5.46
రాహుకాలం - సా.4.30-6.00

## వారఫలం

**మేషం:** సహోదర, సహోదరీ వర్గం వారికి విశేషంగా సహాయ సహకారాలు అందించవలసి వస్తుంది. వస్త్రలాభం.

**వృషభం:** భూముల విషయంలో ఏర్పడిన వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. ఆరోగ్యం విషయంలో మెలకువ అవసరం.

**మిథునం:** యోగాసనాలు, మెడిటేషన్ వంటి వాటిపై మక్కువ పెరుగుతుంది. తలనొప్పి ఇబ్బంది పెట్టవచ్చు.

**కర్కాటకం:** జాయింట్ ఖాతాలను, ఆర్థిక వినియోగ విషయములో శ్రద్ధ వహించండి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:** కీలక విషయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య :** భవిష్యత్తును బంగారు బాటగా మలచుకొనే ప్రణాళిక రూపొందించు కుంటారు. శుభవార్తలు అందుకుంటారు.

**తుల:** అప్పులు ఇవ్వడం, అప్పులు తీసుకోవడం రెండూ లభించవు. వృత్తిరీత్యా వృద్ధిలో స్వల్పమందగమనం ఏర్పడుతుంది.

**వృశ్చికం:** విదేశీ పర్యటన అవకాశాలు ఉంటాయి. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి.బంధువుల కలయిక.

**ధనుస్సు:** క్రీడారంగం యందు ఆసక్తి కలిగి ఉంటారు. దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మకరం:** పూర్వం మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవలసి రావడం, ఆర్థికంగా వెనుకబాటుకు కారణం అవుతాయి.

**కుంభం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. సభ్యుల ఉన్నతికి అవిశ్రాంత కృషి చేస్తారు.

**మీనం:** ముఖ్యమైన పత్రాలపై సంతకాలు చేయునప్పుడు బాగా పరిశీలించి సంతకాలు చేయడం చెప్పదగినది. వస్త్రలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మిషన్ వాత్సల్య

>> ఆధార్ కార్డు, రేషన్ కార్డు కాపీలు, బ్యాంక్ పాస్‌బుక్ వంటివి సమ ర్పించాలి. ఈ డాక్యుమెంట్లన్నీ గెజిటెడ్ అధికారి సంతకంతో ధృవీకరించాలి. స్థానిక అంగన్‌వాడీ వర్కర్, సూపర్‌వైజర్, సీడీపీవో లేదా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారులను సంప్రదిస్తే పూర్తి వివరాలు, అప్లికేషన్ ఫారం లభిస్తాయి.ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో చదువుతున్న పిల్లలకు ఎంపికలో ప్రాధాన్యత ఇస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.72,000 మించకూడదు. పట్టణాల్లో రూ.96,000 లోపు ఉండాలి. 2026 మార్చి 31 నాటికి వయసు 18 యేళ్లలోపు ఉండాలి. ఈ పథకంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం వాటా వేస్తాయి.

## అమరావతిలో అవినీతి బహిర్గతమవుతుందనే దాడులు

### వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, జూన్ 27 ప్రభాతవార్త బ్యూరో :** రాజధాని పేరుతో అమరావతిలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని వైఎస్ఆర్సీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. రాజధానికి భూములు ఇవ్వనిరైతులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగుతోందని, చివరకు రైతుల భూముల్లోకి నీళ్ల వదులుతున్నారని తెలిపారు. ఈ నేప థ్యంలో రైతులు, రైతు పరిరక్షణ కమిటీ నేతలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బృందం వెళితే ఉండవల్లిలో టిడిపి మూకలు దాడులకు పాల్పడ్డా యని తెలిపారు. ఇటీవల రాజధాని ప్రాంతంలోని రైతులు వైఎస్ జగన్‌ను కలిసి తమ సమస్యలు తెలియజేసి న్యాయసాయం చేయాలని కోరితే రైతు పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రైతుల ఆహ్వానం మేరకు పొలాలను పరిశీలించేందుకు వెళితే టిడిపీ గూండాలు రాళ్లు, కర్రలతో దాడులుచేయడం ఏంటని ప్రశ్నిం చారు. రైతుల హక్కుల కోసం పోరా డుతున్న వారిపై పోలీసుల సమక్షం లోనే దాడులు చేయడం దుర్మార్గమని తెలిపారు.రాజధానిపేరుతో భూములు తీసుకున్న రైతులకు న్యాయం చేయా లన్నారు.

అమరావతిలో రైతులు ఎదుర్కొం టున్న సమస్యలు బాహ్య ప్రపం చానికి తెలియకుండా చేయడమే లక్ష్యంగా టిడిపిమూకలు భయభ్రాంతు లకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇదంతా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ డైరెక్షన్‌లోనే జరుగు తోందని విమర్శించారు.



శనివారం భాగ్యరాజ్ కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న తమిళ సిఎం విజయ్

## భాగ్యరాజ్ కన్నుమూత

>> అభిమానులు భాగ్యరాజ్ మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తెలుగు హీరో వెంకటేష్ స్పందిస్తూ భాగ్యరాజ్ కథలు భాషలకు అతీతంగా కోట్లాది ప్రేక్షకుల హృదయాలను తాకాయని అన్నారు. సుందరకాండ, అబ్బాయిగారు వంటి చిత్రాల్లో నటించే అవకాశం తనకు దక్కడం అదృష్టమని పేర్కొన్నారు. భారతీయ సినిమా గొప్ప దర్శకుడిని కోల్పోయిందని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.తమిళ దర్శకుడు ఎం. రాజేష్ కూడా భాగ్యరాజ్‌కు నివాళులర్పించారు. ఆయన కథనం, హాస్యం, స్క్రీన్‌ప్లే తరతరాల రచయితలు, దర్శకులకు స్ఫూర్తిగా నిలిచాయని కొనియాడారు.1953 జనవరి 7న తమిళనాడులో జన్మించిన కె. భాగ్యరాజ్ 75కు పైగా చిత్రాల్లో నటించి, దర్శకత్వం వహించారు. సామాజిక అంశాలను హాస్యంతో మేళవించి ప్రేక్షకులను అలరించడం ఆయన ప్రత్యేకత.అందా 7 నాట్కల్, ముందానై ముడిచ్చు, తూరల్ నిన్ను పోచ్చు, డార్లింగ్ డార్లింగ్ డార్లింగ్, ఇదు నమ్మ ఆళు, ఇంద్రు పోయ్ నాళై వా, మోన గీతంగళ్, రుద్ర వంటి చిత్రాలు ఘన విజయాలు సాధించాయి. వీటిలో అనేక సినిమాలు తెలుగు, హిందీ, కన్నడ, ఒరియా భాషల్లో రీమేక్ లేదా డబ్బింగ్ అయ్యాయి. నటుడిగానే కాకుండా ప్రతిభావంతమైన రచయితగాకూడా భాగ్యరాజ్ ప్రత్యేక గుర్తింపుపొందారు. కమల్‌హాసన్ నటించిన ఒరు ఖైదియిన్ డైరీ చిత్రానికి కథఅందించారు. అదేకథఆధారంగా హిందీలో తెరకెక్కిన ఆఖ్రీరాస్తా చిత్రానికి భాగ్యరాజ్ స్వయంగా దర్శకత్వం వహించారు. ఆయన మరణంతో భారతీయ సినీ పరిశ్రమ ఓ విశిష్ట సినీ మేధావిని కోల్పోయింది.

## రోడ్డెక్కిన పొగాకు రైతులు

>> లకు న్యాయం చేయాలి, గిట్టుబాటు ధర వెంటనే ప్రకటించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జాతీయ రహదారిపై ధర్నాతో కొంతసేపు వాహనాల రాకపోకలు పూర్తిగా స్థంభించాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రైతు నాయకులతో చర్చించి నిరసన విరమించాలని కోరారు. అయితే ట్రాక్టర్ ర్యాలీకి అనుమతి నిరాకరించడంపై రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో పోలీసులకు, రైతులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం రైతు సంఘం నాయకులను పోలీసులు అడ్డుకొని నిరసన విరమించాలని ఒత్తిడి తీసుకురావడంతో ఆగ్రహించిన రైతులు జాతీయ రహదారిపైనే పడుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. దీంతో మర్రిపాడు మండల కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రైతుల ఆందోళనతో కొంతసేపు హైవేపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి రాష్ట్ర నాయకులు చంద్ర రాజగోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య , జిల్లా అధ్యక్షుడు పూడిపర్తి జనార్ధన్, రమేష్, వైఎస్ఆర్‌సిపి రైతు సంఘం జిల్లా నాయకులు గంగవరపు శ్రీనివాసులునాయుడు, ఉదయగిరి రైతుసంఘం కార్యదర్శి కాకు వెంకటయ్య,చంద్ర నారాయణస్వామి, గంగినేని రవీంద్రబాబు, బొర్రా సుబ్బారెడ్డి, మాగంటి శ్రీనివాసులురెడ్డి, ఓబులురెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, గంఇనేని తిరుపతి, బోయపాటి నాగేశ్వరరావు, సుధాకర్, రంతుల్లా తదితర రైతు నాయకులు , పొగాకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'విఐపి'ని పరామర్శించిన ప్రధాని

>> సందర్భంగా అక్కడి జాతీయ బొటానికల్ గార్డెన్స్‌ను సందర్శించి ఈ అరుదైన జీవిని చూశారు. అంతేకాకుండా ఆ తాబేలుకు పచ్చటి మొక్కను కూడా తినిపించారు. సుమారు 194 ఏళ్ల వయసున్న జోనాథన్, 1832లో జన్మించినట్లు అంచనా. ప్రస్తుతం వయసు రీత్యా కంటిచూపు మందగించడం, వాసన శక్తి తగ్గడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ, అది ఆరోగ్యంగానే ఉంది. ఈ అల్డాబ్రా జాతికి చెందిన భారీ తాబేలు సెషెల్స్‌లో పర్యాటకులకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ పర్యావరణ పరిరక్షణకు చిహ్నంగా బొటానికల్ గార్డెన్స్‌లో ఒక మొక్కను నాటారు. భారత్, సీషెల్స్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. సముద్ర భద్రత, బ్లూ ఎకానమీ, వాతావరణ మార్పుల నిరోధం వంటి కీలక అంశాల్లో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. దౌత్యపరమైన పర్యటనలో ఇలాంటి ఆసక్తికరమైన సంఘటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ తాబేలును మోడీ వీక్షించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## వెనెజులాకు 63వేల కోట్ల నష్టం

### వరుస భూకంపాలతో కునారిల్లిన ప్రజలు

### మృతులు 900 పైనే.. 50 వేల మంది పైగా గల్లంతు

### అఫ్ఘాన్, పాక్, భారత్‌లోనూ కంపించిన భూమి



**కారకాస్,జూన్ 27:** తీవ్ర ఆర్థిక, రాజకీయ సంక్షోభాలతో సతమతమవుతున్న వెనిజులా దేశాన్ని వరుస భూకంపాలు కోలుకోలేని దెబ్బతీశాయి. తాజాగా శుక్రవారం మధ్యాహ్నం రిక్టర్ స్కేల్‌పై 4.9 తీవ్రతతో మరో భూకంపం సంభవించడంతో ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని గజగజ వణికిపోయారు. రాజధాని కారకస్, మరాకే నగరాల సమీపంలో భూమి కంపించడంతో ఇప్పటికే శిథిలాల అంచున ఉన్న భవనాలు మరింత దెబ్బతిన్నాయి. తొలుత వచ్చిన జంట భూకంపాల విధ్వంసం వెనిజులా చరిత్రలోనే అతిపెద్ద విపత్తుగా నిలిచింది. తాజా భూకంపంతో ఆ దేశంలో పరిస్థితులు అత్యంత దయనీయంగా మారాయి. ఐక్యరాజ్యసమితి అంచనాలప్రకారం ఇప్పటికే వెయ్యిమంది మృతిచెందగా, 50 వేలమందికిపైగా గల్లంతయినట్లు బావిస్తున్నారు. దక్షిణ అమెరికా దేశానికి ఈ భూకంపాలకారణంగా సుమారు 63 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందని ఐక్యరాజ్యసమితి అంచనావేసింది. దేశంలోని కారకస్ నగరం, లా గువేరా రాష్ట్రం ఇప్పుడు శిథిలాల దిబ్బలుగా మారాయి. రెస్క్యూ ఆపరేషన్ కు తాజా ప్రకంపనలు అడ్డంకిగా మారాయి. తొలగించిన శిథిలాలపై మళ్లీ పెద్ద పెద్ద గోడలు పడగా పరిస్థితి ఘోరంగా తయారైంది. బుధవారం సాయంత్రం వచ్చిన భూకంపాల వల్ల ఇప్పటివరకు 920 మంది మరణించినట్లు అధికారికంగా ధృవీకరించగా, 3,360 మంది తీవ్రంగా గాయపడ్డారు. అత్యంత భయంకరమైన విషయం ఏమిటంటే, దాదాపు 50 వేల మంది ఆచూకీ గల్లంతైంది. వీరంతా కూలిపోయిన భవనాల శిథిలాల కింద చిక్కుకొని ఉండవచ్చని, సహాయక చర్యలు కష్టతరంగా మారాయని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఐక్యరాజ్యసమితి తాజా అంచనాల ప్రకారం, ఈ ప్రకృతి విపత్తు వల్ల వెనిజువెలాకు సుమారు 6.7 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.63,000 కోట్లు ప్రత్యక్ష నష్టం వాటిల్లింది. పరోక్ష ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఈ నష్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న దేశానికి, ఇప్పుడు తోడైన ఈ భారీ ఆర్థిక భారం కోలుకోవడానికి దశాబ్దాల సమయం పడుతుందని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు వెనిజులాలో విషాదం కొనసాగుతుండగా, అటు దక్షిణ ఫిలిప్పీన్స్‌లోనూ భూకంపం కలకలం రేపింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.7గా నమోదైనట్లు అమెరికన్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూకంప కేంద్రం సముద్ర గర్భంలో ఉండటంతో భారీ విధ్వంసం తప్పినట్లు భావిస్తున్నారు. పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ ప్రాంతంలో ఉండటం వల్ల ఫిలిప్పీన్స్‌లో భూకంపాలు తరచూ సంభవిస్తుంటాయని, అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుతం వెనిజులాలో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు అంతర్జాతీయ దేశాల నుంచి సాయం అందుతున్నప్పటికీ, మౌలిక సదుపాయాల కొరత పెద్ద సవాలుగా మారింది. ప్రపంచదేశాల్లో కొన్నిచోట్ల భూప్రకంపనలు కూడా సంభవించాయి. ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్‌లలో కూడా భూమి కంపించింది. వీటిప్రభావం భారత్‌లోని జమ్ముకాశ్మీర్, ఢిల్లీ రాజధానిప్రాంతంలోకూడా కనిపించింది.ఈశాన్య ఆఫ్ఘనిస్తాన్‌లోని జర్మ్ ప్రాంతం దక్షిణాన 43 కిలోమీటర్ల దూరంలో ఈ భూమి కంపించింది. కాబూల్, ఖోస్త్, నంగర్‌హార్ ప్రాంతాల్లోను ఈప్రభావం పడింది. పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్, స్వాత్, హందు, ఉత్తర వజీరిస్తాన్, చిత్రాల్, రావల్పిండి ప్రాంతాల్లోకూడా భూప్రకంపనలు సంభవించడంతోప్రజలు భీతిల్లిపోయారు.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

## అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు పేరు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660000642579, వాసుపిల్లి గుర్రయ్య (రుణగ్రహీత), వాసుపిల్లి సింహాద్రి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 5,80,526/- రూ. ఐదు లక్షల ఎనభై వేల ఐదు వందల ఇరవై ఆరు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 22-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
కాకినాడ నగరం, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కాకినాడ SRO, కాకినాడ అర్బన్ మండలం (గతంలో తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా) లోని దుమ్ములపేట ప్రాంతంలో ఉన్న స్థలం మరియు దానిపై గల RCC పైకప్పు కలిగిన ఇల్లు. దీని వివరాలు: రెవెన్యూ వార్డు నం. 11, బ్లాక్ నం. 16, టౌన్ సర్వే నం. 1980, ఇంటి నం. L6-16-40/2A, అసెస్‌మెంట్ నం. 1060104966. విస్తీర్ణం: 48.65 చదరపు గజాలు లేదా 40.67 చదరపు మీటర్ల స్థలం మరియు దానిపై గల RCC పైకప్పు కలిగిన ఇల్లు సాధారణ దారులు, నీటి మార్గాలు మరియు అన్ని రకాల అనుభవ హక్కులతో సహా. సరిహద్దులు: **తూర్పున 17.7 అడుగుల రోడ్డు; పడమరన 17.7 అడుగులు యెరిపిల్లి సత్యమ్మ ఆస్తి; ఉత్తరాన 24.11 అడుగులు గద్దెపల్లి సత్యవేణి ఆస్తి; దక్షిణాన 24.11 అడుగులు పెద్ద దాసు ఆస్తి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660002119460, కొల్ల వెంకటేశ్వరరావు (రుణగ్రహీత), కొల్ల సత్యనారాయణ (సహ-రుణగ్రహీత), కొల్ల సూర్యవతి (సహ-రుణగ్రహీత) | 12-ఫిబ్రవరి-26 రూ. 5,35,851/- ఐదు లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల యాభై ఒక రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-2026 నాటికి | 22-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట SRO పరిధిలోని పనసపాడు గ్రామ పంచాయతీకి చెందిన గొంచల గ్రామంలో, సర్వే నంబర్ 179లో ఉన్న 149.3 చదరపు గజాల లేదా 124.83 చదరపు మీటర్ల) స్థలం మరియు దానిపై ఉన్న RCC మేడ (D.No. 1-199, అసెస్‌మెంట్ నం. 198). దీనికి సంబంధించిన సాధారణ దారులు, నీటి మార్గాలు మరియు అన్ని రకాల అనుభోగ హక్కులు మొదలైనవి ఇందులో అంతర్భాగం. సరిహద్దులు: **తూర్పున - 38.9 అడుగులు నొక్కు చక్రం గారి ఇల్లు, పడమరన - 38.9 అడుగులు పాఠశాల, ఉత్తరాన - 34.8 అడుగులు నొక్కు జీవరత్నం గారి ఇల్లు, దక్షిణాన - 34.8 అడుగులు రాజ వీధి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 22660000644609 & 23660000785801; గాని లోవశేఖర్ (రుణగ్రహీత), గాని సూరిబాబు (సహ-రుణగ్రహీత), గాని కామేశ్వరి (సహ-రుణగ్రహీత), గాని సుబ్బరాజా (సహ-రుణగ్రహీత) | 12-ఫిబ్రవరి-2026 రూ. 10,45,599/- పది లక్షల నలభై-ఐదు వేల ఐదు వందల తొంభై-తొమ్మిది రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 22-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం గ్రామం, పెద్దాపురం SRO పరిధిలోని వార్డు నం. 6, బొమ్మల గుడి వీధిలో ఉన్న ఆస్తి. ఇది రెండు అంశాలు కలిగిన మొత్తం 146.61 చదరపు గజాల (లేదా 122.58 చదరపు మీటర్ల) స్థలం; ఇందులో డాబా ఇల్లు, డాబా మరుగుదొడ్డి మరియు స్నానపు గది ఉన్నాయి. దీనికి సంబంధించిన వివరాలు: డోర్ నం. 8-2-15/4, అసెస్‌మెంట్ నం. 1062009104, ప్రస్తుత సర్వీస్ నం. 3580, T.S. నం. 2-5-239 & 2-5-240. సరిహద్దులు: **తూర్పున: 1) గాని సత్తిబాబుకు చెందిన 25 అడుగుల ఇల్లు, 2) గాని వెంకన్నకు చెందిన కొంత భాగం ఇల్లు ఉన్న 39 అడుగుల స్థలం ఐటమ్ 1లో; పడమరన: 1) ఐటమ్ 2లోని 24 అడుగుల స్థలం/ఇల్లు, 2) గాని రామకృష్ణకు చెందిన 38 అడుగుల స్థలం; ఉత్తరాన: 1) 13 అడుగుల ఉమ్మడి దారి, 2) 26 అడుగుల ఉమ్మడి దారి; దక్షిణాన: 1) గాని వెంకన్నకు చెందిన 13 అడుగుల స్థలం, 2) 26 అడుగుల రాజవీధి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23630000062192, సంబత్తుల వీరమణి (రుణగ్రహీత), సంబత్తుల సహదేవుడు (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 6,23,708/- ఆరు లక్షల ఇరవై మూడు వేల ఏడు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 22-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ కైకవోలు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కాకినాడ SRO, పెదపూడి మండలం (గతంలో తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా) పరిధిలోని సర్వే నంబర్ 68/4లో నమీప ఇంటి నంబర్ 1-212, ఇంటి నంబర్ 1-163 (పన్ను రసీదు ప్రకారం) కలిగిన ఇంటితో పాటు 145.42 చదరపు గజాలు లేదా 121.58 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం. సరిహద్దులు: పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య, సాధారణ దారులు, నీటి పారుదల మార్గాలు మరియు అన్ని రకాల అనుభవ హక్కులతో కూడిన 145.42 చదరపు గజాలు లేదా 121.58 చదరపు మీటర్ల ఖాళీ స్థలం. **తూర్పున: 33 అడుగుల రోడ్డు; పడమరన: 33 అడుగుల స్థలం సంబతుల గంగయ్యకు చెందినది; ఉత్తరాన: 39.08 అడుగుల స్థలం కండికట్ల నాగరాజు మరియు ఇతరులకు చెందినది; దక్షిణాన: 39.08 అడుగుల స్థలం సంబతుల చంద్రరావుకు చెందినది.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660001636834, మురారి చెల్లారావు (రుణగ్రహీత), మురారి సుభాషిని (సహ-రుణగ్రహీత), | 31-అక్టోబర్-25 రూ. 7,68,382/- (ఏడు లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే 31-అక్టోబర్-25 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
సర్వే నంబర 159 లో ఇంటి నంబర్ 3-116, అసెస్‌మెంట్ నంబర్ 377 కలిగిన RCC మేడ (టెర్రస్ హౌస్)తో పాటు 224 చదరపు గజాల లేదా 187.29 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం. పెదరాయవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, రంగంపేట మండలం, పెద్దాపురం SRO ప్రస్తుతం కాకినాడ జిల్లా, గతంలో తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉన్న ఆస్తి వివరాలు: పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య, 224 చదరపు గజాల (లేదా 187.29 చదరపు మీటర్ల) స్థలంతో పాటు RCC మేడ (టెర్రస్ హౌస్) మరియు సాధారణ దారి, నీటి పారుదల మార్గాలు, అలాగే అన్ని రకాల అనుభోగ హక్కులు మొదలైన వాటితో కూడిన ఆస్తి. సరిహద్దులు - **తూర్పు: 63 అడుగులు ఐచ్చుల ప్రభాకర రావు గారి ఇల్లు, పడమర: 63 అడుగులు CC రోడ్డు, ఉత్తరం: 32 అడుగులు CC రోడ్డు, దక్షిణం: 32 అడుగులు గొర్లి దుర్గా రావు గారి ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23630000094751, వాసిపల్లి మణి (రుణగ్రహీత), వాసిపల్లి సతీష్ (సహ-రుణగ్రహీత), | 05-జనవరి-26 రూ. 6,68,778/- (రూ. ఆరు లక్షల అరవై ఎనిమిది వేల ఏడు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే 03-జనవరి-26 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
విశాఖపట్నం జిల్లా ప్రస్తుతం అనకాపల్లి జిల్లా, ఎస్. రాయవరం మండలం, నక్కపల్లి SRO పరిధిలోని కొత్తరేవుపోలవరం గ్రామ పంచాయతీ, గుడివాడ రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 325లో, అసెస్‌మెంట్ నంబర్ 756 కలిగిన RCC మేడ గల ఇల్లు మరియు దానితో పాటు 112.62 చదరపు గజాల (లేదా 94.15 చదరపు మీటర్ల) ఖాళీ స్థలం. సాధారణ దారులు, నీటి ప్రవాహ మార్గాలు మరియు అన్ని రకాల అనుభోగ హక్కులతో కూడిన ఈ ఆస్తి సరిహద్దులు: **తూర్పున - మైలపల్లి నాగమ్మకు చెందిన 36.6 అడుగుల ఇల్లు; పడమరన - 40 అడుగుల పొడవు, 8 అడుగుల వెడల్పు గల దారి; ఉత్తరాన - చింతకాయల బంగారమ్మకు చెందిన 31 అడుగుల ఇంటి స్థలం; దక్షిణాన - ఈ పత్రం రాసిచ్చిన వారికి చెందిన 22 అడుగుల స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001180922, గెద్దం మరియమ్మ (రుణగ్రహీత), గెద్దం నాగేశ్వరరావు (సహ-రుణగ్రహీత), | 03-అక్టోబర్-25 రూ. 6,27,791/- రూ. ఆరు లక్షల ఇరవై ఏడు వేల ఏడు వందల తొంభై ఒకటి మాత్రమే 26-సెప్టెంబర్-25 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
136.66 చదరపు గజాల విస్తీర్ణం... అనకాపల్లి జిల్లా, కోటవురట్ల SRO పరిధిలోని నాతవరం మండలం, గన్నవరం గ్రామ పంచాయతీ, యరకభూపతి అగ్రహారం గ్రామంలోని సర్వే నంబర్ 15లో ఉన్న, డోర్ నంబర్ 3-95 (అసెస్మెంట్ నంబర్ 495) కలిగిన RCC మేడ (ఇల్లు) మరియు దానికి సంబంధించిన 136.66 చదరపు గజాలు లేదా 114.26 చదరపు మీటర్ల స్థలం. దీనికి సాధారణ దారి, నీటి పారుదల మార్గాలు మరియు అన్ని రకాల అనుభవ హక్కులు వర్తిస్తాయి. సరిహద్దులు: **తూర్పున - ఉల్లంపర్తి పాపకు చెందిన 41 అడుగుల ఇల్లు; పడమరన - 41 అడుగుల పంచాయతీ CC రోడ్డు; ఉత్తరాన - కొమ్మంద్రి పాములుకు చెందిన 30 అడుగుల స్థలం; దక్షిణాన - 30 అడుగుల పంచాయతీ CC రోడ్డు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001989270, సుంకర రాంబాబు (రుణగ్రహీత), సుంకర నాగ వరలక్ష్మి (సహ-రుణగ్రహీత) | 12-ఫిబ్రవరి-26 రూ. 7,39,405/- ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల నాలుగు వందల ఐదు రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
వండ్రమూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ సామర్లకోట SRO, పెద్దాపురం మండలం, గతంలో తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా) పరిధిలోని సర్వే నంబర్ 22/1లో ఉన్న 161 చదరపు గజాల స్థలం మరియు దానిపై ఉన్న RCC పైకప్పు గల ఇల్లు D.No. 4-54/1. సాధారణ దారులు, నీటి మార్గాలు మరియు అన్ని రకాల అనుభవ హక్కులతో కూడిన ఈ ఆస్తి సరిహద్దులు: **తూర్పున - 95 అడుగుల స్థలం 2వ వాటాదారు సుంకర శ్రీనివాస రావు అలియాస్ శ్రీనుబాబుకు చెందినది, పడమరన - 95 అడుగుల స్థలం టిక్కిన పెదకాపుకు చెందినది, ఉత్తరాన - 15 అడుగుల రాజవీధి, దక్షిణాన - 15 అడుగుల గోడ, గోలి జానకి రావుకు చెందినది.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660001458728, రొంపల సత్యనారాయణ (రుణగ్రహీత), రొంపల ఎర్రయ్యమ్మ (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 7,29,287/- ఏడు లక్షల ఇరవై తొమ్మిది వేల రెండు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
కొప్పాక అగ్రహారం గ్రామ పంచాయితీ మరియు గ్రామం, కోటనందూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని సర్వే నంబర్ 4/3లో ఉన్న ఇల్లు మరియు స్థలం H.No. 2-37. స్థలం విస్తీర్ణం 140.42 చదరపు గజాలు, ఇంటి నిర్మాణ విస్తీర్ణం 442 చదరపు అడుగులు. ఈ ఆస్తి తూర్పు గోదావరి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు తుని రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా పరిధిలో ఉంది. సరిహద్దులు: **తూర్పున - ఎస్. మునేలయ్య ఇల్లు, పడమరన - రాజు గారి స్థలం, ఉత్తరాన - సి.సి. రోడ్డు. దక్షిణాన కె. సూరిబాబు గారి ఇల్లు**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23630000003464, బీరోలి మౌలాలి (రుణగ్రహీత), బీరోలి గౌసియా (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 6,22,861/- రూపాయలు ఆరు లక్షల ఇరవై రెండు వేల ఎనిమిది వందల అరవై ఒకటి మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
సర్వే నంబర్ 215, ఇంటి నంబర్ 2-26, బోయలకుంట్ల గ్రామ పంచాయతీ & గ్రామం, సిర్వెల్ల మండలం, నంద్యాల జిల్లా సిర్వెల్ల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉన్న భూమి వివరాలు: విస్తీర్ణం 113.4 చదరపు గజాలు సర్వే నంబర్ 215, ఇంటి నంబర్ 2-26; నిర్మాణ విస్తీర్ణం (గ్రౌండ్ ఫ్లోర్: 900 చదరపు అడుగులు; కొలతలు: తూర్పు-పడమర 29 అడుగులు, ఉత్తర-దక్షిణం 35.2 అడుగులు; మొత్తం విస్తీర్ణం 113.4 చదరపు గజాలు. సరిహద్దులు: **తూర్పున - ముల్లా రఫీ గారి బేస్‌మట్టం, పడమరన - షేక్ నూర్ బాషా గారి బేస్‌మట్టం, ఉత్తరాన - రోడ్డు, దక్షిణాన - చక్రరాజువేముల మక్బూల్ గారి స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660000206931, కె. గీత (రుణగ్రహీత), కుంపటి రాము (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 8,24,993/- రూ. ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల తొంభై మూడు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తుమువెర్ల గ్రామ పొలం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని ఇంటి నంబర్ 4-19 గల ఆస్తి కంగనపల్లి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. దీని వివరాలు: ప్రభుత్వ మెట్ట భూమి, సర్వే నంబర్ 325, విస్తీర్ణం ఎకరం 0.05.18, H.S 0.008, ఇంటి నంబర్ 4-19, అసెస్‌మెంట్ నంబర్ 319. కొలతలు: తూర్పు నుండి పడమరకు 49 అడుగులు లేదా 14.94 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 46 అడుగులు లేదా 14.03 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 250.44 చదరపు గజాలు. ఇంటి కొలతలు: తూర్పు నుండి పడమరకు 21 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణానికి 23 అడుగులు, మొత్తం విస్తీర్ణం 483 చదరపు అడుగులు. మొత్తం భూమి విస్తీర్ణం ఎక. 0.05.18 సెంట్లు లేదా 250.44 చదరపు గజాలు. సరిహద్దులు - **తూర్పు: రాస్తా (దారి), పడమర: వెన్నపూస చంద్రశేఖర్ రెడ్డి గారి ఖాళీ స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: గంగిరెడ్డి గారి రాంభూపాల్ రెడ్డి గారి ఇల్లు**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24630000047059, బోడపాటి మస్నయ్య (రుణగ్రహీత), బోడపాటి పుష్ప (సహ-రుణగ్రహీత) | 04-డిసెంబర్-25 రూ. 7,59,686/- ఏడు లక్షల యాభై తొమ్మిది వేల ఆరు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే 02-డిసెంబర్-25 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
అనకాపల్లి జిల్లా, నక్కపల్లి SRO, పాయకరావుపేట మండలం, సత్యవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని LP నం. 2210, సర్వే నం. 56/1లో ఉన్న 96.69 చదరపు గజాల (లేదా 80.84 చదరపు మీటర్ల) ఖాళీ స్థలం మరియు దానిపై ఉన్న RCC స్లాబ్ ఇల్లు ఇ.నం. 3-42-1, అసెస్‌మెంట్ నం. 760. ఉమ్మడి దారులు, నీటి పారుదల మార్గాలు మరియు అనుబంధ హక్కులతో కూడిన ఈ ఆస్తి సరిహద్దులు: **తూర్పున - 29.06 అడుగులు యెనుగుపల్లి శ్రీరాములు ఇల్లు), పడమరన - 29.06 అడుగులు ముకురుపు పాపారావు ఇల్లు, ఉత్తరాన - 29.06 అడుగులు CC రోడ్డు, దక్షిణాన - 29.06 అడుగులు అల్లు తుక్కియ్య ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660001389757, ముదుమేళ్ల సుబ్బరాయుడు (రుణగ్రహీత), ముదుమేకల పద్మావతి (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 4,35,059/- నాలుగు లక్షల ముప్పై ఐదు వేల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
నంద్యాల జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ మరియు ఆళ్లగడ్డ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, రుద్రవరం మండలం, టి. లింగందిన్నె గ్రామ పరిధిలో ఉన్న ఆస్తి ఇంటి నం. 2-98. వివరాలు: సర్వే నం. 151/1 పైకి 243.33 చదరపు గజాల విస్తీర్ణం. కొలతలు: తూర్పు-పడమర 36 1/2 అడుగులు, ఉత్తర-దక్షిణం 60 అడుగులు. సరిహద్దులు: **తూర్పున - రాస్తా, పడమరన - రాజయ్య గారి స్థలం, ఉత్తరాన - నంద్యాల రామచంద్ర రెడ్డి గారి స్థలం, దక్షిణాన - నా మిగిలిన స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660000471702, ముదుమేళ్ల సుబ్బరాయుడు (రుణగ్రహీత), ముదుమేళ్ల పద్మావతి (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 7,52,369/- ఏడు లక్షల యాభై రెండు వేల మూడు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఆస్తి: ఇంటి నం. 2/98, సర్వే నం. 151/1, టి. లింగందిన్నె గ్రామ పంచాయతీ & గ్రామం, రుద్రవరం మండలం, నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా. విస్తీర్ణం: 243.33 చదరపు గజాలు. నిర్మిత ప్రాంతం 1000 చదరపు అడుగులు. సరిహద్దులు: **తూర్పు-పడమర వైపు 36 1/2 అడుగులు, ఉత్తర-దక్షిణం వైపు 60 అడుగులు, మొత్తం విస్తీర్ణం 243.33 చదరపు గజాలు. తూర్పున - రాస్తా, పడమరన - రాజయ్య గారి స్థలం, ఉత్తరాన - నంద్యాల రామచంద్ర రెడ్డి గారి స్థలం, దక్షిణాన - నా మిగిలిన స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660000036000, మనపోగు చంద్రన్న (రుణగ్రహీత), మనపోగు లక్ష్మీదేవి (సహ-రుణగ్రహీత), | 15-జూలై-25 రూ. 6,70,838/- ఆరు లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే 15-జూలై-25 నాటికి | 24-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
నమోదిత బహుమతి పత్రం – Gift Deed, డాక్యుమెంట్ నం. 15408/2023, తేదీ: 12-12-2023 ప్రకారం) కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా - కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ పరిధి, కర్నూలు జిల్లా, ఇంటి నం. 2-206, వార్డు నం. 2, విస్తీర్ణం 69.44 చదరపు గజాలు. సర్వే నం. 355 పైకి, ఉలిన్‌కొండ, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 518218. మొత్తం విస్తీర్ణం 69.44 చదరపు గజాలు, నిర్మాణ విస్తీర్ణం 200 చదరపు అడుగులు. సరిహద్దులు మరియు కొలతలు ఇంటి ఆస్తి - గ్రౌండ్ ఫ్లోర్: **తూర్పు వైపు: 12.5 అడుగులు, పడమర వైపు: 12.5 అడుగులు, ఉత్తర వైపు: 50 అడుగులు, దక్షిణ వైపు: 50 అడుగులు. తూర్పున: సందు/దారి, పడమరన: చిన్న నాగరాజు గారి ఇల్లు, ఉత్తరాన: రోడ్డు, దక్షిణాన: సుంకన్న గారి స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001098306, షేక్ అహ్మద్ రసూల్ (రుణగ్రహీత), షేక్ షబానా (సహ-రుణగ్రహీత), | 11-ఫిబ్రవరి-26 రూ. 6,41,912/- ఆరు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల పన్నెండు మాత్రమే 10-ఫిబ్రవరి-26 నాటికి | 24-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఇంటి ఆస్తి (గ్రౌండ్ ఫ్లోర్), సర్వే నం. 355, అసెస్‌మెంట్ నం. 1481, పత్రం ప్రకారం ఇల్లు నం. 8-79, ఉలిందకొండ గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా అం.ప్ర-518218, కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ మరియు కర్నూలు రిజిస్ట్రేషన్ పరిధి. మొత్తం విస్తీర్ణం 121.50 చదరపు గజాలు నిర్మాణ విస్తీర్ణం 515 చదరపు అడుగులు. కొలతలు: తూర్పు వైపు 13.5 అడుగులు, పడమర వైపు 13.5 అడుగులు, ఉత్తర వైపు 40.5 అడుగులు, దక్షిణ వైపు 40.5 అడుగులు. సరిహద్దులు - **తూర్పు: తెలుగు సరస్వతి ప్లాట్, పడమర: తెలుగు అయ్యన్న ప్లాట్, ఉత్తరం: రస్తా, దక్షిణం: యు. లక్ష్మన్న మరియు ఇతరుల భూమి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001098116, శ్రీరామ కృష్ణవేణి (రుణగ్రహీత), శ్రీరామ సంజీవ (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 8,77,677/- ఎనిమిది లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఇంటి ఆస్తి గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నం: 3-211, అసెస్‌మెంట్ నం: 996, సర్వే నం: 455, వామసముద్రం గ్రామం, తడకనపల్లి గ్రామ పంచాయతీ, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా, AP-518218. కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉంది. వివరాలు: మొత్తం విస్తీర్ణం 146.66 చదరపు గజాలు మరియు నిర్మాణ విస్తీర్ణం 609 చదరపు అడుగులు. కొలతలు (గ్రౌండ్ ఫ్లోర్): తూర్పు వైపు 33.00 అడుగులు, పడమర వైపు 33.00 అడుగులు, ఉత్తర వైపు 40.00 అడుగులు, దక్షిణ వైపు 40.00 అడుగులు. సరిహద్దులు - **తూర్పు: బోయ చిన్న నారాయణ స్థలం, పడమర: జగ్గుల రాజ్ ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: జంగం మహేశ్వరయ్య ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 25660000068937, మాదిగ మౌలాలి (రుణగ్రహీత), మాదిగ పద్మావతి (సహ-రుణగ్రహీత) | 08-డిసెంబర్-25 రూ. 7,16,737/- ఏడు లక్షల పదహారు వేల ఏడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే 06-డిసెంబర్-25 నాటికి | 24-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిరాస్తి డాక్యుమెంట్ వివరాలతో కూడినది నం. 35429/2024, తేదీ 21-12-2024. ఇంటి ఆస్తి గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నం. 3-95-3, సర్వే నం. 251 పైకి, అసెస్‌మెంట్ నం. 390, దిన్నెదేవరపాడు గ్రామం, కర్నూలు మండలం, కర్నూలు జిల్లా - 518001. కొలతలు: తూర్పు-పడమర 36.8 అడుగులు మరియు ఉత్తర-దక్షిణం 22.3 అడుగులు, మొత్తం విస్తీర్ణం 820.64 చదరపు అడుగులు లేదా 91.18 చదరపు గజాలు అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. సరిహద్దులు: **తూర్పున - మద్దమ్మ ఇల్లు, పడమరన - రోడ్డు, ఉత్తరాన - రంగన్న ఇల్లు, దక్షిణాన - రాజా గోపాల్ స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 22660000701682, బట్టల శివశంకర్ (రుణగ్రహీత), బట్టల వరలక్ష్మి (సహ-రుణగ్రహీత), | 28-ఫిబ్రవరి-25 రూ. 4,76,960/- నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల తొమ్మిది వందల అరవై రూపాయలు మాత్రమే 24-ఫిబ్రవరి-25 నాటికి | 24-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఇంటి స్థలం/ఆస్తి, ఇంటి నం. 3-6 పాత డోర్ నం. 2/67, అసెస్‌మెంట్ నం. 183, 3వ వార్డు, కక్కలపల్లె గ్రామ పంచాయతీ, కక్కలపల్లె గ్రామం, అనంతపురం మండలం & జిల్లా, అనంతపురం రూరల్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా. అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉంది. వివరాలు: ఇంటి నం. 3-6, పాత డోర్ నం. 2/67, అసెస్‌మెంట్ నం. 183, సర్వే నం. 274/1 పైకి, విస్తీర్ణం 32.66 చదరపు గజాలు లేదా 27.30 చదరపు మీటర్లు. కొలతలు: తూర్పు-పడమర వైపున 14 అడుగులు లేదా 4.26 మీటర్లు; ఉత్తర-దక్షిణం వైపున 21 అడుగులు లేదా 6.39 మీటర్లు; మొత్తం వైశాల్యం 32.66 చదరపు గజాలు. 27.30 చదరపు మీటర్లు. **తూర్పున: హరిజన పక్కీరప్ప ఇల్లు, పడమరన: సురుగంటి రాముడు ఇల్లు, ఉత్తరాన: రోడ్డు, దక్షిణాన: ఎర్రం అంజనేయులు ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24660001231735, దుదేకుల రఫీ (రుణగ్రహీత), దుదేకుల భాను బీ (సహ-రుణగ్రహీత), | 21-జనవరి-26 రూ. 5,74,820/- రూపాయలు ఐదు లక్షల డెబ్బై నాలుగు వేల ఎనిమిది వందల ఇరవై మాత్రమే 21-జనవరి-26 నాటికి | 24-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు అనంతపురం రూరల్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని బుక్కరాయసముద్రం మండలం, గోవిందంపల్లి గ్రామ పొలం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న ఆస్తి వివరాలు: ఆస్తి స్వభావం - ప్రభుత్వ మెట్ట భూమి, సర్వే నం. 313/1 మరియు 313/2; విస్తీర్ణం 0.01.38 ఎకరాలు (Paiki), ఇంటి స్థలం (H.S) 0.006, ప్లాట్ నం. 88, డోర్ నం. 2-88, అసెస్మెంట్ నం. 389, కొలతలు: తూర్పు-పడమర 15 అడుగులు లేదా 4.57 మీటర్లు, ఉత్తర-దక్షిణ 40 అడుగులు లేదా 12.19 మీటర్లు, మొత్తం విస్తీర్ణం 0.01.38 ఎకరాలు లేదా 66.66 చదరపు గజాలు. సరిహద్దులు: **తూర్పున - వెంకట స్వామి ఇల్లు, పడమరన - నాగేంద్ర ఇల్లు, ఉత్తరాన - పాదుసా ఇల్లు, దక్షిణాన - రాస్తా.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23660000982480, గుడ్ల సామ్రాట్ (రుణగ్రహీత), గుడ్ల బాలకుమారి (సహ-రుణగ్రహీత), | 17-అక్టోబర్-25 రూ. 8,97,555/- ఎనిమిది లక్షల తొంభై ఏడు వేల ఐదు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** తేదీ 20-03-2023 నాటి నమోదిత సెటిల్‌మెంట్ డీడ్ (పత్రం సంఖ్య 1294/2023) ప్రకారం, షెడ్యూల్ ఆస్తి అనేది ఖాళీ స్థలం. దీని విస్తీర్ణం 101.06 చదరపు గజాలు లేదా 84.50 చదరపు మీటర్లు. ఇది శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం, పొందూరు సబ్-డివిజన్, షేర్ మహమ్మద్‌పురం గ్రామ పంచాయతీ పరిధిలోని షేర్ మహమ్మద్‌పురం రెవెన్యూ గ్రామానికి చెందిన లింగాలపేట గ్రామంలో (లింగాలపేట హ్యామ్లెట్), సర్వే నంబర్ 274 (గ్రామకంఠం)లో భాగమై ఉంది. ఈ ఖాళీ స్థలం కొలతలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు-పడమర దిశలో ఉత్తర వైపున 21.9 అడుగులు, తూర్పు-పడమర దిశలో దక్షిణ వైపున 16 అడుగులు (సగటున 18.95 అడుగులు లేదా 5.77 మీటర్లు); ఉత్తర-దక్షిణ దిశలో 48 అడుగులు లేదా 15.18 మీటర్లు. సరిహద్దులు: **తూర్పున పంచాయతీ సి.సి. రోడ్డు, పడమరన షేక్ చాంద్ బీబీ గారి స్లాబ్ ఇల్లు, ఉత్తరాన పంచాయతీ రోడ్డు, దక్షిణాన కూన గణపతి గారి స్లాబ్ ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23630000092254, శ్రీమతి కర్రి గంగమ్మ - దివంగత శ్రీ కర్రి లక్ష్మణ రావు గారి భార్య మరియు చట్టపరమైన వారసురాలు (రుణగ్రహీత), కర్రి సాయి - దివంగత శ్రీ కర్రి లక్ష్మణ రావు గారి కుమారుడు మరియు చట్టపరమైన వారసుడు (సహ-రుణగ్రహీత), | 10-ఫిబ్రవరి-26 రూ. 9,59,421/- తొమ్మిది లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల ఇరవై ఒక్క రూపాయి మాత్రమే 09-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ:-** నమోదిత సెటిల్మెంట్ డీడ్ పత్రం నం. 4912/2023, తేదీ 05-10-2023 ప్రకారం, శ్రీకాకుళం జిల్లా, పొందూరు సబ్-డివిజన్, జి.సిగడం మండలం, పాలఖండ్యం గ్రామ పంచాయతీ, జగన్నాథపురం రెవెన్యూ గ్రామంలోని సర్వే నం. 171-1లో ఉన్న 64.44 చదరపు గజాలు (లేదా 53.88 చదరపు మీటర్లు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం. దీని సరిహద్దులు: **తూర్పున - దొప్ప సింహాద్రి గారి స్లాబ్ ఇల్లు, పడమరన - దొప్ప పైడమ్మ గారి స్లాబ్ ఇల్లు, ఉత్తరాన - దొప్ప అప్పల నాయుడు గారి ఖాళీ స్థలం, దక్షిణాన - పంచాయతీ సి.సి. రోడ్డు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) (రుణ ఖాతా నం.) 24660001767486, గోక వెంకటరమణ (రుణగ్రహీత), గోక పైడితల్లి (సహ-రుణగ్రహీత), | 05-జనవరి-26 నాటికి రూ. 6,91,661/- ఆరు లక్షల తొంభై ఒక్క వేల ఆరు వందల అరవై ఒక్క రూపాయి మాత్రమే 01-జనవరి-26 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
శ్రీకాకుళం జిల్లా, పొందూరు సబ్-డివిజన్, జి.సిగడం మండలం, చెట్టుపోదిలం గ్రామ పంచాయతీ, చెట్టుపోదిలం రెవెన్యూ గ్రామంలోని గ్రామ కంఠం సర్వే నం. 82లో ఉన్న ఖాళీ స్థలం. దీని కొలతలు: తూర్పు-పడమర దిశలో 20 అడుగులు లేదా 6.1 మీటర్లు, ఉత్తర-దక్షిణ దిశలో 32 అడుగులు లేదా 9.76 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 71.111 చదరపు గజాలు. ...గజాలు లేదా 59.458 చదరపు మీటర్లు, దీని సరిహద్దులు: తూర్పున గోక చిన్న అప్పమ్మ గారి స్లాబ్ ఇల్లు, పడమరన ఇతరుల ఖాళీ స్థలం, ఉత్తరాన సి.సి. రోడ్డు, దక్షిణాన సి.సి. రోడ్డు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23630000017358, బంకపిల్లి పెద్దిరాజు (రుణగ్రహీత), బంకపల్లి సోమేశ్వరరావు (సహ-రుణగ్రహీత), బంకపల్లి ప్రసాద్ (సహ-రుణగ్రహీత), బంకపిల్లి అసిరమ్మ (సహ-రుణగ్రహీత) | 18-ఆగస్టు-25 రూ. 9,83,171/- రూ. తొమ్మిది లక్షల ఎనభై మూడు వేల నూట డెబ్బై ఒకటి మాత్రమే 16-ఆగస్టు-25 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** తాకట్టుదారు ఈ స్థిరాస్తికి సంపూర్ణ యజమాని మరియు దీనిపై పూర్తి హక్కులు కలిగి ఉన్నారు. చీపురుపల్లి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో 27-01-2023న నమోదైన సెటిల్మెంట్ డీడ్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ నం. 254/2023 ప్రకారం, విజయనగరం జిల్లా, చీపురుపల్లి మండలం, గొల్లలపాలెం రెవెన్యూ గ్రామం మరియు పంచాయతీ పరిధిలోని సర్వే నం. 77-1లో 221.85 చదరపు గజాల (186.35 చదరపు మీటర్లు) విస్తీర్ణం కలిగిన స్థలం (ఇకపై 'సదరు ఆస్తి'గా పేర్కొనబడుతుంది) తాకట్టు పెట్టబడింది. దీని సరిహద్దులు: తూర్పున బంకాపల్లి సూరప్పదు గారి ఖాళీ స్థలం, పడమరన చందక చిన్నయ్య గారి ఖాళీ స్థలం, ఉత్తరాన దువ్వు రమణ గారి ఖాళీ స్థలం, దక్షిణాన మట్టి రోడ్డు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24630000039094, చుక్క రాధాకృష్ణ (రుణగ్రహీత), చుక్క లక్ష్మి (సహ-రుణగ్రహీత), చుక్క వెంకటి (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 9,92,409/- తొమ్మిది లక్షల తొంభై రెండు వేల నాలుగు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 1241/2023 ఈ నివాసయోగ్యమైన ఖాళీ స్థలం విజయనగరం జిల్లా, తేర్లం సబ్ డివిజన్, తేర్లం మండలం, రంగప్పవలస గ్రామ పంచాయతీ, రంగప్పవలస గ్రామం, ఎస్.సి. వీధిలో ఉన్న గ్రామ కంఠం సర్వే నెం. 38 భాగంలో ఉంది; కొలతలు: తూర్పు-పడమర - 26 అడుగులు లేదా 7.93 మీటర్లు; ఉత్తర-దక్షిణంగా 36 అడుగులు లేదా 10.98 మీటర్ల పొడవున, 104 చదరపు గజాలు లేదా 86.95 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలానికి ఈ క్రింది సరిహద్దులు ఉన్నాయి: తూర్పు: చుక్క సూర్యనారాయణ యొక్క ఖాళీ స్థలం, పడమర: చుక్క నరసింహులు యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: నీటి కాలువ మరియు సి.సి. రోడ్డు, దక్షిణం: యజమాని యొక్క ఖాళీ స్థలం.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660001189414, మేక శ్రీను బాబు (రుణగ్రహీత), మేక దుర్గ (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 4,81,944/- నాలుగు లక్షల ఎనభై ఒక్క వేల తొమ్మిది వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిరాస్తి: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం సబ్-రిజిస్ట్రీ పరిధి, ఉప్పలగుప్తం మండలం, వనపల్లిపాలెం గ్రామ పంచాయతీ, ఉప్పలగుప్తం గ్రామం, R.S. నం. 602/1లో ఉన్న 121 చదరపు గజాల విస్తీర్ణంలో RCC భవనం D.No. 2-117. కొలతలు: తూర్పు-పడమర 47-0 అడుగులు మరియు ఉత్తర-దక్షిణం 23-3 అడుగులు; మొత్తం 409.0 చదరపు అడుగుల విస్తీర్ణం అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో నిర్మించబోయే నిర్మాణాలతో సహా. సరిహద్దులు: **తూర్పున - డి. వెంకటేశ్వరరావు భవనం, పడమరన - దోనిపాటి శ్రీనివాసరావు రేకుల షెడ్డు, ఉత్తరాన - రోడ్డు, దక్షిణాన - పంచాయతీ చెరువు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23630000082953, మేక మధుబాబు (రుణగ్రహీత), మేక అనంతలక్ష్మి (సహ-రుణగ్రహీత), మేక సత్యనారాయణ (సహ-రుణగ్రహీత) | 11-ఫిబ్రవరి-26 రూ. 9,90,989/- తొమ్మిది లక్షల తొంభై వేల తొమ్మిది వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే 10-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా గతంలో తూర్పు గోదావరి జిల్లా, సబ్-రిజిస్ట్రీ, అల్లవరం మండలం, దేవగుప్తం గ్రామ పంచాయతీ ప్రాంతం, దేవగుప్తం రెవెన్యూ గ్రామం, జిరాయితీ మెట్ట భూమి, R.S. నం. 575/1, విస్తీర్ణం 0.05 ఎకరాలు అంటే 242 చదరపు గజాల స్థలం. ప్రస్తుత ఇంటి నం. 5-42, పాత ఇంటి నం. 5-63 (పత్రం మొగల్తూరు SROలో నమోదు చేయబడింది కానీ ఆస్తి అల్లవరం SRO పరిధిలోకి వస్తుంది); అన్ని అనుబంధ హక్కులతో సహా సరిహద్దులు: **తూర్పున - రోడ్డు, పడమరన - ముత్తబత్తుల కృష్ణమూర్తి గారి స్థలం, ఉత్తరాన - క్లెయిమెంట్ (హక్కుదారు) స్థలం, దక్షిణాన - ఉమ్మడి దారి.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660002394400, బల్ల జగదీష్ కుమార్ (రుణగ్రహీత), బల్ల సతీష్ కుమార్ (సహ-రుణగ్రహీత), బల్ల లక్ష్మి (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 7,87,440/- (ఏడు లక్షల ఎనభై ఏడు వేల నాలుగు వందల నలభై రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, అల్లవరం మండలం, దేవగుప్తం గ్రామ పంచాయతీ, దేవగుప్తం గ్రామం, గ్రామకంఠం RS నం. 415-7లో 0.02 1/2 సెంట్ల విస్తీర్ణం (121 చదరపు గజాలకు సమానం) గల స్థలం మరియు దానిపై ఉన్న RCC భవనం ఇంటి నం. 3-35; అన్ని అనుబంధ హక్కులతో సహా సరిహద్దులు: **తూర్పున - దారి, పడమరన - కల్వకొలను తారకరామారావు గారి భూమి, ఉత్తరాన - 4 అడుగుల వెడల్పు గల ఉమ్మడి దారి, దక్షిణాన - బల్ల వీరేశ్ కుమార్ గారి భవనం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) (రుణ ఖాతా నం.) 24660002505734, నంబల వీర వెంకట నాగ పుష్ప రావు (రుణగ్రహీత), నంబల సునీత (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 6,83,018/- ఆరు లక్షల ఎనభై మూడు వేల పద్దెనిమిది రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిరాస్తి వివరాలు: 0-02 సెంట్ల విస్తీర్ణం అంటే 96.8 చదరపు గజాలు పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, మొగల్తూరు SRO పరిధిలోని మోడి గ్రామ పంచాయతీ, ముత్యాలపల్లి రెవెన్యూ గ్రామం, R.S.No. 160/7లో D.No. 2-44 కలిగి ఉన్న స్థలం మరియు అందులోని RCC భవనం (మొత్తం విస్తీర్ణం 96.8 చదరపు గజాలు, ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలతో సహా). సరిహద్దులు: **తూర్పున - కొండేటి సత్యనారాయణ స్థలం 5 అడుగుల వెడల్పు గల ఉమ్మడి దారి, పడమరన - పులపర్తి తాతాజీ స్థలం, ఉత్తరాన - సిమెంట్ రోడ్డు మరియు నంబల వీర వెంకట నాగ పుష్పారావు స్థలం, దక్షిణాన - పులపర్తి తాతాజీ స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 22630000038960; చెట్ల దిలీప్ కుమార్ (రుణగ్రహీత), చెట్ల గ్రాసు (సహ-రుణగ్రహీత), చాట్ల మరియమ్మ (సహ-రుణగ్రహీత). | 11-ఫిబ్రవరి-26 రూ. 7,35,622/- రూ. ఏడు లక్షల ముప్పై ఐదు వేల ఆరు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే 10-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం మండలం, వీరవాసరం SRO పరిధిలోని కొంతివాడ గ్రామ పంచాయతీ, కొంతివాడ గ్రామం, R.S.No. 214లో D.No. 5-11 కలిగి ఉన్న 97 చదరపు గజాలు లేదా 42 చదరపు మీటర్ల స్థలం మరియు అందులోని మంగళూరు పెంకుటి ఇల్లు. సరిహద్దులు: **తూర్పున - దారి మరియు కొడమంచిలి పుల్లయ్య స్థలం (29'00"), పడమరన - పంచాయతీ రోడ్డు (25'00"), ఉత్తరాన - కందెల్లి ఆనందరావు స్థలం (33'06"), దక్షిణాన - బాదంపూడి రుత్తమ్మ స్థలం (31'00").**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23660000278985, చించిలాపు మోహన్ కుమార్ (రుణగ్రహీత), చించిలాపు సత్యవతి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 8,24,464/- రూ. ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల నాలుగు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఆస్తి వివరాలు: 72.6 చదరపు గజాలు (లేదా 60.70 చదరపు మీటర్లు) విస్తీర్ణం కలిగిన స్థలం మరియు అందులోని R.C.C. భవనం D.No. 15-3-6/151A మరియు D.No. 15-3-6/B33, R.S.No. 613/2, పాలపర్తి వారి వీధి, నరసాపురం, నరసాపురం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. సరిహద్దులు: **తూర్పున: సజ్జ మారమ్మ భవనం, పడమరన: మున్సిపల్ సిమెంట్ రోడ్డు, ఉత్తరాన: పొగిరి నారాయణమ్మ భవనం, దక్షిణాన: అల్లాడని సత్యనారాయణ ఇల్లు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660002118782, కుదుపూడి దుర్గా శ్యామలరావు (రుణగ్రహీత), కుదుపూడి నాగ దుర్గ (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 10,36,601/- రూ. పది లక్షల ముప్పై ఆరు వేల ఆరు వందల ఒక రూపాయి మాత్రమే) - 11-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిరాస్తి: D.No. 6-248, R.S.No. 81-21, మొత్తం 241.77 చదరపు గజాల విస్తీర్ణం, అంబాజీపేట సబ్-రిజిస్ట్రీ పరిధి, బండారులంక గ్రామం, అమలాపురం మండలం. సరిహద్దులు: మొత్తం విస్తీర్ణం 241.77 చదరపు గజాలు. అందులో ఉన్న ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలతో కూడిన స్థలం - **తూర్పున: దొమ్మేటి బుల్లియ్య గారి స్థలం 45-04, పడమరన: పంచాయతీ రోడ్డు 45-04, ఉత్తరాన: దంగేటి సింహాచలం గారి RCC భవనం 48, దక్షిణాన: ముషిని శ్రీరాములు గారి RCC భవనం 48.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24630000058598, కొల్లాటి కనకరాజు (రుణగ్రహీత), కొల్లాటి కాంచన (సహ-రుణగ్రహీత), | 05-జనవరి-26 నాటికి రూ. 10,20,165/- రూ. పది లక్షల ఇరవై వేల నూట అరవై ఐదు రూపాయలు మాత్రమే 01-జనవరి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** అసలు రిజిస్టర్డ్ దాఖలు దస్తావేజు (డాక్యుమెంట్ నం. 4458/2024 - సెటిల్మెంట్ డీడ్) ప్రకారం: పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, మొగల్తూరు గ్రామ పంచాయతీ, మొగల్తూరు గ్రామం, మొగల్తూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని R.S. నం. 381/19లో ఉన్న ఎక.0-04 సెంట్లు లేదా 193.6 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం మరియు దానిపై ఉన్న RCC భవనం (D.నం. ...). 16-62, దీనిని ఇకపై "సదరు ఆస్తి"గా పేర్కొంటారు మరియు ఇది కింద వ్రాయబడిన మొదటి షెడ్యూల్‌లో మరింత వివరంగా వివరించబడింది. ఇందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా మొత్తం విస్తీర్ణం 1140 చదరపు అడుగులు. **తూర్పున: రోడ్డు, పడమరన: మోకా పరశురాముడికి చెందిన ఇల్లు మరియు స్థలం, ఉత్తరాన: దస్తావేజుదారుల మిగిలిన స్థలం, దక్షిణాన: రోడ్డు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24630000057290, ఈడ శ్రీనివాసరావు (రుణగ్రహీత), ఈడ రెబెక్కా (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 నాటికి రూ. 6,74,688/- రూపాయలు ఆరు లక్షల డెబ్బై నాలుగు వేల ఆరు వందల ఎనభై ఎనిమిది మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 23-జూన్-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** (అసలు రిజిస్టర్డ్ దాఖలు దస్తావేజు/డాక్యుమెంట్ నం. 4497/2024 ప్రకారం) డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం (మలికిపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి), శంకరగుప్తం గ్రామ పంచాయతీ, శంకరగుప్తం గ్రామంలోని R.S. నం. 453/4లో 0-02 సెంట్లు లేదా 96.8 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలం మరియు అందులోని R.C.C భవనం (ఇంటి నం. 4-384 సమీపంలో). (దీనిని ఇకపై "సదరు ఆస్తి"గా పేర్కొంటారు మరియు ఇది కింద వ్రాయబడిన మొదటి షెడ్యూల్‌లో మరింత వివరంగా వివరించబడింది). అయితే ఈ దస్తావేజు మొగల్తూరులో రిజిస్టర్ చేయబడింది. తూర్పు నుండి పడమరకు మరియు ఉత్తరం నుండి దక్షిణానికి మొత్తం 510 చదరపు అడుగుల విస్తీర్ణం (అందులోని ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలతో సహా). **తూర్పున: రోడ్డు, పడమరన: రాపాక శ్రీనుకు చెందిన స్థలం, ఉత్తరాన: తాడి శ్రీనుకు చెందిన ఇల్లు మరియు స్థలం, దక్షిణాన: తాడి రామారావుకు చెందిన ఇల్లు మరియు స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 22660000886212, వీరి హరి (రుణగ్రహీత), వీరి ఆదిలక్ష్మి (సహ-రుణగ్రహీత), వీరి వెంకటేశ్వరరావు (సహ-రుణగ్రహీత) | 12-ఫిబ్రవరి-26 రూ. 8,08,449/- ఎనిమిది లక్షల ఎనిమిది వేల నాలుగు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-2026 నాటికి | 24-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
అమలాపురం రూరల్ మండలం, అమలాపురం రెవెన్యూ గ్రామం, కామనగరువు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 907/10లో ఉన్న మొత్తం 0.52 ఎకరాల (తడి మరియు తదుపరి మెట్టగా మార్చబడిన జిరాయితీ భూమిలో, D.No. 4-3 (ఇంటి పన్ను రికార్డుల ప్రకారం D.No. 4-5) కలిగిన RCC మేడ భవనం మరియు 115 చదరపు గజాల స్థలం. దీనికి సంబంధించిన సరిహద్దులు: **తూర్పున దారి పడమరన వీరి సత్యనారాయణ గారి స్థలం మరియు RCC భవనం; ఉత్తరాన సిమెంట్ రోడ్డు; దక్షిణాన వీరి చంద్రరావు గారి కుటుంబానికి చెందిన స్థలం మరియు పెంకుటిల్లు. ఈ ఆస్తి సాధారణ దారి మరియు అన్ని రకాల అనుభోగ హక్కులతో కూడి ఉంటుంది.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 23660002069654, రాళ్లపల్లి శివ ప్రసాద్ (రుణగ్రహీత), రాళ్లపల్లి గంగరాజు (సహ-రుణగ్రహీత), రాళ్లపల్లి లలితాంబ (సహ-రుణగ్రహీత) | 16-మార్చి-26 రూ. 7,61,353/- రూ. ఏడు లక్షల అరవై ఒక్క వేల మూడు వందల యాభై మూడు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తూర్పు గోదావరి జిల్లా, శ్రీ రాజమహేంద్రవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, రెవెన్యూ వార్డు నం. 40లోని సర్వే నం. 363లో 63.77 చదరపు గజాల విస్తీర్ణం మరియు అందులో డోర్ నం. 89-10-11 గల 'పెటల్స్ హౌస్'. కొలతలు మరియు సరిహద్దుల వివరాలు: సరిహద్దుల మధ్య 63.77 చదరపు గజాలు లేదా 53.31 చదరపు మీటర్ల స్థలం మరియు అందులో డోర్ నం. 89-10-11 గల 'పెటల్స్ హౌస్' అసెస్మెంట్ నం. 1064037856; దీనితో పాటు తలుపులు, ద్వారబంధాలు, సీలింగ్, విద్యుత్ సదుపాయం, సాధారణ దారులు, నీటి వినియోగ మార్గాలు మరియు అన్ని సాధారణ అనుభవ హక్కులు కలిగి ఉంటుంది. **తూర్పున: 13.10 అడుగులు - బల్లా రమణయ్యకు చెందిన భవనం, పడమరన: 13.10 అడుగులు - కందివలస అప్పారావుకు చెందిన భవనం, ఉత్తరాన: 41.6 అడుగులు - ఆరే నరసయ్యకు చెందిన భవనం, దక్షిణాన: 41.6 అడుగులు - మున్సిపల్ రోడ్డు.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660001736395, వంక వెంకట రమణ (రుణగ్రహీత), వంక కీర్తి ప్రియాంక (సహ-రుణగ్రహీత), | 11-ఫిబ్రవరి-26 రూ. 10,48,214/- రూ. పది లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల పద్నాలుగు మాత్రమే 10-ఫిబ్రవరి-26 నాటికి | 24-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
డోర్ నం. 6-63 కలిగిన స్థిరాస్తి R.S.No. 41/1, 145.333 చదరపు గజాల విస్తీర్ణం, రావులపాలెం సబ్-రిజిస్ట్రీ పరిధి, దేవరపల్లి గ్రామం, రావులపాలెం మండలం. సరిహద్దులు: మొత్తం 145.333 చదరపు గజాల స్థలం మరియు అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో నిర్మించబడే నిర్మాణాలు - **తూర్పున: పంచాయతీ రోడ్డు 24.00, పడమరన: దాసరి సత్యనారాయణ గారి స్థలం 24.00, ఉత్తరాన: వంక నాగేశ్వరరావు గారి స్థలం 54.06, దక్షిణాన: వంక వెంకటేశ్వరరావు మరియు రామకృష్ణ గారి స్థలం 54.06.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660002672617, నేతల హర్ష కుమార్ (రుణగ్రహీత), సత్యాల అలేఖ్య (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 9,47,094/- రూపాయలు తొమ్మిది లక్షల నలభై ఏడు వేల తొంభై నాలుగు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిరాస్తి - ఇంటి నం. 1-27, R.S.No. 612-1, 152 చదరపు గజాల విస్తీర్ణం, కొత్తపేట సబ్-రిజిస్ట్రీ పరిధి, అవిడి గ్రామ పంచాయతీ ప్రాంతం, అవిడి గ్రామం, కొత్తపేట మండలం. సరిహద్దులు: మొత్తం 152 చదరపు గజాల స్థలం మరియు అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో నిర్మించబడే నిర్మాణాలు - **తూర్పున: గిడ్ల కుమారి గారి R.C.C భవనం 36, పడమరన: పంచాయతీ రోడ్డు 36, ఉత్తరాన: కొంబత్తుల రామారావు గారి R.C.C భవనం 38, దక్షిణాన: నేతల జ్యోతి గారి R.C.C భవనం 38.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 24660002611554, మహాదేవ శ్రీనివాస రావు (రుణగ్రహీత), మహాదేవ మారమ్మ (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 5,12,615/- ఐదు లక్షల పన్నెండు వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
గజపతినగరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, గజపతినగరం మండలం, విజయనగరం జిల్లా, గజపతినగరం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని సర్వే నం. 51/1 భాగం, డోర్ నం. 1-100, అసెస్‌మెంట్ నం. 139, వార్డు నం. 1, బ్లాక్ నం. 1లో ఉన్న ఖాళీ స్థలం మరియు RCC స్లాబ్ భవనం. దీని కొలతలు: తూర్పు-పడమర 13.6 అడుగులు, ఉత్తర-దక్షిణం 41 అడుగులు; మొత్తం విస్తీర్ణం 557.6 చదరపు అడుగులు 61.95 చదరపు గజాలు. సరిహద్దులు: **తూర్పున కె. గాంధీ ఇల్లు, పడమరన వై. రాము ఇల్లు, ఉత్తరాన 12 అడుగుల CC రోడ్డు, దక్షిణాన ఇతరుల ఖాళీ స్థలం.**

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం) 25660000631358, గుంట కిరణ్ (రుణగ్రహీత), గుంట శ్యామలత (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 6,73,791/- ఆరు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 24-జూన్-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
గజపతినగరం SRO పరిధిలో నం. 489/2025 గల స్థిరాస్తి; ఇది విజయనగరం జిల్లా, దత్తిరాజేరు మండలం, మారడం గ్రామంలోని సర్వే నం. 64 (గ్రామకంఠం, అసెస్‌మెంట్ నం. 23, డోర్ నం. 1-29, SC నం. 000156 వద్ద ఉంది. దీని కొలతలు: తూర్పు-పడమర 13 అడుగులు (3.965 మీటర్లు), ఉత్తర-దక్షిణం 60 అడుగులు (18.30 మీటర్లు); మొత్తం విస్తీర్ణం 86.66 చదరపు గజాలు (72.46 చదరపు మీటర్లు). సరిహద్దులు: **తూర్పున మలవరపు సూర్యనారాయణ ఖాళీ స్థలం, పడమరన ముగడ రామకృష్ణ RCC స్లాబ్ ఇల్లు, ఉత్తరాన గ్రామ పంచాయతీ CC రోడ్డు, దక్షిణాన గ్రామ పంచాయతీ CC రోడ్డు.**

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు (చట్టం 2002) సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది" ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ : 26.06.2026 స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

28-6pg4_28-6pg4.qxd 27/Jun/26 11:09 PM Page 1



ప్రపంచ వాతావరణ పరిస్థితులను ప్రభావితం చేసేసహజ ప్రక్రియల్లో ఎల్‌నినో ఒకటి. ఈ పరిస్థితి వచ్చినప్పుడు ప్రపంచం లోని అనేక దేశాల్లో ఉష్ణోగ్రతలు, వర్షపాతం నమూనాల్లో మార్పులు సంభవిస్తాయి. రాబో యేకొద్ది కాలంలో ప్రపంచ వాతావరణాన్ని సమూలంగా మార్చేయగల సూపర్ ఎల్‌నినో ముంచుకొస్తోందని ఐక్యరాజ్య సమితి తీవ్ర స్థాయిలో హెచ్చరించింది. ఇప్పటికే గ్లోబల్ వార్మింగ్ కారణంగా వేడెక్కిన భూ మండలం పై ఈ ఎల్‌నినో ప్రభావం మరింత విలయ రంగా ఉండనుందని వాతావరణ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దశాబ్దాల కాలం లో ఎన్నడూ చూడని స్థాయిలో ఈసారి సూపర్ ఎల్‌నినో ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా తీవ్ర వాతావరణ మార్పులను తీసుకురావచ్చని ప్రపంచ వాతా వరణ సంస్థ స్పష్టంచేసింది. ప్రస్తుతం భారత దేశంలో రుతుపవనాలపైనే దీని ప్రభావం ఎక్కు వగా ఉండేఅవకాశం ఉంది. ఇప్పటికే దేశంలో ఎల్‌నినో పరిస్థితులు ప్రారంభమైనట్లు భారత వాతావరణశాఖ ధృవీకరించింది. ఈ పరిస్థితు లు రాబోయే నెల్లలో (నవంబర్, డిసెంబర్) మరింత బలపడే అవకాశం ఉందనిహెచ్చరిం చింది. పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పుప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణో గ్రతలు సాధారణం కంటేఎక్కువగా పెరగడం వల్లఏర్పడే వాతావరణ పరిస్థితి వస్తుంది. ఈ ఉష్ణోగ్రతల మార్పు ప్రపంచవ్యాప్తంగా గాలు ల దిశ,వర్షపాతం,ఉష్ణోగ్రతలను ప్రభావితం చేస్తుంది. సాధారణంగా ప్రతి 2నుండి 7ఏళ్లకు ఒకసారి ఈ ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడేఅవ కాశం ఉంటుందని వాతావరణ నిపుణులు చెప్తున్నారు.ఈఎఫెక్ట్‌వల్ల దేశంలో నైరుతిరుతు పవనాలు సాధారణం కంటే బలహీనంగా ఉంటాయి. దీంతో కొన్నిప్రాంతాల్లో వర్షపాతం తగ్గే సాధారణంకంటే ఎక్కువ వేడి నమోదవు తుంది.వర్షాలు తగ్గితే సాగునీటి కొరతఏర్పడి పంటల దిగుబడిపై ప్రభావం పడవచ్చు.

# ముంచుకొస్తున్న సూపర్ ఎల్‌నినో

**సిహెచ్.వి.వి.రఘుబాబు**

మధ్య పసిఫిక్ మహాసముద్రంలో కొనసాగుతున్న ఎల్‌నినో ప్రభావం కారణంగా భారతదేశంలో నైరుతి రుతుపవన కాలం ఇప్పటికే తీవ్ర లోటుతో ప్రారంభమైంది. ఈ ప్రభావం ఇప్పట్లో తొలగిపోయేలా కనిపించడం లేదు. ఈ వాతావరణ మార్పులు 2027 ఫిబ్రవరి వరకు కొనసాగే అవకాశం ఉంది. ఎల్‌నినో ఈ సుదీర్ఘ ప్రభావం మత్స్య పరిశ్రమ, బంగాళా ఖాతం, అరేబియా సముద్రాల స్థితిపై ప్రభావం చూపడమే కాకుండా, తీవ్ర పరిణామాలు ఎదుర్కొనాల్సి వస్తుందనే హెచ్చరికలు జారీ అయ్యాయి. భారత జాతీయ సముద్ర సమాచార సేవల కేంద్రం (ఇన్‌కోయిస్) తన తన మొట్ట మొదటి ఎల్‌నినో బులెటిన్‌లో, ఎల్‌నినో 'జూన్ 2026నుండి ఫిబ్రవరి 2027 వరకు' ఆధిపత్యంలో కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. అయితే ఎల్‌నినో సదరన్ ఆసిలేషన్ పరిస్థితులు తటస్థ దశకు తిరిగి రావడానికి 10నుండి 30 శాతం అవకాశం ఉందని ఇన్‌కోయిస్ చెబుతోంది. ఎల్‌నినో వేసవికాలం వరకు కొనసాగనుందని, ఆ తర్వాత వచ్చే రుతుపవనకాలాలకు కూడా వర్తిస్తుందని తెలిపింది. సముద్రంలో నూ, వాతావరణ వ్యవస్థలలోనూ పరిస్థితులు అంత త్వరగా మారవని, కచ్చితంగా ఏమీ చెప్పలేనప్పటికీ, 2027 రుతు పవన కాలం కూడా దెబ్బతినే అవకాశాన్ని కొట్టిపారేయలేమ ని పేర్కొంది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల వల్ల ఇది చాలాకాలం సంభవించే అవకాశం ఉందని వెల్లడించింది.జూన్ 2026 నుండి ఫిబ్రవరి 2027 వరకు ఉన్న అంచనా కాలం లో, ఎల్‌నినో ప్రధానమైన తీవ్ర దశగా ఉంటుందని భావిస్తు న్నారు. ఎల్‌నినో కొనసాగుతుండటంవల్ల ఉత్తర హిందూ మహా సముద్రం అంతటా సముద్ర పరిస్థితులు ప్రభావితం అవుతా యని అంచనా వేసింది. దీని ఫలితంగా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగడం, పైసముద్రపు పొరల్లో ఉష్ణం అధికమ వడం, పొరల విభజన బలపడటం, సముద్ర ఉష్ణ తరంగాలు సంభవించే అవకాశం పెరగడం వంటివి జరుగుతాయని స్పష్టం చేసింది. ఈ పరిస్థితులు బంగాళాఖాతం, అరేబియా సముద్రంలోని సముద్ర జీవావరణ వ్యవస్థలు, మత్స్య సంపద, తీరప్రాంత పర్యావరణాలను ప్రభావితం చేయవచ్చని పేర్కొంది. దీని ప్రభావంతో రాబోయే చేపల వేటకాలంలో బంగాళాఖాతంలో అధిక గాలులు, సముద్ర పరిస్థితులు ఏర్ప డవచ్చని అంచనా వేస్తోంది. సముద్రం వేడెక్కడం వల్ల కొన్ని తీవ్రమైన వాతావరణ సంఘటనలు సంభవించవచ్చు, అదే సమయంలో తీవ్రమైన వాతావరణ పరిస్థితులలో తీరప్రాంతా లు స్థానికకోత, వరదలు, తుఫాను ఉప్పెన ప్రభావాలను



కూడా ఎదుర్కోనే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. అయితే హిందూ మహాసముద్రంలో పాజిటివ్ ఐఓడీ ఏర్పడే అవకాశాలున్నాయి. ఇదే నిజమైతే, పసిఫిక్‌లో ముంచుకొస్తున్న ఈ సూపర్ ఎల్‌నినో సృష్టించబోయే విధ్వంసాన్ని, నష్టాన్ని పాజిటివ్ ఐఓడీ కొంతవరకు అడ్డుకుని, భారతదేశానికి రక్షణ కవచంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంటోంది. పర్యవసానంగా జూలైలో సానుకూల ఐఓడీఏర్పడే అవకాశం ఉందని, ఇది దేశంలోని రుతుపవన వర్షపాతంపై సూపర్ ఎల్‌నినో చూపే ప్రతికూల ప్రభావాలను కొంతవరకు తగ్గించడంలో సహాయపడవచ్చని పేర్కొంది. రాబోయే కాలంలో పసిఫిక్, హిందూ మహాసముద్రాలలో మారబోయే ఈ వాతావరణ పరిస్థితులను నిరంతరం నిశితంగాగమనిస్తూ, ప్రతి నెలా అప్‌డేట్స్ ఇస్తామని భారత వాతావరణ శాఖ దేశ ప్రజలకు, రైతులకు స్పష్టం చేసింది.మరోపక్క దేశవ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్న తరుణంలో భారత వ్యవసాయ రంగాన్ని ఎల్‌నినో భయం వణికిస్తోంది. జూన్1నుంచి జూన్26 వరకు దేశవ్యాప్తంగా సాధారణం కంటే 38 శాతం తక్కువ వర్ష పాతం నమోదైంది. కేరళ లోకి జూన్ 4నప్రవేశించిన నైరుతి రుతు పవనాలు ఆ తర్వాత మందగించి, దేశ మధ్య భాగంలో స్తంభించి పోవడం వల్లే ఈ తీవ్రలోటు ఏర్పడింది. దేశంలో అత్య ధికంగా సుమారు 60శాతా నికి పైగా వర్షపాతం లోటు నమోదైంది.కొన్ని రాష్ట్రాల్లో, ముఖ్యంగా మహారాష్ట్రలో 76 నుండి 85శాతం వరకూ, గుజరాత్‌లో 84 వరకు తక్కువవర్షపాతం కురిసింది. ఈ విధంగా మారు తున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సుమారు 9నుండి 10రాష్ట్రాలపై ఈ సారి ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండబోతోందన్న ముందస్తు అంచనాలతో కేంద్రం అప్రమత్తమైంది. వర్షాభావ పరిస్థితులు ఎదురైతే రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు వీలుగా ముందే ప్లాన్ బి (పత్యమ్నాయ ప్రణాళిక)ను సిద్ధం చేస్తోంది. ఈ ఖరీఫ్ సీజన్‌లోఎల్‌నినో కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశం ఉన్న 9నుండి 10రాష్ట్రాను కేంద్రం గుర్తించింది. వీటిలో తెలంగాణతో పాటు,ఆంధ్రప్రదేశ్,కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్,రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, ఒడిశా, బీహార్ రాష్ట్రాల్లోని దాదాపు 326 జిల్లాల్లో వర్షపాతం తగ్గవచ్చని, పంట నష్టం జరగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసు కోవాలని కేంద్రం ఆయా రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది. వాతావరణం అనుకూలించని పక్షంలో రైతులకు సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రత్యమ్నాయ మార్గాలను చూసే బాధ్యతను జిల్లా యంత్రాంగాలు, వ్యవసాయ శాఖలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, విస్తరణాధికారులకు అప్పగించింది. ఎల్ నినో సవాల్‌తో కూడిన ఖరీఫ్ సీజన్‌ను విజయవంతంగా అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్రాల మధ్య నిరంతర సమన్వయం అవసరమని భావిస్తోంది. క్షేత్ర స్థాయి నుండి ప్రతీ వారం నివేదికలు, రైతుల నుండి ఫీడ్‌బ్యాక్‌ను సేకరించాలని నిర్ణయించింది. వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లో నీటి పరిరక్షణ, భూమిలో తేమ నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించింది. మల్చింగ్ పద్ధతులు, అంతర పంటల సాగు, స్థానిక వాతావరణ పరిస్థితులకు తట్టుకునే ప్రత్యా మ్నాయ పంటల రకాలను ప్రోత్సహించా లని తెలిపింది. ఇదే సమయంలో భారత దేశం పప్పుధాన్యాల దిగుమతులపై ఆధా రపడటాన్ని తగ్గించేందుకు పప్పుధాన్యాల స్వయం సమృద్ధి మిషన్ కింద కేంద్రం కసరత్తు చేస్తోంది. ఎల్‌నినో ముప్పు నేపథ్యంలో దేశీయంగా పత్తి, పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచాలనే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా కంది, మినుము, పెసర పంటల సాగును విస్తరింప చేయా లని, పంటల మార్పిడి పద్ధతులను పెంచడతో పాటు, రైతు లకు నాణ్యమైన విత్తనాలు, సాంకేతిక సహాయం అందించా లని రాష్ట్రాలకు స్పష్టం చేసింది. ఇక వర్షాలు తక్కువగా ఉన్నప్పటికీ ఎరువుల కొరత రాకుండా కేంద్రం ముందస్తు చర్యలు చేపట్టింది. అయితే రుతుపవనాల గమనాన్ని బట్టి స్థానికంగా ఎక్కడైనా కొరత ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడికి ముందే ఎరువుల స్టాక్‌ను చేర్చే ఏర్పాట్లు చేస్తోంది. అంతేకాకుండా దేశంలోని జలా శయాల నీటి మట్టాలు, మార్కెట్ ధరలపై కూడా నిరంతర నిఘా ఉంచింది. వాతావరణ ముప్పులను ముందే అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించడం ద్వారా ఖరీఫ్ పంటను, రైతుల ఆదాయాన్ని కాపాడవచ్చని కేంద్ర వ్యవసాయ శాఖ భరోసా ఇస్తోంది. ●

# రామా! ఇంత స్కామా?

ఉత్తర ప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

రామ రామ! సాక్షాత్తు అయోధ్య రాముడు కొలువైన పవిత్ర ఆలయంలోనే ఇంత పెద్ద కుంభకోణమా? దేశ ప్రజలందరిని నివ్వెరపరుస్తున్న ప్రశ్న ఇది. ఆల యాలు ఆధ్యాత్మిక కేంద్ర పరిధి నుంచి పక్కకు జారుతున్నాయనే అనుమానం అందరిలో పెరుగుతోంది. ఏవోచిన్న ఆలయాల్లో కొందరు ఏవో చిల్లర పనులు చేశా రంటేనే ఎంతో ఆగ్రహం కలుగుతుంది. కానీ అనంతపద్మనాభుడు, శబరిమల, ఇంద్రకీలాద్రి, తిరుమల, సింహాచలం వంటి అతిపెద్ద పుణ్య క్షేత్రాలలో సైతం అవినీతి కార్యకలాపాలేనా? అందుకు కారణమైన దోషులను ఏ 'దేవుడు' రక్షి స్తున్నాడు? విచారణలు ఎందుకు తేలడం లేదు? కల్తీ నెయ్యి కుంభకోణం నుంచి తిరుమల ఇంకా బయటపడక ముందే అయోధ్యలోకోట్లాది రూపాయల విరాళాల కుంభకోణం ఇప్పుడు సంచలనం సృష్టిస్తోంది. కొన్ని శతాబ్దాల కల రెండు సంవత్స రాల క్రితం సాకారమై బాలరాముడు అయోధ్య లో కొలువుదీరినప్పుడు ప్రపంచంలోని ఆధ్యాత్మిక వాదులందరి హృదయాలు ఎంతోపులకించాయి. అప్పటినుంచి అయోధ్యకు భక్తుల ప్రవాహం పోటెత్తింది. వారి నుంచి ఆలయానికి లభించే విరాళాలు కూడా అదే స్థాయిలో వెల్లువెత్తాయి. వెండి, బంగారు ఇటుకలు, వజ్రాల హారాల వంటి అతి విలువైన కానుకలు అధిక సంఖ్యలో సమకూరాయి.నగదు విరాళాలకు ఇక లెక్కేలేదు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో ఆలయ కార్యకలా పాలన్నీ సాగుతున్నాయి. రూపాయి నుంచి కోట్ల వరకు ఆదాయంవచ్చినా, ఖర్చు జరిగినా ట్రస్టు నిర్వాహకులదే బాధ్యత. అయితే నిధుల దుర్వి నియోగంపై ఇన్ని ఆరోపణలు వస్తున్నా ట్రస్టు నుంచి ఇప్పటిదాకా సరైన వివరణే రాకపోవడం ఆశ్చర్యకరం. ఈనెల మొదటి వారంలో సమాజ్ వాదీపార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ చేసిన ఆరోపణలతో కదిలిన డొంక ఇప్పుడు పలువురు కీలక వ్యక్తుల మెడకు చుట్టుకొనేట్లు కనిపిస్తోంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ వ్యవహా రాన్ని ఒక సవాలుగా స్వీకరించి దోషులను పట్టుకొనేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు. ఆ బృందం రెండు వారాల వ్యవధిలోనే ప్రాథమిక నివేదిక సమర్పించింది. దాని ప్రకారం 17 మంది నింది తులను గుర్తించి వారిలో 8 మందిని ఇప్పటి దాకా అరెస్టు చేశారు. అయితే అరెస్టయినవారం దరు చిన్న 'సేవాదార్లు' మాత్రమే. అసలు 'ఇంటి దొంగలు' వేరేఉండవచ్చు. వారు సిట్ నిఘా నేత్రంలోకి వచ్చారో లేదో ఇంకా తెలియవలసి ఉంది. వందల కోట్లు చేతులు మారినట్లుగా



అయోధ్య ఆలయం

ఆరోపణలున్న ఈ కుంభకోణంలో చాలామంది కీలక వ్యక్తులే ఉన్నారని విపక్ష నేతలు చేస్తున్న ఆరోపణలను కూడా కొట్టివేయడానికి లేదు. ట్రస్టు అధిపతిగా ఉన్న చంపత్ రాయ్‌కి చాలా సన్నిహితుడైన టిన్నూ యాదవ్ ఈ కుంభ కోణంలో ప్రధాన సూత్ర ధారిగా చెబుతున్నారు. రామాలయంలోని విరా ళాల లెక్కింపు గదిలో మొదలైన చేతివాటం బ్యాంకు అకౌంట్‌లలోని డబ్బు మాయం చేసే దాకా వెళ్లిందంటే దాని వెనుక కేవలం కొందరు చిరు ఉద్యోగులే ఉన్నా రనుకోలేం. సిసిటీవీ కెమెరాలకు కూడా చిక్క కుండా కథ నడిపించారంటే అది చిన్న ఉద్యో గులు చేసిన పనికాదనే అనిపిస్తుంది. ఇదంతా ఒకటి రెండు రోజుల్లో జరిగింది కూడా కాదు. 2024లో బాలరాముని దర్శనాలు ఆరంభ మైనప్పటి నుంచి ఈ రాకెట్ నడుస్తోందని సిట్ చెబుతోంది. టిన్నూ యాదవ్‌తో పాటు సుభాష్ శ్రీవాస్తవ, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుశ్ మిశ్రా, అవినాశ్ శుక్లా, మనీష్ యాదవ్, కరుణేశ్ పాండేలను వివిధ నేరాల కింద అరెస్టు చేశారు. ఆలయ అంతర్భాగంలోని ఆభరణాల పెట్టెలు చాలావరకు ఇప్పటికే ఖాళీ అయ్యాయిట.కోట్లాది రూపాయల విరాళాలకు రసీదులే లేవు. రోజుకు సగటున పదిలక్షల రూపాయల విరాళాలువస్తుం డగా అధికశాతం లెక్కల్లోకే రావడం లేదట. రెండేళ్ల క్రితం నిరుద్యోగులుగా చేరిన కొందరు ఇప్పుడు మిలియనీర్లయ్యారట.ఇవన్నీ సిట్ దర్యా ప్తులో తేలిన అంశాలు. ఆలయ నిర్మాణం పూర్త యిన తర్వాత కూడా దేశవిదేశాల నుంచి వెండి బంగారం కానుకలు వస్తూనే ఉన్నాయనీ, అవి ఎవరి ఇంటిలో గోడలుగా మారుతున్నాయోఇంకా తేలవలసి ఉందనీ సిట్ అధికారులేఅంటున్నారు. తవ్వేకొద్దీ ఎన్నోఅక్రమాలు వెలుగులోకి వస్తు న్నాయి. ఎంతో భక్తి విశ్వాసాలతో కొన్ని లక్షల మంది రోజూ సందర్శించే క్షేత్రం వారిలో తగి నంత విశ్వసనీయతను కలిగించలేకపోతోందంటే పాలక వర్గాన్ని ఏమనాలి! దాదాపు రూ.200 కోట్ల కుంభకోణం జరిగినట్లు తెలుస్తుండగా, ఇప్పటిదాకా రికవరీ 78 లక్షలే అయిందట. నిధుల దుర్వినియోగం ఆరోపణలు వచ్చినప్పటి నుంచి ఎక్కువగా విమర్శల పాలైన వ్యక్తి ట్రస్టు చీఫ్ అయిన చంపత్ రాయ్. ఆయనకు చాలా సన్నిహితుడైన ట్రస్టు సభ్యుడు అనిల్ మిశ్రా. సిట్ ఎఫ్‌ఐఆర్ దాఖలు చేయగానే శుక్ర వారం వారిద్దరూ రాజీనామా చేయడం కలకలం సృష్టిం చింది. వారి రాజీనామాలతో సమస్యకు పరి ష్కారం దొరికినట్లు కాదు.మాయమైన సొమ్ముకు కొందరు సిబ్బంది బాధ్యులయినట్లుగానే, అసలు లెక్కల్లోకి రాని కొన్ని కోట్ల నగదు, కానుకల వివరాలు ట్రస్టు చీఫ్ నుంచే తెలియవలసిఉంది. యోగి ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించ డంపైనే విచారణ తీరు ఆధారపడి ఉంటుంది. వచ్చే సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలకు యుపి సిద్ధమవుతోంది. ప్రభుత్వానికి అయోధ్య చాలా ప్రతిష్ఠాత్మక విషయం గనుక స్కాం దోషులను ప్రభుత్వం బోను ఎక్కించగలదనే అనుకోవాలి. మరి కొన్ని రోజుల్లో సిట్ సమర్పించే తుది నివేదికలో ఇంకెందరి జాతకాలు బయటపడ తాయో, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసు కొంటుందో చూడాలి. ఆలయాలు భక్తుల్లో విశ్వా సాన్ని పెంపొందించే విధంగా ట్రస్టు బోర్డులు

# బ్రిటన్ గద్దెపైనే 'ఆండీ' ఫోకస్

బ్రిటన్

**గన్ని మోహన్**

ఒకప్పుడు తన ఆధిపత్యంతో అమెరికాకు పోటీగా ప్రపంచ దేశాలను ఏలిన దేశం. రాజరిక వ్యవస్థ ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య బద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలు కుప్పకూలిపోతున్నాయి. ఐరోపా కూటమి నుంచి వైదొలిగినప్పటి నుంచి ఆ దేశానికి అన్నీ సమస్యలే. ఆర్థిక సంక్షోభం, ప్రజల్లో పెల్లుబుకుతున్న నిరసన, జీవన వ్యయ సంక్షోభం వంటి సమస్యలు ఆదేశాన్ని పట్టిపీడి స్తున్నాయి.ఒకప్పుడు దేశాలను తమ చెప్పుచేతు ల్లో ఉంచుకుని ఆ దేశంపై పూర్తి పెత్తనం సాగిం చిన బ్రిటన్ ఇప్పుడు రాజకీయ, ఆర్థిక సంక్షోభం లో కూరుకుపోయింది. ఒక్క పదేళ్లకాలంలోనే ఆరుగురు ప్రధానులు రాజీనామాలు చేయాల్సి వచ్చింది. ఎన్నికల్లో గెలిచిన లేబర్ పార్టీ ప్రధాని కీర్ స్టార్మర్‌కు సైతం ఈ గండం తప్పలేదు. ఈయూ నుంచి విడిపోవాలన్న బలమైన కోరిక వెలువడినప్పటి నుంచి బ్రిటన్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తిందనే చెప్పాలి. సంక్షేమ పథ కాల్లో సంస్కరణలు, ఆర్థికవిధానాలపై లేబర్ పార్టీలో కూడా అంతర్గత విభేదాలు పొడసూ పాయి. అమెరికా రాయబారి నియామకం కూడా విమర్శ లపాలైంది. పీటర్ మండెల్సన్‌ను నియ మించడం పై కీర్‌స్టార్మర్‌పై పాలకపక్షఎంపిలే మండిపడ్డారు. దీనికితోడు స్థానిక ఎన్నికల్లో లేబర్‌పార్టీ ఘోరంగా పరాజయం పాలవడం కూడా స్టార్మర్ ప్రతిష్ఠను దెబ్బతీసింది. దేశంలో అంతర్గతంగా నిర్వహించిన సర్వేల్లో కూడా కీర్‌స్టార్మర్‌పై ప్రజల్లో అసంతృప్తి ఎగిసిపడుతు న్నట్లు తేలింది.ప్రస్తుత ప్రధానికి 100మంది కిపైగా ఎంపిల మద్దతు లేకపోవడంతో ఆయన పదవి నుంచి తప్పుకున్నారు.నిజానికి 2016లో బ్రెగ్జిట్‌పై రిఫరెండమ్ జరిగిన తర్వాత నుంచి రాజకీయ అస్థిరత ఇప్పటికీ అలాగే కొనసాగు తోంది. ఐరోపాలో కొనసాగాలని పట్టుబట్టిన కన్సర్వేటివ్‌ప్రధాని డేవిడ్ కామెరూన్ నుంచి ఈ రాజీనామాలు ప్రారంభం అయ్యాయి.ఆ తర్వాత థెరిస్సామే ఆమె తర్వాత బోరిస్ జాన్సన్ ప్రధానిగా వచ్చారు.కరోనా లాక్ డౌన్‌లో రూల్స్ అతిక్రమించి పార్టీలు నిర్వహించారన్న వివాదం తో ఆయన దిగిపోవాల్సి వచ్చింది. తదనంతరం లిజ్ ట్రస్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టినా పన్నుకోతల ప్రణాళిక కల కలం రేపింది. బాండ్లపై ఒత్తిడిపెరిగి పౌండ్ విలువలు క్షీణించ డంతో 50 రోజుల్లోనే రాజీనామా చేసారు. తర్వాత వచ్చిన రిషిసునక్ కూడా అధిక ద్రవ్యో ల్బణం, జీవన వ్యయసంక్షోభం,వలసల కట్టడి వంటివి ఆయన్ను సతమతం చేసాయి. దీనికి తోడు ఉక్రెయిన్ యుద్ధభారం కూడా పడింది. 2024 ఎన్నికల్లో ఆయన లేబర్ పార్టీ అధినేత కీర్‌స్టార్మర్‌కు అధికారం అప్పగించాల్సి వచ్చింది.



ఆండీ ముర్రే బర్న్‌హామ్

వీటన్నింటి నేపథ్యంలో బ్రిటన్ కొత్తప్రధానిగా ఆండీ ముర్రే బర్న్‌హామ్ అనే నాయకుడిపేరు ప్రభలంగా ప్రచారంలోకి వచ్చింది. ప్రత్యేక ఎన్ని కల్లో విజయం సాధించిన బర్న్‌హామ్ లేబర్‌పార్టీలో బలమైన నేతగా ఎదిగి పార్టీనాయకత్వాన్ని సైతం సవాల్‌చేసే సత్తాఉన్న నేతగా పేరు సాధించారు. రేసులో ప్రముఖంగా వినిపిస్తున్న ఆండీబర్న్‌హామ్ చాలా కాలంతర్వాత యుకె ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. మేకర్ ఫీల్డ్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన ఆండీ బ్రిటన్‌ప్రధాని అయ్యేందుకు తన బాటలు వేసుకున్నారు. బ్రిటన్‌లో లేబర్‌పార్టీ నేతగా కీర్ స్టార్మర్‌కు గట్టిపోటీ ఇచ్చే నాయకుడిగా భావిస్తు న్నారు. అందుకు తగినట్లుగానే ఇటీవలికాలంలో నాపై ప్రజలు నమ్మకం ఉంచితే రాజకీయాలను మొత్తం మార్చేస్తా అంటూ తన ప్రధాని కాంక్షను కూడా బయటపెట్టే సంకేతాలు ఇస్తూ వ్యాఖ్యలు చేసారు. వాయవ్య ఇంగ్లండ్‌లోని మెర్సీ సైడ్‌లో ఆండి ముర్రే బర్న్‌హామ్ జర్మించారు. 2001 నుంచి 2017వరకూ ఆయన ఎంపీగా కూడా కొనసాగారు. రాజకీయాలపై ఆసక్తితో లేబర్‌పార్టీ నే ఎంచుకున్న ఆండీ మాజీ ప్రధాని గార్డన్ బ్రౌన్ కేబినెట్‌లో ఆర్థిక, సాంస్కృతిక, ఆరోగ్య శాఖలు పర్యవేక్షించారు. 2015, 2017లో కూడా పార్టీ పగ్గాలకోసం ఎత్తులు వేసినా చిత్త య్యారు.అయితే పార్టీ అధినాయకత్వాన్ని సైతం సవాల్ చేసే సామర్థ్యం ఆండీకి ఉందని లేబర్ పార్టీలో అధికశాతం మద్దతును మాత్రం కూడ గట్టుకోగలిగారు. లేబర్‌పార్టీలో సుమారు 300 మందికిపైగా ఎంపిల మద్దతు ఆయనే ఉన్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. లాక్‌డౌన్‌లో ఉత్తర ఇంగ్లండ్‌కు ఆర్థికసాయం అందించడంలో కన్సర్వేటివ్‌ప్రభుత్వం విఫలం అయిందంటూ అప్పటి ప్రభుత్వంపై విమర్శలతో విరుచుకుప డిన ఆండీ బోరిస్ సర్కాను దించేవరకూ పోరా టం చేసారు. దీనికితోడు ఆయనకు సోషల్‌మీడి యాలో పెద్దఎత్తున మద్దతు లభించింది.ఆండీ మద్దతు దారులు ఆయన్ను కింగ్ ఆఫ్‌ది నార్త్ అని కూడా పిలుచుకుంటారు. మాంచెస్టర్ మేయ ర్‌గా ప్రజారవాణాను మెరుగుపరచడం, ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించే విధంగా నైపుణ్యా భివృద్ధి ప్రణాళికలు అమలు చేసారు.అందుబాటు ధరల్లోనే ఇళ్లనిర్మాణాలు ముఖ్యంగా ఆయనకు పేరుతెచ్చిపెట్టాయి. అదే పాపులారిటీ ఆండీని మళ్లీ పార్లమెంటులోకి అడుగు పెట్టేలా చేసింది. తాను ప్రధానిగా వస్తే ఆదాయపు పన్నును పెం చబోనని, జాతీయ బీమాలేదా వాట్‌ను విధించ బోమని ఇప్పటినుంచే చెప్పుకొస్తున్నారు.పబ్‌లకు బిజినెస్ రేట్లను కూడా కొంతమేర కుదించేందుకు ప్రయత్నిస్తామన్నారు. విద్యాసంస్థలు, ఆసుపత్రు లను మేయర్ల పరిధిలోనే ఉండాలని చెపుతూ వచ్చారు. ఎన్నికల సంస్కరణలకోసం తాను ఒక జాతీయ కమిషన్ ఏర్పాటు చేస్తానని కూడా మాటిచ్చారు. అంతేకాకుండా లేబర్ పార్టీ మేని ఫెస్టో అంశాలు అమలుకే కట్టుబడి ఉంటామని ప్రజల్లో మరింతగా ఎదురైన అసంతృప్తిని అధిగ మించేవిధంగానే తన పాలన మార్కు రాజకీ యం ఉంటుందని చెపుతూ వస్తున్నారు. కేవలం కన్సర్వేటివ్‌లకే పరిమితం కాకుండా లేబర్‌పార్టీ లో కూడా ఎదురవుతున్న అంతర్గత సంక్షోభం వల్ల తరచూ మారుతున్న ప్రధానులతో బ్రిటన ప్రతిష్ఠ ప్రపంచ దేశాల్లో మసకబారుతున్నద నడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# డ్రగ్స్‌రహిత సమాజ స్థాపన సాధ్యమేనా?

**నేదునూరి కనకయ్య**

డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచానికి సామా జిక సమస్యగా పరిణమించింది. దేశ అభివృద్ధిలో చోదక శక్తిగా నిలిచిన యువత డ్రగ్స్ ఆల్కహాల్ మాదక ద్రవ్యాల మత్తులో చిక్కుకొని తమ శక్తిసామర్థ్యాలు నిర్వీర్యం చేసుకుంటున్నారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల దుర్వినియోగం యువత వినాశనకరంగ మారింది. ఆశలు ఆకాంక్షలు కన్న కలలు విచ్ఛిన్నమై కుటుంబాలలో ఆనందకరమైన జీవితానికి అవరోధం కావడం శోచనీయం. ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ మాఫియా రాజ్యమేలుతుంది. చిన్నపట్టణాల నుంచి మెట్రో పాలిటన్ నగరాలకు డ్రగ్స్ వ్యాపారం మూడు పువ్వులు ఆరవై కాయలుగా కొనసాగుతుంది. స్కూల్ కాలేజీ యూని వర్సిటీలు డ్రగ్స్ విక్రయ కేంద్రాలుగా విలసిల్లుతున్నాయి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వ్యాపారం మాఫియా యువతను నిర్వీర్యం చేస్తూ లక్షల కోట్ల చీకటి వ్యాపారం చేస్తున్నాయి. యువత మత్తుకు ఆకర్షితులై మత్తు నుండి బయట పడలేక తమ జీవితాలను బలిచేసుకుంటున్నారు. కొంతమంది ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 269 మిలియన్ల మంది మాదక ద్రవ్యాలకు బానిస అయ్యా రని నివేదికలు వెల్లడించాయి. వీరే కాకుండా ఎప్పుడైన ఒకసారి వినియోగించేవారు 5.5 శాతం మంది ఉన్నారు. దేశంలో మద్యం వినియోగించే వారు16 కోట్ల మంది గంజాయి 3.1 కోట్లు హీరోయిన్ 2.8 కోట్లు కోకైన్ ఇతర మత్తుపదార్థాలు 1.18 కోట్ల మంది వాడుతున్నారని నివేది కలు వెల్లడిస్తున్నాయి. డ్రగ్స్‌మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచవ్యాప్తంగా 2004లో 21 శాతం వాడుతుంటే నేడు 29.5 శాతం పెరిగిందని యుఎన్‌ఓడిసి విడుదల చేసిన నివేదిక తెలిపింది. ఈ నివేదిక ప్రకారం మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ప్రపంచవ్యాప్తంగా అర మిలియను మంది 2019లో మరణిస్తే ఇండియాలో జరిగిన ఆత్మహత్యల్లో ఎక్కువ శాతం ఈ కోవకు చెందినవేనని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రమాదకరమైన మాదకద్రవ్యాలు ఉప యోగించే వారు 0.71 శాతం ఉంటే ప్రపంచ సగటు కంటే ఎక్కువగా మన దేశంలో 2.65శాతం ఈ ప్రమాదకరమైన డ్రగ్స్ వాడుతున్నారని నివేదిక పేర్కొంది. 1985లో నార్కో టిక్ డ్రగ్స్‌అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టాన్సెస్ చట్టం ప్రకారం మాదకద్రవ్యాలు కలిగి ఉండటం సరఫరా ఉత్పత్తి చట్టరీత్యా నేరం అయినప్పటికీ ఈరోజు మనదేశంలో విచ్చల విడిగా డ్రగ్స్‌దొరుకుతూనే ఉన్నాయి. వాడకం పెరుగుతుంది. ఇం తటి ప్రమాదకరమైన సమస్య రోజురోజుకు తీవ్రమవుతుం ది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. దీని కోసం తక్షణ పరిష్కారంకోసం ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి. డ్రగ్స్‌మాదక ద్రవ్యాల దుర్వినియోగం డ్రగ్స్ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాలు ఒక రోజు కాకుండా నిరంతరం జరగాలి. వీటివల్ల కలిగే ప్రమా దాల గురించి అవగాహన కల్పించాలి.ఈ సమస్య పరిష్క రించడానికి సమర్థవంతమైన పాలన చట్టబద్ధమైన విధా నాలను రూపొందించాలి. ప్రభుత్వాలు స్థానిక సంస్థలు మహిళా సంఘాలు పౌర సమాజం స్వచ్ఛంధ సంస్థలు మాదక ద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు కార్యక్రమాలు పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక సమాచారాన్ని పంచుకోవాలి. మాదకద్రవ్యాలు సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించ డానికి ప్రభుత్వాలు రాజ్యాంగ వ్యవస్థలు ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు విద్యావేత్తలు సమిష్టిగా కృషి చేయాలి. ఒక్కరోజు మాత్రమే దీని గురించి ఆలోచించి మర్చిపోకూడదు. అక్రమ రవాణా ఎదుర్కోవడానికి అంతర్జాతీయంగా దేశాల మధ్యన సహకారం అవసరం. వ్యక్తులు కుటుంబాలు సమాజాలపై మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి అవగాహన చైతన్యం కలిగించాలి. నివారణ చికిత్స పునరావాస కార్యక్ర మాలను ప్రోత్సహించాలి. మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాల్లో ప్రజ లందరూ సంపూర్ణ భాగస్వాములై డ్రగ్స్ రహిత సమాజం ప్రాముఖ్యతను ప్రచారం చేయాలి.వర్క్‌షాపులు సదస్సులు చర్చలు ఏర్పాటు చేయాలి. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా



ప్రచారం చేసే వ్యక్తులనుసంస్థలను అవార్డులు ఇచ్చి ప్రోత్స హించాలి. పాఠశాలలు కళాశాలలో డ్రగ్స్ ప్రభావాలుగురించి సదస్సులు నిర్వహించాలి. నైతిక విద్యను పాఠ్యాంశంలో ప్రవేశపెట్టి డ్రగ్స్‌రహిత ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొం దించే విద్య బోధన పాఠ్య ప్రణాళికలు అమలు చేయాలి. కాశ్మీర్ ప్రాంతంలో డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగానికి యువత బానిసలుగా మారిపోతున్నారు. జమ్ము కాశ్మీర్లో దాదాపు10లక్షల జనాభా వుంటే 8శాతం ప్రజలు గంజాయి ఓపియాయిడ్లు వంటి మాదక ద్రవ్యాలకు అలవాటుపడ్డారు. ఈ సమాచారాన్ని కేంద్ర మంత్రి పార్లమెంట్లో వెల్లడించారు. రేహాబి లేషన్‌కొరకు వచ్చే రోగులసంఖ్య ఓ10ఏళ్లకుముందు రోజుకు 10,12 డ్రగ్స్‌అడ్డిక్షన్ కేసులు వచ్చేవి ఇప్పుడు150 200 కేసులు వస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే విష యం అని సైక్రటిస్ట్ డాక్టర్ ప్రొఫెసర్ యాసిర్ రాథార్ ప్రక టించారు. దేశంలో చాలా చోట్ల డ్రగ్స్ మాదక ద్రవ్యాల వ్యాపారం విస్తరించి వుంది. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 157 దేశాల్లో గంజాయి సాగు అవుతుంది. దేశంలో అనేక రాష్ట్రాలలో ఈ సమస్య తీవ్రంగా వుంది. ఈశాన్య రాష్ట్రాలు అంతర్జాతీయ పోర్టులు, ప్రైవేట్ పోర్టులు ద్వారా ఎక్కువ సప్లయ్ అవుతుంది. కృష్ణా పట్నం పోర్టు శంషాబాద్ ఎయిర్ పోర్టులో డ్రగ్స్‌మాదక ద్రవ్యాలు పట్టుబడుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న పేద దేశాలలో ఈ వ్యాపారం ఎక్కువగా జరుగుతుంది. ప్రపంచీకరణ కార్పొరేటీకర ణ ప్రభావం వల్ల డాగ్స్‌వ్యాపారం విస్తరిస్తుంది. 2030 నాటికి మాదకద్రవ్యాల వ్యాపారం 11 పెరిగిపో తుందని ఐరాస నివేదిక పేర్కొంది. ఆకలి దారిద్రం, పేదరికం, నిరుద్యోగం, వైద్యం అందకపోవడంలాంటి అనేక సమస్యలతో సతమవుతున్న ప్రజలను కార్పొ రేట్ సంస్థలు మాదకద్రవ్యాల వ్యాపారంతో దేశాన్ని దోచు కోవడంతో పాటు యువతను నిర్వీర్యం చేస్తున్నారు.మత్తుకు బానిస లైన యువత డాగ్స్‌ను పొందడం కోసం అనేక ఘాతుకాలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. యువత హింసకు దోపిడీకి పాలుపడుతున్నారు. హింస పెరిగిపోతుం ది. కార్పోరేట్ సంస్థల ప్రభుత్వాలు అండగా నిలవడం కరోన మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయం లోను కార్పొరేట్ల దందాను ప్రభుత్వాలు అరికట్టలేకపోయా యి. ఉచిత వాక్సిన్ అందించి ప్రపంచాన్ని కాపాడుకోవా ల్సిన ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ప్రవ ర్తించి కాసులు దండుకునేందుకు దారులు వేసింది. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం యువతను శారీరకంగా మాన సికంగా కుంగతీస్తుంది. తీవ్రమైన భావోద్వేగాలకు గురి చేస్తుంది. యువశక్తే దేశ శక్తి అంటున్న ప్రభుత్వాలు యువ శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేసే బలహీన పరిచే మత్తు పదార్థాల మాదక ద్రవ్యాలవైపు పయనిస్తున్న యువతను కట్టడి చేయలేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి ప్రతీక డ్రగ్స్ వినియోగం వల్ల దేశాభివృద్ధికి వెన్నెముకగా వుండ వలసిన యువత నిర్వీర్యం అవుతుంది. డ్రగ్స్ మాదక ద్రవ్యాల విని యోగంవల్ల కలిగే భౌతిక మానసిక సామాజిక ఆర్థిక నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కలిగించాలి.నషా ముక్త్ భారత్ అభియాన్ పథకం ద్వారా 272 జిల్లాలో 13000 మంది వాలంటర్లను పెట్టి డ్రగ్స్ అరికట్టాలన్న కార్యాచరణ అమ లుకు నోచుకోలేదు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు తీసు కోవాలి. ప్రభుత్వం పబ్బులు, క్లబ్బులు సినీ పరిశ్రమలో పాఠశాల, కళాశాల, స్థాయిలో డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించాలి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా కేసులను విచారించడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి దోషులకు కఠిన శిక్షలు అమలు చెయ్యాలి.ఐటి పరిశ్రమలో డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం వ్యాపారాన్ని అరికట్టాలి. డ్రగ్స్‌అడిక్ట్‌గా మారిన యువతకు సమగ్ర వైద్య ఆరోగ్య పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలి.కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల మీద అవగాహన కలిగించాలి.మాదక ద్రవ్యాలకు వ్యతిరేకం గా పోరాడటానికి విధ్య నివారణ చికిత్స చట్టాల అమలుతో కూడిన ఏకీకృత విధానం అమలు చెయ్యాలి. ●

# ఆవిష్కరణాత్మక ఆలోచనలను ముందుకు నడిపించడమే ఎంఎస్ఎంఈ లక్ష్యం

గుంటూరు, జూన్ 27, ప్రభాతవార్త : యువతలో దాగివున్న ఆవిష్కరణాత్మక ఆలోచనలను ముందుకు నడిపించడమే ఎంఎస్ఎంఈ లక్ష్యమని పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని చిన పలకలూరు, గోరంట్ల గ్రామాల్లో ఉన్న విజ్ఞాన్, సెయింట్ ఆన్స్ ఉమెన్స్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) దినోత్సవ సందర్భంగా ర్యాంప్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ మరియు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్, ఐపిఓ ప్రదీప్ కుమార్, నాగేంద్ర హాజరై మాట్లాడుతూ..యువత మేధస్సుకు అనుభవాన్ని జతచేసి ఆ ఆలోచనలను ఆవిష్కరణల వైపు నడిపించేందుకు ఎంఎస్ఎమ్ఈ కృషి చేస్తుందని తెలిపారు. భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ర్యాంప్ కార్యక్రమాల పరిధిలో ఆంట్రప్రెన్యూర్‌షిప్ మరియు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ పథకాన్ని




అమలు చేస్తోందని, ఈ పథకంలో పది రోజులపాటు ఎంటర్ప్రెన్షిప్ గురించి, మరో పది రోజులు టెక్నికల్ కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా జిల్లాలో హైదరాబాద్ కు చెందిన థ్రెడ్జ్ ఐటీ సంస్థ విజ్ఞాన్ డిగ్రీ పీజీ, సెయింట్ ఆన్స్ ఉమెన్స్ కాలేజీ నందు ఎంట్రప్రెన్యూర్‌షిప్ సైబర్ సెక్యూరిటీ కోర్సులు ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త దార్శినికథకు అనుగుణంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా వెనుకబడిన మరియు ప్రాతినిధ్యం లేని వర్గాలలో వ్యాపార ఆలోచనా విధానాన్ని పెంపొందించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అవగాహన సదస్సుల నుండి అడ్వాన్స్‌డ్ బిజినెస్ డెవలప్‌మెంట్ వరకు వివిధ స్థాయిలలో అందించే ఈ శిక్షణ ద్వారా నూతన మరియు ప్రస్తుత వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలను విజయవంతంగా ప్రారంభించడానికి లేదా విస్తరించడానికి ఈ పథకం ఎంతగానో దోహదపడుతోందని చెప్పారు. రాష్ట్రం వ్యాప్తంగా వ్యాపార పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం, యువతను ఉద్యోగాలు వెతుక్కునే వారిలా కాకుండా, ఉద్యోగాలను సృష్టించే వారిగా మార్చడం, నైపుణ్యాల అభివృద్ధి ద్వారా అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ సమగ్ర వృద్ధిని ప్రోత్సహించడం, వ్యాపార రంగంలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, ఉత్పత్తుల ప్రక్రియలపై ప్రత్యక్ష శిక్షణ, మరియు వ్యాపార ప్రణాళికలు, తయారీపై అవగాహన కల్పించడంతో పాటు, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ సహాయంతో పీఎంఈ జిపి, ముద్రా, స్టార్టప్ ఇండియా వంటి ప్రభుత్వ రుణాలు మరియు పథకాలపై పూర్తి సమాచారం అందించి, ఎంపిక చేసిన కోర్సులలో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ మరియు సర్టిఫికేషన్ అందజేస్తారని వెల్లడించారు. అలాగే ఏంజెల్ ఇన్వెస్టర్లు, క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు మార్కెట్ లింకేజ్ టూల్స్ యొక్క పరిచయం ఈ పథకం ద్వారా చేకూరే ప్రయోజనాలని తెలిపారు. రాబోయే రోజుల్లో వివిధ రకాల కోర్సుల్లో శిక్షణ ఇస్తామని చెప్పారు. ఓ చిన్న ఆలోచనకు చేయూతనిస్తే అది ఓ మంచి పరిశ్రమగా ఎదుగుతుందని, ఆర్థిక అభివృద్ధికి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. మన రాష్ట్రం పారిశ్రామిక మ్యాపులో అద్భుత స్థానం సంపాదించుకుంటుందని, స్టార్టప్ ఎకో సిస్టం కూడా అభివృద్ధి చెందుతుందని వివరించారు. రాష్ట్రంలోని పరిశ్రమల్లో దాదాపు 90 శాతం ఎంఎస్ఎన్ఈ కేటగిరీ కింద ఉన్నాయని, స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధన దిశగా పటిష్ట కార్యచరణతో ముందుకెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం అతిథులను శాలువా, మొమెండేలతో ఘనంగా సత్కరించారు. ఆసక్తిగల అభ్యర్థులు 94935 47170 ఫోన్ నెంబర్ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి, థ్రెడ్జి ఐటీ సంస్థ జిఎం గిరిధర్, థ్రెడ్జి జిల్లా ప్రతినిధి కుమార్, జిల్లా కోఆర్డినేటర్ విజయ్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ప్రతీ ఒక్కరికి కౌన్సెలింగ్ అవసరం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్27, ప్రభాతవార్త: సైకాలజీ కౌన్సెలింగ్ అనేది విద్యార్థులకే కాకుండా సమాజంలో ఉన్న ప్రతీ ఒక్కరికి అవసరం అని ఏఎన్‌యు రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ అన్నారు. ఏఎన్‌యులోని సైకాలజీ విభాగంలో స్కూల్ కౌన్సెలింగ్ అనే అంశంపై అడ్వాన్స్‌డ్ సైకలాజికల్ సర్వీసెస్ అసోసియేషన్, ఏఎన్‌యు సైకాలజీ విభాగాలు సంయుక్తంగా ఆధ్వర్యంలో రెండు రోజుల కార్యశాల శనివారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెక్టార్ శివరాం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చాలా అవసరం అన్నారు. తల్లిదండ్రుల కలలు తీర్చలేక ఎంతోమంది విద్యార్థులు మానసిక క్షోభను అనుభవిస్తున్నారని గుర్తుచేశారు. విద్యార్థుల కౌన్సెలింగ్‌కు ప్రత్యేక సిలబస్ అవసరమని, వర్సిటీలో ప్రతీ విద్యార్థికి కౌన్సెలింగ్ అందుబాటులోకి తెస్తామన్నారు. 50 ఏళ్ళ వర్సిటీ స్వర్ణోత్సవ వేళ ఉపాధ్యాయులకు, నాన్ టీచింగ్ సిబ్బందికి కౌన్సెలింగ్ ఇచ్చి మంచి ప్రగతి సాధిస్తాం అన్నారు. సైకాలజీ విభాగం అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని పేర్కొన్నారు. సహాధ్యక్షులు, విభాగాధిపతి ఆచార్య గుజ్జు చెన్నారెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలం దృష్ట్యా ప్రతీ ఉపాధ్యాయుడు ఒక కౌన్సెలర్ కావల్సిన అవసరం ఉందన్నారు. మనదేశంలో కరికులం కాకుండా సిలబస్‌కు మాత్రమే ప్రాధాన్యత ఉన్నదన్నారు. విద్యార్థి పరిపూర్ణ వికాసం కలిగినపుడే సరైన ఫలితాలు వస్తాయన్నారు. సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య టి.డి.విమల కార్యశాల ప్రాధాన్యత వివరించారు. ఏపీసీపీ ప్రాధాన్యాలను సంస్థ అని ఎంతోమంది పరిణితిగల కౌన్సెలర్లను తయారు చేస్తున్నదన్నారు. ఈ-అబ్బాస్ అకాడమీ చైర్మన్ డాక్టర్ బి.ఫణి పవన్‌శ్రీ రాబోయే రోజుల్లో సైకాలజిస్టులు, కౌన్సెలర్లు ఎలాంటిదో వివరించారు. ఏపీఏపీపీ స్టేట్ ప్రెసిడెంట్ డా. ఎం.వరలక్ష్మి విద్యార్థులకు కౌన్సెలర్ అవసరం గురించి వివరించారు. ఏఐటిర్ మాజీ డైరెక్టర్ రాజు జి.కొండలరావు, విభాగం అధ్యాపకులు అనుపమ, రాణి, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్27, (ప్రభాతవార్త): విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆచార్య వి.దివ్యతేజోమూర్తి సూచించారు. ఏఎన్‌యు లోని ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ 3,45,6 యూనిట్ల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సిహెచ్.ఉమాశంకర్, జెసిఇ విభాగాధిపతి డాక్టర్ అఖిలాజన్, డా. వై.సునీత, డా. డి.సుమలత, డా.ఎ.జె.వి.రాధికలు నషా ముక్త భారత లక్ష్యసాధనలో యువత భాగస్వాములుగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు.

## ప్లాస్టిక్‌పై మున్సిపల్ అధికారుల ఉక్కుపాదం

బాపట్ల,జూన్27,(ప్రభాతవార్త,ప్రతినిధి): బాపట్ల పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై మున్సిపల్ అధికారులు ఉక్కుపాదం మోపారు. శనివారం పట్టణంలోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన రథం బజార్‌లో బాపట్ల మునిసిపల్ కమిషనర్ ఎం.హసిని నేతృత్వంలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, ఇతర



సామగ్రిని విక్రయించినా, నిల్వ ఉంచినా కఠిన చర్యలు తప్పవని ఆమె వ్యాపారులను తీవ్రంగా హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలమేరకు బాపట్లపురపాలక సంఘం పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యాపారవర్గాలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్న ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా తాము ముందుకు వెళ్తున్నామన్నారు. రథం బజార్‌లో నిర్వహించిన తనిఖీల్లో భాగంగానికిప్తే నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా, చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత. "ప్రజలు, వ్యాపారులు పర్యావరణ పరిరక్షణ ఒక సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా గుడ్డ, కాగితపు సంచులను మాత్రమే వినియోగించాలన్నారు. పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ మున్సిపల్ యంత్రాంగానికి సహకరించాలన్నారు.ఈ ఆకస్మిక తనిఖీల్లో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ చేవూరి కరుణ,మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అధికారుల ఆకస్మికత తనిఖీలు నిర్వహించడంతో రథం బజార్‌లోని ప్లాస్టిక్ వ్యాపారుల్లో ఒక్కసారిగా కలకలం రేగింది.

## గుండె వ్యాధుల ఉచిత మెగా వైద్య శిబిరం



కర్లపాలెం,జూన్27,(ప్రభాతవార్త: కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో గుండె వ్యాధుల నిర్ధారణ ఉచిత మెగా వైద్య శిబిరం జరుగుతుంది. విజయవాడ స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ గుండె వైద్య నిపుణులు ఆకెళ్ళ శివరామకృష్ణ పర్యవేక్షణలో బిపి ,షుగర్ ,హార్ట్ రేట్ ,షుగర్ ,గుండె స్కానింగ్ (ఎకో )లను డాక్టర్ రాజారత్నం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి ,నక్కల వెంకటస్వామి ,మద్దాల మునలయ్య ,మాదా శ్రీనివాసరావు, కట్టా సుజాత ,పిట్టు చంద్రశేఖర్‌రెడ్డి ,దొప్పలపూడి రాజశేఖర్ తదితరులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుంటూరు వార్త

## స్మశాన వాటికల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటాం: బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

పిట్టలవానిపాలెం,జూన్27,ప్రభాతవార్త: హిందూ స్మశాన వాటికల అభివృద్ధి కోసం అవసరమైన నిధులు సమకూర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు స్పష్టం చేశారు. మండల కేంద్రమైన పిట్టలవానిపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న అపర



కర్మల భవనం, హిందూ స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులను ఆయన శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు .ఈ సందర్భంగాఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూమానవ జీవితంలోచివరి ప్రయాణం అత్యంత గౌరవప్రదంగా సాగాలని, ఆ సమయంలో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమన్నారు.స్మశాన వాటికల అభివృద్ధి అనేది కేవలం నిర్మాణాలు మాత్రమే కాదు, ఒక పవిత్ర స్థలానికి మనం ఇచ్చే మానవీయ గౌరవమని ఆయన అభివర్ణించారు.స్మశాన వాటికల చుట్టూ రక్షణ గోడలు నిర్మించడం ద్వారా పవిత్రమైన స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు.గతంలో నిరక్ష్యాన్లికి గురైన పిట్టలవానిపాలెం ప్రాంత స్మశాన వాటికల అభివృద్ధికి ప్రస్తుత కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.వీటిలో పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించి, అక్కడికి వచ్చేవారికి మానసిక ప్రశాంతత కలిగించేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. తగిన రక్షణతో పాటు స్నానపు గదులు, తాగునీరు వంటి సదుపాయాలతో కూడిన భవనాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. పనులను అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఖాజీపాలెం గ్రామంలోని గీతా మందిరం వద్ద ఆహ్లాదకరమైన వాతావరణంలో స్థానిక యువత, ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదం కోసం ప్రతిపాదించిన వాకింగ్ ట్రాక్ స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. త్వరలోనే ఇక్కడ వాకింగ్ ట్రాక్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు.చివరి ప్రయాణంలో కనీస సౌకర్యాల కల్పన ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. పవిత్ర స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా ప్రహరీ గోడలు నిర్మిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోకు కర్లపాలెం మండలం సిద్ధం..

కర్లపాలెం,జూన్27,ప్రభాతవార్త: కర్లపాలెం మండలంలో నేడు జరిగే పల్స్ పోలియో కార్యక్రమానికి కర్లపాలెం మండలం అన్ని విధాల సిద్ధంగా ఉందని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు శనివారం ఆయన వైద్య సిబ్బందితో పల్స్ పోలియో కార్యక్రమం పై చర్చించారు కర్లపాలెం మండలంలో మొత్తం మూడు రూట్లో ఉన్నాయని వీటిలో 3381 మంది చిన్నారులు 05 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నారన్నారు వీరిలో3360 మంది సాధారణ చిన్నారులు కాగా21 మంది హై రిస్క్ వారు అన్నారు. మొత్తం 42 కి కేంద్రాలలో ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు పల్స్ పోలియో కేంద్రాల వద్ద పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి ఆ కేంద్రాలను శుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించామన్నారు.

## మానసిక వికలాంగులకు చేయూనివ్వాల్సిన బాధ్యత సమాజానిదే

పొన్నూరు, జూన్ 27,ప్రభాతవార్త: మానసిక వికలాంగులకు చేయూనివ్వాల్సిన బాధ్యత సమాజంపై ఎంతైనా ఉందని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి సూచించారు. వడ్డిముక్కల రోడ్డులోని శాంతోమ్



కరుణాలయం(గోతాలస్వామి)ఆశ్రమంలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు జరిగింది. సదస్సులో రుక్మిణి మాట్లాడుతూ మానసిక వైకల్యంతో ఉన్న వ్యక్తులకు కూడా సమాన హక్కులున్నాయన్నారు. ఇలాంటి వారికి మానవత్వంతో పర్యవేక్షించాల్సిన బాధ్యత సమాజంపై, ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మానసిక వైకల్యం గలవారిని గౌరవించడం ఉన్నతమైన సంస్కారమని తెలిపారు. శాంతోమ్ కరుణాలయం సంస్థ పర్యవేక్షణ చూస్తున్న బ్రదర్ జాక్(గోతాలస్వామి)ని అభినందించారు. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెండవ తరగతి మెజిస్ట్రేట్ మురళీమోహన్‌దాసు మాట్లాడుతూ మనవతా విలువలు కలిగిన ప్రతి ఒక్కరూ ఎంతో కొంత సాయం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సంపాదించిన సొమ్ములో కొంత ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఖర్చు చేసేవిధంగా ఆలోచన చేయాలన్నారు. ఈ అవగాహనా సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్, న్యాయవాదలు విప్పర్ల సదానందరావు, టి.ఆండ్రూస్, ఎన్.శ్రీనివారావు, కరీముల్లా, కోర్టు సూపరింటెండెంట్ అంబటి రాజ్యలక్ష్మి, పారాలీగల్ వాలంటీర్లు, న్యాయవాద గుమాస్తాలు పులిపాక రామారావు, కోర్టు కానిస్టేబుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## చదువు ద్వారానే అసమానతలు దూరం

పొన్నూరు, జూన్ 27,ప్రభాతవార్త: చదువు ద్వారానే సమాజంలోని అసమానతలు తొలగిపోతాయని జీడీసీఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు అన్నారు. హరిబాబు యువసేన ఆధ్వర్యంలో శ్రీ షిరిడి సాయి దినజన సేవ సమితి ఆశ్రమంలోని చిన్నారులకు అల్పాహారాన్ని, పుస్తకాలను, పెన్నులను, తదితర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చక్కగా చదివి ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. చిన్నారుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చదివించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమాలలో దూసుకుపోతుందన్నారు. విజన్



ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు అని, ఆయన హయాంలోనే రాష్ట్రం ఎంతో పురోగతిని సాధించిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాళా దీసే విధంగా వ్యవహరించిందన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలనను గాడిలో పెట్టడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు నేతృత్వంలో రానున్న రోజుల్లో రాష్ట్రం ఎంతో అభివృద్ధిని సాధిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వైకాపాని 11సీట్లకు పరిమితం చేసినప్పటికీ వారిలో ఇంకా మార్పు రాకపోవడం దురదృష్టకరమన్నారు. అనంతరం కేక్ కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి

పొన్నూరు, జూన్ 27,ప్రభాతవార్త: శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం సమన్వయంతో కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టవచ్చని కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొఫెసర్ ఎం.వి.బసవేశ్వరరావు తెలిపారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో రెండు రోజులపాటు నిర్వహించిన జాతీయస్థాయి సదస్సు ముగింపు సభలో ఆయన మాట్లాడారు. ఆధునిక వైద్య రంగ అభివృద్ధిలో మల్టీవైరల్ మాలిక్యూల్స్ కీలక పాత్ర



పోషిస్తున్నాయని తెలిపారు. వివిధ రకాల వైరస్‌లను నియంత్రించడంతోపాటు సంక్లిష్ట వ్యాధుల నివారణలో కూడా వీటి ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. వైద్య, ఔషధ రంగాల్లో జరుగుతున్న పరిశోధనలు ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్నాయని చెప్పారు. భవిష్యత్తులో ఆరోగ్య రంగానికి సంబంధించిన రసాయన శాస్త్ర పరిశోధనలకు మరింత ప్రాధాన్యం పెరగున్న నేపథ్యంలో విద్యార్థులు పరిశోధనల పట్ల ప్రత్యేక ఆసక్తి కనబరచాలని సూచించారు. మరో అతిథి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీకి చెందిన డాక్టర్ బిఎల్ఏ ప్రభావతీదేవి మాట్లాడుతూ దేశంలో ఫార్మాస్యూటికల్ పరిశ్రమ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన రంగాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. రసాయన శాస్త్ర విద్యార్థులకు పరిశోధన, ఔషధ తయారీ, నాణ్యతా నియంత్రణ, ప్రాసెస్ కెమిస్ట్రీ తదితర విభాగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఐఐఎస్ఈఆర్ తిరుపతికి చెందిన డాక్టర్ ఏకాంబరం బాలరామన్, ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ వెంకటరావు కోటగిరి, ఐఐటీ గాంధీనగర్‌కు చెందిన డాక్టర్ శ్రీరామ్ కన్యా గుండిమెడ, ఐఐఎస్సీ బెంగళూరుకు చెందిన డాక్టర్ పి.రాజమల్లి, ఐఐసీటీ హైదరాబాదుకు చెందిన డాక్టర్ బిఎల్ఏ ప్రభావతీదేవి తదితర ప్రముఖ శాస్త్రవేత్తలు సుస్థిర రసాయన శాస్త్రం, ఔషధ అణువుల రూపకల్పన, ఆప్టోఎలక్ట్రానిక్ పదార్థాలు, ఆధునిక సింథటిక్ విధానాలు, గ్రీన్ కెమిస్ట్రీ, నూతన పరిశోధనా ధోరణులపై విశ్లేషణాత్మక ఉపన్యాసాలు అందించారు. పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు, మెమొంటోలు అందజేశారు.

## వేణుగోపాల స్వామి వారికి ధ్వజ అవరోహణ మూగబలి

గుంటూరు విద్య జూన్ 27 ప్రభాతవార్త : గుంటూరు కొత్తపేటలోని శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం నందు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములలో భాగముగా శనివారం ఉదయం శ్రీ వేణుగోపాల స్వామి వారికి తులసి అలంకారం ఉదయం 9.00 గం.లకు వసంతోత్సవం చక్రస్థానం ఉదయం 11.30 నీ.లకు పూర్ణాహుతి రాత్రి: 7.00 గం.లకు ధ్వజ అవరోహణ మూగబలి నిర్వహించడమైనది ఈ కార్యక్రమములను దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మరియు



కార్యనిర్వాహణధికారి టి. సుభద్ర పర్యవేక్షణలో దేవస్థానం చైర్మన్ మల్లెంపూడి శ్రీనివాసరావు మరియు ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్నవనీ అధికారులు తెలిపారు.

## ఆరోగ్యకరమైన జీవనశైలి పై హిందూ ఫార్మసీ కళాశాల విద్యార్థుల అవుట్ రీచ్ కార్యక్రమం

గుంటూరు విద్య జూన్ 27 ప్రభాతవార్త: స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మశీ కళాశాల ఫార్మకాలజీ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనశైలి పై అవగాహన కార్యక్రమంను గుంటూరులోని కొరిటపాడు వాకింగ్ ట్రాక్ వద్ద నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్



డాక్టర్ ఎం. వి.నాగభూషణం తెలిపారు. మంచి ఆరోగ్యం కోసం క్రమశిక్షణ గల జీవనశైలి అవసరమని అందుకు తగినంత పోషకాహారం, వ్యాయామం, నిద్ర, మానసిక ఒత్తిడి లేకుండా చూసుకోవడం, ధూమపానం, మద్యపానం నకు అలవాటు పడకూడదని కళాశాల ఫార్మకాలజీ విభాగం అధ్యాపకులు మరియు విద్యార్థులు హెల్త్య్ లైఫస్టయిల్ అనే అంశం పై ప్రజలలో అవగాహన కల్పించటానికి అవుట్ రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుంటూరు లోని కొరిటపాడు వాకింగ్ ట్రాక్ దగ్గరకు విచ్చేసిన ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు , సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదన రావు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తమ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులకు తమ అభినందన లను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ డి. బ్రహ్మ శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

గుంటూరు విద్య జూన్ 27 ప్రభాతవార్త : గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ యూనిట్-I మరియు ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 27, 2026న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా యనమదల గ్రామం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యనమదలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు అని ప్రిన్సిపాల్ డా. ఎస్. విద్యాధర తెలిపారు ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు పాఠశాల విద్యార్థులకు మరియు గ్రామ




ప్రజలకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించే కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. విద్యాధర మాట్లాడుతూ, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, సమాజంలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ఫార్మసీ ప్రాక్టీస్ విభాగ అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం సమాజంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

## ఘనంగా కొండవీడలో నిర్వహించిన మొహరం ఉత్సవాలు

కొండవీడు(యడ్లపాడు) జూన్ 27, ప్రభాతవార్త : ఇమామ్ హుసేన్ సంస్మరణార్ధం ముస్లిం సోదరులు 10వ రోజు పవిత్రంగా జరుపుకొనే పెద్దషరగర(ఊరేగింపు)మరియు అగ్ని గుండంలో నడక వంటి కార్యక్రమాలను ఘనంగా శుక్రవారం అర్ధ రాత్రి నిర్వహించారు. చారిత్రిక ప్రాధాన్యం కలిగిన




కొండవీడులో పూర్వీకులు కాలం నుంచి మొహరంను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించుటకు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొ న్నారు. మొహరం పండుగకు అత్యంత ప్రాధాన్యమిచ్చే షియా తెగకు చెందిన వారు ఇక్కడ అధికంగా ఉండటంతో ఇక్కడి ముస్లింలు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా పూర్వీకుల అచారాలను భక్తి శ్రద్ధలతో అచరించుతున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి భక్తులు ఇక్కడికి విచ్చేసి, పీర్లను దర్శించుకొని అగ్ని గుండంచుట్టూ ప్రదక్షిణలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. గురువారం సాయంత్రం ప్రారంభమైన కార్యక్రమాలు అసలి ఘట్టం శనివారం తెల్లవారుజాము వరకు నిర్వహించారు. అగ్నిగుండములో పీర్లు పట్టుకొని విశాలంగా పరచిఉన్న నిప్పుల గుండములో ముజావర్లు ఉపవాసాలతో ఉండి హుస్సేన్, హుస్సేన్‌లను స్మరిస్తూ పూలపాన్పుపై తిరుగాడినట్లు నడుచు దృశ్యాన్ని తిలకించుటకు అప్రాంతం అంతయు కిక్కిరిసిపోయింది. ముజావర్లతోపాటు మొక్కులు ఉన్న మరో కొంతమంది తిరిగారు. భారీగా ప్రజలు వచ్చి తిలకించినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. ఎటు వంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు నిర్వహించామని ఎస్సై టి శివరామకృష్ణ తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో మొహరం పండుగ

యడ్లపాడు, జూన్ 27, ప్రభాతవార్త : మండలంలోని పలుగ్రామాలలో మొహరం పండుగను ముస్లీం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యడ్లపాడు, కారుచోల, తిమ్మాపురం, బోయపాలెం, కొండవీడు గ్రామాలలోని పీర్లచావడులలో పీర్లను ఉంచి రోజువారీ ప్రత్యేకకార్యక్రమాలను ముజావర్లు నిర్వహించారు. 11రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించే పండుగను 10వరోజు అగ్ని గుండమును ఏర్పాటుచేసి పీర్లను చేతబూని తిరిగారు. భక్తులు అధికంగా పాల్గొని ఎవరికివారు తోచినట్లుగా నిప్పుల గుండముకు కట్టెలను సమకూర్చారు. చివరి రోజు గ్రామాలలో భారీ ఊరేగింపులు నిర్వహించారు.

## రైతులు యాప్ ద్వారా ఎరువులు పొందాలి

చేబ్రోలు(పొన్నూరు), జూన్ 27,ప్రభాతవార్త: ప్రతి రైతు ఎరువులు పొందేందుకు రైతు సేవా కేంద్రంలో ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో పేర్లను నమోదు చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి జయలక్ష్మి కోరారు. మండల కేంద్రమైన చేబ్రోలులో శనివారం ఏపిఏఐఎంఎస్ 2.0యాప్‌పైరైతులకు అవగాహన కలి ్పంచారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి జయలక్ష్మి మాట్లాడుతూ ఎరువులను అధిక మోతాదులో వాడవద్దని సూచించారు. రైతులకు మేలు చేసేందుకు వ్యవసాయశాఖ అనేక కార్యక్రమాలను రూపొందిస్తుందని,



అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల వ్యవసాయాధికారి పి,ప్రియదర్శిని మాట్లాడుతూ రైతులు యాప్ ద్వారానే వారికి అవసరమైన ఎరువులను పొందాలన్నారు. రైతులు ఎంత మేరకు భూమిలో పంట సాగుచేస్తున్నారో అందుకు సంబంధించిన వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. తద్వారా రైతులకు ఏ మేరకు ఎరువులు మంజూరు అవుతాయో వాటిని విడతల వారీగా అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టిపెట్టాలని కోరారు. అనంతరం అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కళ్యాం శ్రీనివాసశర్మ, రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేగా యద్దనపూడి ప్రసాద్ కు పదోన్నతి

చిలకలూరిపేట, జూన్ 27, ప్రభాతవార్త: చిలకలూరిపేట మండల రెవెన్యూ కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న యద్దనపూడి ప్రసాద్‌ను ప్రభుత్వం డిప్యూటీ ఇన్‌స్పెక్టు ఆఫ్ సర్వేగా



పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతి పొందిన ప్రసాద్ ఇకపై నరసరావుపేట ఆర్‌డీఓ కార్యాలయం పరిధిలో తన బాధ్యతలను నిర్వర్తించనున్నారు. ఈ కొత్త బాధ్యతల్లో భాగంగా, ఆయన నరసరావుపేట మరియు చిలకలూరిపేట నియోజకవర్గాల పరిధిలోని ల్యాండ్ రికార్డ్స్ (భూ రికార్డుల) నిర్వహణ, సర్వేయర్ల పనితీరు, క్షేత్రస్థాయిలో సర్వే పనుల నాణ్యతను పర్యవేక్షించనున్నారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారంలో వేగవంతమైన సేవలను అందించేందుకు ఆయన కృషి చేస్తారని అధికారులు పేర్కొన్నారు. ప్రసాద్ పదోన్నతి పట్ల తోటి ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## అసిస్ట్ సంస్థలో 60 మంది విద్యార్థినులకు నర్సింగ్ కోర్స్ సర్టిఫికెట్లు - ఉద్యోగ నియామక పత్రాల అందజేత

చిలకలూరిపేట, జూన్ 27, ప్రభాతవార్త: చిలకలూరిపేటలోని అసిస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, హైదరాబాద్‌కు చెందిన దీళీజు సంస్థ సహకారంతో నిర్వహించిన జనరల్ డ్యూటీ అసిస్టెంట్ (నర్సింగ్) వృత్తి విద్యా కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన 60 మంది విద్యార్థినులకు శనివారం ఘనంగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రకాశం




జిల్లా మాజీ కలెక్టర్ దాసరి శ్రీనివాసులు విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ యువతకు ఉపాధి కల్పించే దిశగా అసిస్ట్ సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతను స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాల వైపు నడిపించడం ఎంతో గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. అనంతరం కోర్సు పూర్తి చేసిన 60 మంది విద్యార్థినులకు వివిధ ప్రముఖ ఆసుపత్రుల్లో ఉద్యోగాల్లో చేరేందుకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. దీంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ అధినేత డాక్టర్ జె. రంగారావు, అసోసియేట్ డైరెక్టర్లు జె. కృష్ణ హరీష్, ఎం. విష్ణుప్రియ, ఎం.ఎస్.ఆర్.సి. మూర్తి, జి. సూర్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ టి. రామారావు, అసిస్ట్ మరియు మేలుకొలుపు సంస్థల సిబ్బంది, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## ఉచిత కంటి వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి - అర్బన్ సీఐ రమేష్

చిలకలూరిపేట, జూన్ 27, ప్రభాతవార్త: మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మరియు శంకర్ కంటి వైద్యశాల సహకారంతో ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో 44వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అర్బన్ సీఐ రమేష్ తెలిపారు. ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మే 29న



ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో ప్రముఖ శంకర్ కంటి వైద్యశాల సహకారంతో నిర్వహించిన 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిన విషయం తెలిసిందే. అయితే వివిధ కారణాల వల్ల ఆ శిబిరానికి హాజరు కాలేకపోయిన వారికి మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో జూన్ 30న ప్రత్యేకంగా 44వ కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రమేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే 29న అవకాశాన్ని వినియోగించుకోలేకపోయిన వారంతా తప్పనిసరిగా ఈ శిబిరానికి హాజరై ఉచిత కంటి వైద్య సేవలను పొందాలని కోరారు. శిబిరంలో కంటి పొరల సమస్యలు, క్యాటరాక్ట్ (శుక్రాలు), రెటీనా సంబంధిత వ్యాధులు, రెటీనా డిటాచ్మెంట్ తదితర కంటి సమస్యలకు సంబంధించిన అత్యాధునిక పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాధారణంగా వేల నుంచి లక్షల రూపాయల వరకు ఖర్చయ్యే ఈ వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే మే 29న జరిగిన శిబిరంలో పరీక్షలు చేయించుకుని శస్త్రచికిత్సలు పొందిన వారు కూడా ఈ నెల 30న నిర్వహించే శిబిరానికి హాజరై ఫాలోఅప్ పరీక్షలు చేయించుకోవాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక కంటి వైద్య సేవలను అందిస్తూ వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్న శంకర్ కంటి వైద్యశాల వైద్యులు, సిబ్బంది సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రత్తిపాటి పుల్లారావు ఆశయాలకు అనుగుణంగా ప్రత్తిపాటి ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, అందులో భాగంగానే ఈ మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మరోసారి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని అర్బన్ సీఐ రమేష్ పిలుపునిచ్చారు.

## రవాణా, విద్యా రంగాలలో మహమ్మద్ హనీఫ్ అద్భుతమైన ప్రస్థానం

చిలకలూరిపేట, జూన్ 27, ప్రభాతవార్త: సమాజ శ్రేయస్సు కోసం, దేశ ప్రగతి కోసం .."నేను సైతం".. అంటూ అటు రవాణా రంగంలోనూ, ఇటు విద్యా రంగంలోనూ తన అసమానమైన సేవలను అందిస్తూ, స్ఫూర్తిగా నిలుస్తున్నారు మన చిలకలూరిపేట అణిముత్యం .. మహమ్మద్ హనీఫ్.. . ఒక సాధారణ ఉద్యోగిగా ప్రయాణాన్ని ప్రారంభించి, తన అద్భుతమైన నైపుణ్యాలతో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన అసాధారణ వ్యక్తి ఆయన. హనీఫ్ గొప్పతనం తెలిపేందుకు 36 సంవత్సరాల పాటు కన్సల్టెంట్ మరియు ట్రైనర్‌గా రవాణా రంగంలో వేలాది మంది డ్రైవర్లకు శిక్షణ ఇచ్చి రికార్డు సృష్టించారు.



**అంతర్జాతీయ గుర్తింపు:**

ఆయన ప్రతిభను గుర్తించిన ప్రతిష్ఠాత్మక ప్రపంచ బ్యాంక్ ([illegible]) మరియు జర్మనీకి చెందిన బీ సంస్థలు ఆయనను సీనియర్ ఎక్స్‌పర్ట్‌గా, కన్సల్టెంట్‌గా నియమించుకున్నాయి. 18 కి పైగా రాష్ట్రాలకు సేవలు.. దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 18 కి పైగా రాష్ట్రాల రోడ్డు రవాణా సంస్థలకు (తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, ఢిల్లీ దీగిద, పంజాబ్, రాజస్థాన్ మొదలైనవి) కన్సల్టెంట్‌గా వ్యవహరించి అపారమైన సేవలందించారు. కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం ఆదా తన స్మార్ట్ డ్రైవింగ్ నైపుణ్యాల ద్వారా వివిధ ప్రభుత్వ రవాణా సంస్థలకు కోట్లాది రూపాయల ఇంధన ఖర్చును ఆదా చేయడమే కాకుండా, ప్రమాదాల నివారణలో కీలక పాత్ర పోషించారు.

**ప్రజాప్రతినిధుల పిలుపు మేరకు ప్రమాదాల నివారణ సేవలు..**

ప్రస్తుతం నిత్యం జరుగుతున్న ఘోర రోడ్డు ప్రమాదాలు, వాటి వెనుక ఉన్న కారణాలను విశ్లేషించి, ప్రమాదాల రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రజాప్రతినిధుల పిలుపు మేరకు తన వంతు అపారమైన అనుభవాన్ని, డిఫెన్సివ్ డ్రైవింగ్ టెక్నిక్స్‌ను అందించడానికి హనీఫ్ నడుం బిగించారు.

## సాతులూరులో ఘనంగా జరగనున్న ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మండల టీడీపీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ

చిలకలూరిపేట, జూన్ 27, ప్రభాతవార్త: నాదెండ్ల మండలం సాతులూరులోని శ్రీ రెడ్డి పేరంటాలమ్మతల్లి దేవస్థానంలో జూన్ 29వ తేదీ (సోమవారం) ఉదయం 9 గంటలకు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో "ఏరువాక పౌర్ణమి - ధాన్యలక్ష్మి ఉత్సవం" జరగనుంది. రైతులు, ప్రజలు, టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాదెండ్ల మండల టీడీపీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ ఈ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, ట్రస్ట్ చైర్మన్ డా. దాసరి శ్రీనివాసులు, రాష్ట్ర కోఆర్డినేటర్ సంధిరెడ్డి కొండలరావు హాజరుకానున్నారు. వ్యవసాయ సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవంలో భాగంగా.. మహిళా రైతులకు అర్చకులచే ధాన్యపూజలు, ధాన్యవితరణలను అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. అనంతరం సమీప వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రైతులతో కలిసి సంప్రదాయబద్ధంగా సాగుకు ప్రతీక అయిన "ఏరువాక"ను ప్రారంభిస్తారు. కాగా, ఈ కార్యక్రమాన్ని సాతులూరులో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ట్రస్ట్ పల్నాడు జిల్లా కోఆర్డినేటర్ పాటిబండ్ల రూపశ్రీ ప్రత్యేక చొరవ తీసుకుని విశేషంగా కృషి చేశారని బండారుపల్లి సత్యనారాయణ కొనియాడారు. కూటమి నాయకులు, రైతులు, మహిళలు, యువత ఈ ఉత్సవంలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీ గంగా భవాని అమ్మవారి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట టౌన్, జూన్ 27 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రకాష్ నగర్ లో శ్రీ గంగా భవాని అమ్మవారి 55వ వార్షికోత్సవ మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. పాలకవర్గం భూమిరెడ్డి కొండారెడ్డి భూమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా భక్తులు అమ్మవారి ఆశీస్సులను అందుకునేందుకు ప్రత్యేకంగా ఇక్కడికి



రావడం జరుగుతుందని భూమి రెడ్డి సోదరులు తెలియజేశారు. వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి వివిధ రకాల విశేష పూజలు, అలంకరణలు నిర్వహించారు. అమ్మవారిని పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆయన వేడుకున్నారు. వార్షికోత్సవ వేడుకలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన భూమిరెడ్డి సోదరులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట వైకాపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో కృత్రిమ మేధస్సు పై సదస్సు

నరసరావుపేట, జూన్ 27, ప్రభాతవార్త: : స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో కృత్రిమ మేధస్సు పై అవగాహన సదస్సును నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ స్కిల్స్ పై అవగాహన సదస్సును నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా గ్లోబల్ క్లాస్ రూమ్స్ సంస్థ సీఈవో రవితేజ పాల్గొన్నారు. ఆయన విద్యార్థులకు ఉద్యోగ నియమకాల్లో కృత్రిమ మేధస్సు వినియోగం, ఏ ఐ ఆధారిత మాక్ ఇంటర్వ్యూలు , కమ్యూనికేషన్ నైపుణ్యాలు, బాడీ లాంగ్వేజ్ వంటి అంశాలపై పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ యోగేశ్వరరావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ బాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు కాలనీలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ

నరసరావుపేట, జూన్ 27 ప్రభాతవార్త : పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీలో ఉన్న శ్రీ అల్లూరి సీతారామరాజు డిపిఈపి న్యూ ఎంపిఎల్ మోడల్ స్కూల్‌లో శనివారం ఉచిత పుస్తకాలు, స్కూల్ ఫర్నిచర్ పంపిణీ కార్యక్రమం జరిగింది. వితరణకర్త ప్రవళిక సత్యం ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ స్కూల్ హెచ్‌ఎం నరసింహారావు ఆధ్వర్యంలో పాఠశాల గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ప్రవేశపెట్టిన పి4 విధానం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. పి4 విధానం ద్వారా ప్రహరీ గోడల నిర్మాణం, ఆర్వో వాటర్ ప్లాంట్ల ఏర్పాటు, ఫర్నిచర్ సమకూర్చడం, విద్యార్థులకు అవసరమైన పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. గతంలో పట్టణంలోని తిలక్ ప్రభుత్వ పాఠశాలలో ప్లే గ్రౌండ్, ఆర్వో ప్లాంట్, ఫర్నిచర్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. అలాగే తిలక్ స్కూల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ గదిలో 10 కంప్యూటర్లను మెడికల్ విభాగం నుంచి ప్రవళిక సత్యం, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా సహకారంతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విద్యా అభివృద్ధి కార్యక్రమాలకు తోడుగా పి4, సీఎస్ఆర్ నిధుల ద్వారా పారిశ్రామికవేత్తల సహకారంతో నరసరావుపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేకంగా అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆధార్‌తో డిజిటల్ వెరిఫికేషన్‌తో ప్రభుత్వ సేవల్లో విప్లవాత్మక మార్పు


నరసరావుపేట, జూన్ 27 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆధార్ ఆధారిత డిజీ వెరిఫై విధానం ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, వేగం, జవాబుదారీతనాన్ని మరింత పెంచే సంస్కరణగా నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ప్రజలకు మరింత సులభమైన, అవినీతికి తావులేని పాలన అందించే దిశగా కీలక మైలురాయిగా నిలుస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. అభ్యర్థి ఆధార్ నంబర్ నమోదు చేయగానే అతనికి సంబంధించిన విద్య, క్రీడలు తదితర సర్టిఫికెట్లు డిజిటల్‌గా వెంటనే ధ్రువీకరించబడటంతో పాటు, ఆ సర్టిఫికెట్‌ను ఏ సంస్థ, ఎప్పుడు, ఏ అధికారి జారీ చేశారనే వివరాలు కూడా రియల్‌టైమ్‌లో




అందుబాటులోకి రావడం వల్ల నకిలీ ధ్రువపత్రాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడుతుందని చెప్పారు. ఈ వ్యవస్థ ద్వారా అధికారుల పని 99 శాతం వరకు పారదర్శకంగా మారుతుందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల సమాచారాన్ని ఒకే డేటా లేక్ ద్వారా అనుసంధానించి, ఆ ప్రక్రియను వచ్చే నెలాఖరులోగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడం అభినందనీయమన్నారు. దీనివల్ల శాఖల మధ్య సమాచార మార్పిడి వేగవంతమై, ప్రజలకు సేవలు మరింత త్వరగా అందుతాయని అన్నారు. అదే విధంగా రేషన్ కార్డుల విభజన, కుటుంబ సభ్యుల పేర్ల చేర్పు, తొలగింపు ప్రక్రియను మరింత సరళీకరించడం జరుగుతుందన్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీని వేగవంతం చేయడం, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై విస్తృత అవగాహన కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయాలు ప్రజా సంక్షేమానికి ఎంతో ఉపయోగపడతాయని అరవింద బాబు తెలిపారు. రాబోయే ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో లక్షలాది మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల ధ్రువీకరణ వేగంగా, ఖచ్చితంగా పూర్తయ్యేలా ఈ విధానం దోహదపడుతుందని అన్నారు. అంతే కాకుండా సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించడంలో ఈ సంస్కరణ కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.

## ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 23 అర్జీలు

నరసరావుపేట టౌన్, 27 ప్రభాతవార్త : స్థానిక కలెక్టరేట్ లోనిపీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో శనివారంఎస్సీ, ఎస్టీలు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 23 ఫిర్యాదులు అందాయి. అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సంజనా సింహా అధికా రులను ఆదేశించారు. అర్జీదారులను సంబంధిత అధికారులు నేరుగా సంప్రదించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఉపాధి అవకాశాలు కోరుతూ, ఇతర వ్యక్తిగత సమస్యలతో వచ్చిన దివ్యాంగుల అర్జీలను స్వయంగా వారి వద్దకే



వెళ్లి స్వీకరించారు. దివ్యాంగులు స్వయం ఉపాధి అవకాశాలు పొందేలా శిక్షణ ఇవ్వాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో అద్దెయ్య, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

చిలకలూరిపేట, జూన్ 27, ప్రభాతవార్త: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో యడ్లపాడు మండలంలోని సాతులూరు గ్రామము లో బూత్ స్థాయిలో జరుగుతున్న కార్యక్రమాలను నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ నెల్లూరి సదాశివరావు , చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా ,నియోజకవర్గ పరిశీలకులు ..ఆడక స్వాములు , నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తీలితిలు, తీలివీలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాల నమోదు, సవరణ, అభ్యంతరాల స్వీకరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అప్రమత్తంగా పనిచేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

## మీ పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి : తహశీల్దార్ చంద్రశేఖర్

నాదెండ్ల, (చిలకలూరిపేట)జూన్ 27, ప్రభాతవార్త: అప్పుడే పుట్టిన బిడ్డల దగ్గరి నుండి 5 సంవత్సరాల లోపు వయసున్న చిన్నారులకు రేపు అనగా తేదీ : 28.06.2026 ఆదివారం నాడు



జరిగే పోలియో ఆదివారం కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించాలని నాదెండ్ల తహశీల్దార్ ఎస్. చంద్రశేఖర్ శనివారం విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలో జరగనున్న పోలియో చుక్కల కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. ఆదివారం నాడు రోజంతా వైద్య సిబ్బంది సంబంధిత పోలియో కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని, స్థానికులతో పాటుగా బయటి ప్రాంతాలకు చెందిన వారు ఆయా కేంద్రాల్లో తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించుకోవచ్చని తహశీల్దార్ తెలిపారు. ఆదివారం నాడు పోలియో చుక్కలు వేయించుకోని వారి గృహాలకు సోమవారం నుండి వైద్య సిబ్బంది వచ్చి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని ఆయన అన్నారు. పోలియో ఆదివారం కార్యక్రమాన్ని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన కొత్త రామకృష్ణ మరియు నంబూరి అనిల్ కుమాం

సత్తెనపల్లి, జూన్ 27, ప్రభాతవార్త: సాగర్ బాబు పాకాల పాడు నివాసి ఏ రోజు పని ఆరోజు కుటుంబం గడిపే వ్యక్తి. అనుకోకుండా ఎనిమిదో నెలలో గర్భవతి అయిన భార్య ఫిట్స్ రావడం వల్ల ప్రైవేట్ హాస్పిటల్లో జాయిన్ చేయడం జరిగింది. ఆర్థిక ఇబ్బందులతో ఉన్నామని వాట్స్అప్ ద్వారా కొత్త రామకృష్ణకి సమాచారం అందించడమే తన మిత్రులైన నంబూరి అనిల్ కుమార్ మరియు



మిత్రుల సహకారంతో వాట్సాప్ ద్వారా ఒక్కరోజులో 50 వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సాగర్ మాట్లాడుతూ ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్నానని ప్రైవేట్ హాస్పిటల్లో జాయిన్ అవ్వగానే సిచువేషన్ చాలా క్రిటికల్ గా ఉందని తెలియడంతో ఆర్కె అన్న సహకారం అడగ్గాని రామకృష్ణ అన్న మరియు అనిల్ అన్న ఒక్కరోజులోనే 50 వేల రూపాయలు కలెక్ట్ చేసి అందించడం జరిగింది. ఆర్థిక సాయం నా జీవితంతో గుర్తుపెట్టుకుంటానని తెలియజేశారు. కొత్త రామకృష్ణ మాట్లాడుతూ క్రిటికల్ సమయంలో సరైన వైద్యం అందించి పాపని మరియు తల్లిని సురక్షితంగా ఆపరేషన్ చేసిన డాక్టర్ గారిని అభినందించి వారి స్థితిగతుల గురించి డాక్టర్ కి తెలియజేయడం జరిగింది. నంబూరు అనిల్ మాట్లాడుతూ సాగర్ ఒక క్రికెటర్ గా పరిచయం ఆర్థికంగా ఏ స్థోమత లేని వ్యక్తి అలాంటి వ్యక్తికి సహాయం అందించటం మా అదృష్టంగా భావిస్తున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్త రామకృష్ణ, అనిల్, బండారు అజయ్ ,హరిబాబు, రఫీ , నవీన్ మొదలగు వారు పాల్గొన్నారు

## సత్తెనపల్లి రంగా కాలనీలో ఉరివేసుకొని యువకుడు మృతి

సత్తెనపల్లి, జూన్ 27, ప్రభాతవార్త: స్నేహితుడిని నివాసం లో అనుమానస్పదంగా మృతి చెందిన గౌస్ అనే యువకుడు. స్నేహితుల మధ్య బంగారు నగల లావాదేవీల విషయంలో యువకుడు మృతి చెందినట్లు అనుమానిస్తున్న పోలీసులు యువకుడి మృతి పై అనుమానం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు,

## కన్నాను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ చీఫ్ విప్

సత్తెనపల్లి, జూన్ 27, ప్రభాతవార్త:మాజీ మంత్రివర్యులు, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శనివారం సాయంత్రం విజయవాడ రోడ్డులోని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు కార్యాలయానికి మాజీ మంత్రివర్యులు, సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ విచ్చేయగా, ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు వారికి హృదయపూర్వక స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇరు నాయకులు ఆత్మీయంగా



పలకరించుకుని రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గాల అభివృద్ధి, పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## సబ్ జైలును తనిఖీ చేసిన సివిల్ జడ్జి వి.విజయ్ కుమార్ రెడ్డి

సత్తెనపల్లి, జూన్ 27, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని సబ్ జైలును సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ వి.విజయ్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా జైలు ఆవరణ, పరిశుభ్రత, ముద్దాయిలకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా తనిఖీ చేయడంతో పాటు



జైలు నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముద్దాయిలతో నేరుగా మాట్లాడిన న్యాయమూర్తి, వారికి అందుతున్న వైద్య సేవలు, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. ఖైదీల హక్కులు పరిరక్షించడంతో పాటు జైలు నిర్వహణలో నిబంధనలు, మానవతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని జైలు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ ఫ్రీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బి.ఎల్. కోటేశ్వరరావు, ఉపకారాగార సూపరింటెండెంట్ వెంకటరత్నం, పారా లీగల్ వాలంటీర్ సుభాని, తదితరులు పాల్గొన్నారు.

## కొమెరపూడిలో ప్రజాప్రతినిధుల పర్యటన

సత్తెనపల్లి, జూన్ 27, ప్రభాతవార్త: సత్తెనపల్లి మండలంలోని కొమెరపూడి గ్రామంలో జరగబోవు జిల్లా స్థాయి ఏరువాక పౌర్ణమి కార్యక్రమమునకు జిల్లా వ్యవసాయ అధికారి ఎం జగ్గారావు కొమెరపూడి గ్రామంను సందర్శించి, కార్యక్రమం జరగబోవు ప్రదేశాన్ని, ఏర్పాట్లను పరిశీలించడమైనది. ఈ జిల్లాస్థాయి ఏరువాక పౌర్ణమి కార్యక్రమం నకు శ్రీ లావు శ్రీ కృష్ణ దేవరాయులు, ఎం పీ , సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా , పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మరియు జిల్లా వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల అధికారులు పాల్గొనేదరని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి సబ్ డివిజన్ మరియు క్రోసూరు సబ్ డివిజన్ ఏడిఏలు, ఎంఏవోలు మరియు కోమెరపూడి గ్రామ నాయకులు యర్రా వెంకటేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

## నందిగామలో కారుఆటో ఢీ.. నలుగురికి తీవ్ర గాయాలు

సత్తెనపల్లి, జూన్ 27, ప్రభాతవార్త: నందిగామ వాటర్ ప్లాంట్ సమీపంలో ప్రమాదంఆటోలో ప్రయాణిస్తున్న పదిమందిలో నలుగురుకి గాయాలు రోశయ్య, అదాం షఫీ, లక్ష్మణ్ రావు, కోటేశ్వరరావు లకి తీవ్ర గాయాలుఇద్దరికి కాళ్లు విరగగా.. ఒకరికి తలకు తీవ్ర గాయంమరో వ్యక్తికి పలుచోట్ల గాయాలు108 అంబులెన్సు లో క్షతగాత్రులను సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలింపు క్షతగాత్రులకు సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో ప్రాథమిక చికిత్స ప్రాథమిక చికిత్స అనంతరం గుంటూరు జిజిహెచ్‌కు తరలించారు.

## ఆటోలపై స్పెషల్ డ్రైవ్

సత్తెనపల్లి, జూన్ 27, ప్రభాతవార్త: సత్తెనపల్లి:స్థానిక పట్టణంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఆదేశాల మేరకు ఆటోలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహణ గాను అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మొత్తం 20 ఆటోలను తనిఖీ చేశారు. వాహనాలను పరిశీలించి భద్రతా ప్రమాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రయాణికుల భద్రతకు



సంబంధించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆటో డ్రైవర్లకు, యాజమాన్యాలకు సూచించారు.

## అమరావతిలో రైతుల్ని బెదిరించి పొలాలని కూటమి ప్రభుత్వం లాక్కుంటుంది:: డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, జూన్ 27 ప్రభాతవార్త :: రాజధాని ప్రాంతంలోని ఉండవల్లి, పెనుమాక గ్రామాల రైతులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి వద్దకు వచ్చి వాళ్ళ ఇబ్బందులు చెప్పడం జరిగిందని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో మాట్లాడారు. రైతుల ఇబ్బందులు ఏమిటి, అనేది క్షేత్రస్థాయిలో తెలుసుకోవటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు, నాయకులు శనివారం ఆ గ్రామాలను సందర్శించడానికి వెళ్లడం జరిగిందన్నారు., ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం కొంతమంది తాగుబోతుల్ని దారికి అడ్డంగా కూర్చోబెట్టి వైసిపి నాయకులను వెళ్ళనీయకుండా ,వైసిపి నాయకుల పై దాడులకు పాల్పడ్డారన్నారు., ఈ దాడుల సందర్భంగా వైసీపీ నాయకులకు చెందిన రెండు కార్లు ధ్వంసం చేశారన్నారు., పలువురికి గాయాలు అయ్యాయి అదేవిధంగా ఒక కానిస్టేబుల్ కూడా ఈ దాడిలో గాయపడ్డాడని తెలిపారు.రైతులకు ఇష్టం లేకుండా వాళ్ళని బెదిరించి వ వాళ్ల భూములు లాక్కునే కార్యక్రమం జరిగితే వాటిని ఎక్కడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమర్థించదన్నరు .కోర్టులు గాని, న్యాయస్థానాలు గాని ప్రజలు కానీ ఎవరు ఇటువంటి చర్యలను సమర్థించరని పేర్కొన్నారు.ఎవరైనా సరే రైతు ఇష్టపడితేనే రైతు భూమి తీసుకోవాలి, అలాంటిది రైతు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టి, వారిని బెదిరించి, వాళ్ళ పొలంలో వారి అనుమతి లేకుండా రోడ్లు వేయించి ఇబ్బంది పెట్టటం భావ్యం కాదని తెలిపారు . చంద్రబాబు,లోకేష్ కనుసన్న లలో దాడులు జరుగుతున్నాయన్నారు. దాడులు కచ్చితంగా ప్రజాస్వామ్యంలో ఖండించదగ్గ విషయం. ప్రజాస్వామ్యము లో ఇటువంటి దాడులకు స్థానం లేదని పేర్కొన్నారు. ఎక్కడ అభివృద్ధి లేదు, ఇక్కడ దోచుకోవడం సింగపూర్ లో దాచుకోవడం, ఈ కార్యక్రమం తప్పితే వేరే కార్యక్రమం లేదన్నారు., పరిపాలన పూర్తిగా అడుగంటింది. రాష్ట్రంలో వరుసగా లాక్ అప్ డెత్ లు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఎక్కడ శాంతిభద్రతలు లేవని విమర్శించారు. వైసీపీ నాయకులపై దాడులు చేసే కార్యక్రమం, పోలీసులు అడ్డం పెట్టుకుని దాడులు చేస్తున్నారు. ఈ దాడి ఘటనకు ఎవరైతే బాధ్యులు ఉన్నారో వారిని తక్షణమే వారిని అరెస్ట్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేసారు.



## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

నరసరావుపేట టౌన్, జూన్ 27 ప్రభాతవార్త : ఎం ఏ ఎం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువతలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై చైతన్యం కల్పించడం, మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. ప్రసాదరావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా వేదా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెసర్, ప్రిన్సిపాల్డా. వై. రాజా జయరావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వ్యక్తులు శారీరక, మానసిక, సామాజికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులు దేశ భవిష్యత్తుకు బలమైన పునాదులని, అలాంటి యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డా. ఎస్. రాజిని, డా. కె. నాగలక్ష్మి, శ్రీ షాలెం విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల గురించి వివరించారు. డ్రగ్స్ వినియోగం విద్య, ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు, భవిష్యత్తు అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలియజేశారు.

## పట్టణంలో1400 గ్రాముల గంజాయి స్వాధీనం, ఇరువురు ఇంజనీరింగ్ విద్యార్థులు ,ముగ్గురు యువకులు అరెస్ట్.

నరసరావుపేట క్రైమ్ , జూన్ 27 ప్రభాతవార్త : మొదటి పట్టణ పోలీసులు పట్టణంలోని ప్రకాష్ నగర్ అంధుల ఉన్నత పాఠశాల వద్ద శనివారం మధ్యాహ్నం 1400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇరువురు బీటెక్ విద్యార్థులు, ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు మొదటి పట్టణ సిఐ ఫిరోజ్ తెలిపారు. మండల పరిధిలోని ఒక కళాశాలలో మూడో సంవత్సరం బీటెక్ చదువుతున్న మన్యం జిల్లా పార్వతీపురం కు చెందిన సింహాచలం అలియాస్ వినోద్ గంజాయిని తీసుకొచ్చి మండలంలోని మరో కళాశాలలో మూడో సంవత్సరం బీటెక్ చదువుతున్న కృష్ణా జిల్లాకు చెందిన సా ం ు నా ా ద: ు ు



విక్రయిస్తుండేవాడు. ఈ నేపథ్యంలో సింహాచలం కు ఇన్నలో గుంటూరుకు చెందిన జావేద్, రహంతుల్లా,అతావుల్లాలు పరిచయమయ్యారు. ఈ ముగ్గురు కూడా సింహాచలం వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి వినియోగిస్తున్నారు. గంజాయి కొనుగోలు కోసం సింహాచలం వద్దకు పై నలుగురు రాగా ముందస్తు సమాచారంతో పోలీసులు దాడి చేసి నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 1400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు సీఐ ఫిరోజ్ తెలిపారు.

## సర్ కార్యక్రమాన్నిపర్యవేక్షించిన డా.గోపిరెడ్డి

నరసరావుపేట టౌన్, జూన్ 27 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరసరావుపేట లోని పలు వార్డులో జరుగుతున్న సర్ కార్యక్రమం ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక ప్రజలతో కలిసి ఎన్యుమరేషన్ ఫారములు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నా రు. బిఎల్ఎలు 100 ఎన్యూమరేషన్ ఫారాలు ఓటర్లకు అందే విధంగా పనిచేయాలని సూచించారు. అదేవిధంగా ఎటువంటి తప్పులు దొర్లకుండా సక్రమంగా పూర్తి చేసి బిఎల్ఓ లకు అందజేయాలని ,సంబంధిత ఓటర్లకు సంబంధించిన ఫోటోలు, అవసరమైన సర్టిఫికెట్లను కూడా జతపరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ఒక భాగమైతే ఈఎన్యూమరేషన్ ఫారంలను పూర్తి చేసి సకాలంలో ఇవ్వటం ముఖ్యమని తెలిపా రు.,లేని పక్షంలో ఓట్లు కోల్పోవాల్సి వస్తుందని, బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండి పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారంలను ఓటర్ల వద్ద నుంచి పూర్తి చేయించి 100 బిఎల్ఓ లకు అందజేయాల్సి న బాధ్యత సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తోపాటు, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అచ్చి శివకోటి , మర్రిపూడి రాంబాబు ,ఆయా వార్డుల ప్రెసిడెంట్లు, వార్డుల బూత్ లెవెల్ ఏజెంట్లు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## తూములూరు శివాలయంలో కన్నుల పండుగగా

కొల్లిపర,జూన్ 27 ప్రభాతవార్త: మండల పరిధిలోని తూములూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీగంగా బాలాత్రిపుర సుందరీ సమేత శ్రీలక్ష్మణేశ్వరస్వామి పుష్కర కుంభాభిషేక మహోత్సవం శనివారం కన్నుల పండుగగా నిర్వహించారు.ఆలయ ప్రతిష్ట జరిగి 12 సంవత్సరాలు కావటంతో పండితులు శివశ్రీ పసుమర్తి జ్యోతినాధ్ కళ్యాణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో దంపతుల చేత మూల మంత్ర, వృషభ, షడృచ, శాంతి, దిశా హోమాలతో పాటు కలశాలకు ప్రత్యేక పూజలు చేయించారు.అనంతరం పండితులు శ్రీగంగా బాలాత్రిపుర సుందరీ సమేత శ్రీలక్ష్మణేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు.మహిళలు హారతులు ఇచ్చి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.పుష్కర కుంభాభిషేక మహోత్సవానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావటంతో తూములూరులో పండుగ వాతావరణం నెలకొంది.ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





## అంగన్వాడి సహాయకురాళ్లు నియామకానికి ధరఖాస్తులకు ఆహ్వానం

తెనాలి జూన్27(ప్రభాతవార్త): తెనాలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి సహాయకురాళ్లు నియామకం కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు తెనాలి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పి.విజయ గౌరీ తెలిపారు. అంగన్వాడి సహాయకురాళ్ల కోసం కొల్లిపర మండలంలోని శిరిపురం,అన్నవరం మరియు కొత్త బొమ్మువానిపాలెం గ్రామాల్లో ఒక్కొక్క పోస్టునకు దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. అలాగే తెనాలి పట్టణ పరిధిలో 31 వ వార్డు 38వ వార్డు 33 వ వార్డు లో ఒక ఖాళీ 14వ వార్డులో రెండు ఖాళీలు 28వ వార్డులో రెండు మరియు 32 వ వార్డులో ఒక్కొక్క అంగనవాడి సహాయకురాళ్ల ఖాళీలు ఉన్నట్లు వీటికి కూడా దరఖాస్తులు కోరుతున్నట్లు ఆమె తెలిపారు. అంగన్వాడి సహాయకురాలిగా అభ్యర్థులు ఏడవ తరగతి పాస్ అయి ఉండి 35 సంవత్సరాల వయసు కలిగి వివాహితురాలై ఉండటంతో పాటు స్థానికురాలై ఉండాలన్నారు. దరఖాస్తులు స్వీకరించటానికి జూన్ 29వ తేదీ నుండి జూలై 7వ తేదీ వరకు ప్రతిరోజు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని, మరిన్ని వివరాల కోసం కార్యాలయంలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

## జల్లవాగు పూడిక తీత పనులకు శంకుస్థాపన..

ప్రత్తిపాడు, జూన్ 27, ప్రభాతవార్త : ఇంటూరు ముట్లూరు కొల్లిమర్ల గ్రామాల మధ్యనున్న జల్లవాగు పూడిక తొలగింపు పనులకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు శనివారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ప్రారంభంలో గ్రామంలోని రైతుల ఆపద్బాంధవులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత



ఐదు సంవత్సరాల నుండి నియోజకవర్గంలోని వాగులు, కాలువల పూడుకతో నిండి, త్రాగు సాగునీటి సరఫరాకు అంతరాయం కలిగి రైతాంగం ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని వివరించారు. మండలంలోని ముట్లూరు కొల్లిమర్ల గ్రామాల మధ్య ఉన్న జెల్లవాగు పుడుకతో నిండిపోయి ఉన్న సందర్భంగా రైతాంగం తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రూ.11లక్షల నిధులతో పుడుక తీసే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. వాగులు, కాలువల్లో పేరుకుపోయిన పూడును తొలగించడంతో గ్రామాల్లోని ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందే అవకాశం ఉందని తెలియజేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అనేక వాగులు, కాలువలు పూడికతో నిండిపోయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. జల్లవాగు పూడిక తొలగింపు పనులు పూర్తయితే వర్షాకాలంలో నీటి ప్రవాహం సక్రమంగా జరిగి, వరద ముప్పు తగ్గడంతో పాటు వ్యవసాయ భూములకు తగిన నీటి వసతి కలుగుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు అవుతున్నాయని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం అవసరమైన ప్రతి చర్యను సీఎం చేపడుతున్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మర్రి సాంబశివరావు, స్థానిక ఎంపిటిసి సభ్యులు గోగినేని కళ్యాణ్ చక్రవర్తి, డిసి చైర్మన్, వైస్ చైర్మన్ నువ్వుల సునీల్ చౌదరి, కొత్తపల్లి తిరుపతిరావు, ప్రతిపాడు నియోజకవర్గ మీడియా సెల్ అధ్యక్షులు గింజుపల్లి వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు ఐనంపూడి అప్పయ్య చౌదరి, కాకుమాను సుబ్బారావు, చిగురుపాటి అశోక్, తోకల విజయ్ శంకర్, ప్రదీప్, వీరిశెట్టి జగన్మోహన్ రావు, కూటమి నాయకులు, రైతులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్,శిక్షణా తరగతుల కరపత్రం ఆవిష్కరణ:

తెనాలి జూన్27(ప్రభాతవార్త): జులై 1నుండి 4వరకు కర్నూల్ లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరగనున్న విద్యా, రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు పేర్కొన్నారు.ఈమేరకు పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో, కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే




విద్యా రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని, అలాగే ప్రభుత్వం ప్రకటించిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77 వల్ల పీజీ విద్యార్థుల చదువుకు ఆటంకంగా ఏర్పడుతుందని కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవన రద్దు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాశం వెంకటేష్, గందు శివ,యశ్వంత్,, రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వినియోగం, నివారణపై అవగాహన సదస్సు..

ప్రత్తిపాడు, జూన్ 27, ప్రభాతవార్త : మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన ద్వారానే వాటి వినియోగాన్ని నివారించవచ్చని ప్రత్తిపాడు ఎస్సై నరహరి పేర్కొన్నారు. యువతను డ్రగ్స్ మాయ నుండి కాపాడే లక్ష్యంతో స్థానిక బాలుర వసతి గృహంలో నో డ్రగ్స్, ఎవర్నెస్ కార్యక్రమాన్ని శనివారం శ్రీన్విర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై నరహరి హాజరై మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాల జోలికి పోకుండా చూడవలసిన గురుతర బాధ్యత మనందరిపై ఉందన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, అవగాహన ద్వారానే మాదక ద్రవ్యాల వినియోగాన్ని నివారించగలమని సమాజంలో అన్నివర్గాల ప్రజలు ముఖ్యంగా యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని తెలియజేశారు. మాదక ద్రవ్యాల రహిత మండలంగా ప్రత్తిపాడును మార్చడానికి అందరి భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. విద్యార్థి దశ జీవితాన్ని తీర్చిదిద్దే అత్యంత కీలకమైన సమయమని ఈ దశలో మాదకద్రవ్యాలకు బానిస కాకుండా తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు వాహనాలు, బస్సులు, రైళ్ల ద్వారా రవాణా జరగకుండా నియంత్రిస్తున్నామని పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామని తెలియజేశారు. చెడు స్నేహాల వల్ల పిల్లలు దొంగతనాలు మత్తు పదార్థాలకు అలవాటు పడతారని, పిల్లల ప్రవర్తన పై తల్లిదండ్రులు ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమం ద్వారా యువతలో చైతన్యం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం డ్రగ్స్ వద్దు చదివే ముద్దు, జీవితాంతం డ్రగ్స్ కు దూరంగా ఉంటాం అని ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ గురించి అనుమానం ఉన్నా లేదా ఎవరైనా బాధితులు ఉన్నా 1444 కౌన్సెలింగ్ హెల్ప్‌లైన్‌కి కాల్ చేయండి. ఫోన్ చేసిన వారిపేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, సంక్షేమ అధికారి, విద్యార్థులు పాల్గొన్నారు.



## పోలియో చుక్కలు వేద్దాం..పోలియో మహమ్మారిని తరిమేద్దాం

కొల్లిపర,జూన్ 27 ప్రభాతవార్త: చిన్నారులకు పోలియో చుక్కలు వేద్దాం..పోలియో మహమ్మారిని తరిమేద్దామని మండల వైద్యాదికారి నేహ పేర్కొన్నారు.శనివారం మండలంలోని మున్నంగిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో వైద్యాధికారులు,సిబ్బంది పోలియో మహమ్మారిని తరిమి కొట్టాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నేహ మాట్లాడుతూ ఆదివారం పోలియో చుక్కలు వేయటానికి మండలంలో 26 కేంద్రాలు,104 మందిని ఏర్పాటు చేసామని చెబుతూ ఈ కార్యక్రమం ద్వారా ఆదివారం 2 వేల 340 మంది చిన్నారులకు పోలియో చ్కులు వేయాల్సి ఉందన్నారు.ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలియజేసారు.నూటికి నూరు శాతం పోలియో చుక్కలు వేయాల్సిన బాధ్యత ఆరోగ్య సిబ్బందిపై ఉందని చెబుతూ పోలియో చుక్కలు వేయించటంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.




## జనగణన పక్కాగా నమోదు చేయండి...నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయండి

కొల్లిపర,జూన్ 27 ప్రభాతవార్త: జనగణన వివరాలను పక్కాగా నమోదు చేసి...నిర్ణీత వ్యవధిలో నూటికి నూరు శాతం పూర్తి చేయాలని తహశీల్దార్ గుమ్మడి సిద్దార్ధ ఎన్యుమరేటర్లు..యానిమేటర్లను ఆదేశించారు.శనివారం మండల కేంద్రం కొల్లిపర జీవీఆర్ కళ్యాణ మండపంలో మండలంలోని ఎన్యుమరేటర్లు..యానిమేటర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఏఎస్ఓ మనోహర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహశీల్ధార్ మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలు..విద్య..ఉపాధి..నివాస పరిస్థితులు తదితర అంశాలను సమగ్రంగా నమోదుచేయాలన్నారు. ఎన్యుమ రేటర్లు..యానిమేటర్లకు జనగణన చేసేటప్పుడు ప్రజలు సహకరించాలన్నారు.జనగణనపై ప్రజలకు అవగాహన కలిగిస్తూ సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సిద్దార్ధ చెప్పారు.సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ భార్గవ్,ఏపిఎం రమాదేవి,ఏపిఓ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## రైతు పక్షపాతి వడ్రాణం హరిబాబు నాయుడు

ప్రత్తిపాడు, జూన్ 27, ప్రభాతవార్త : జిల్లా మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు వడ్రాణం హరిబాబు నాయుడు రైతు పక్షపాతి అని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్య పేర్కొన్నారు. బ్రాడిపేటలోని షిరిడి సాయి ధీనజన సేవా సదన్ అంధులు మరియు వికలాంగుల పాఠశాల విద్యార్థుల సమక్షంలో తన పుట్టినరోజు కేక్ ను కటింగ్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఛైర్మన్ వడ్రాణం హరిబాబు నాయుడు అన్నారు. ఈ సందర్భంగా హరిబాబు గారికి మాట్లాడుతూ..పిల్లలు బాగా కష్టపడి చదువుకోవాలని తద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. మంచి మార్కులు సాధించిన వారు ఉన్నత ఉద్యోగాలు పొందుతారని వివరించారు. నేను డి.సి.యం.యస్.ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన నాటికి రూ.70 కోట్లు ఉంటే ఆతర్వాత రూ.100 కోట్లు స్థాయికి సంస్థను తీసుకువచ్చానని పేర్కొన్నారు. జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్య మాట్లాడుతూ..మార్కెటింగ్ సొసైటి ఛైర్మన్ గా వడ్రాణం హరిబాబు నాయుడు సంవత్సర కాలంలో రైతులకు మెరుగైన సేవలు అందించారని, ఎక్కడ యూరియా కొరుతూ లేకుండా కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మరియు జిల్లా శాసనసభ్యుల సహకారంతో పొగాకు పంటకు గిట్టుబాటు ధరలు కల్పించి, సకాలంలో పంటలను రైతుల వద్దనుంచి ప్రభుత్వం కొనుగోలు చేసే కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలియజేశారు. భవిష్యత్తులో బ్రాంచ్ స్థాయిని పెంచి పార్టీ పెద్దల మన్ననలు పొందాలని కోరారు. ఈసందర్భంగా హరిబాబు కు ముట్లూరు గ్రామానికి చెందిన జనసేన పార్టి మండల కార్యదర్శి గంగిశెట్టి వెంకట్, మాజీ సర్పంచ్ వీరిశెట్టి జగన్మోహన్రావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు పత్తి పాపారావు, ప్రతివాద గంగాధరరావు, వీరమహిళా నాయకురాలు రామిశెట్టి ధరణి నాయుడు, తదితరులు పాల్గొని హరిబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు



## తుంగభద్ర వారియర్స్ పై సింహాద్రి వైజాగ్ లయన్స్ విజయం

మంగళగిరి, జూన్ 27, ప్రభాతవార్త ఏపీఎల్ 2026 సీజన్ 5 లో భాగంగా మంగళగిరి వేదికగా నాలుగవ రోజు జరిగిన తొలి మ్యాచ్లో సింహాద్రి వైజాగ్ లయన్స్, తుంగభద్ర వారియర్ జట్లు తలపడ్డాయి మొదటగా టాస్ గెలిచిన తుంగభద్ర వారియర్స్ మొదటిగా ఫీల్డింగ్ ఎంచుకుంది మొదట బ్యాటింగ్కు దిగిన సింహాద్రి వైజాగ్ లయన్స్ జట్టు ఓపెనర్ హిమకర్ బౌండరీలతో మంచి స్టార్ట్ ను అందించాడు 30 బంతుల్లో 52 పరుగులు 5ఫోర్లు 4సిక్సులు తో పవర్ఫుల్ స్టార్ట్ ను అందించిన మిగతా బ్యాటర్లు ఎవరు పెద్దగా రాణించలేదు దీనితో 20 ఓవర్ల లో 161 పరుగులకు వైజాగ్ జట్టు ఆల్ అవుట్ అయ్యింది. తుంగభద్ర బౌలర్ల లో బ్రహ్మ తేజ 3 వికెట్స్ మరియు మిగిలిన బౌలర్లు తలో వికెట్ పడగొట్టారు.అనంతరం స్వల్ప లక్ష్యంతోనే బరిలోకి దిగిన తుంగభద్ర జట్టు ఆదిలోనే వరుసగా వికెట్లు కోల్పోయింది లోయర్ ఆర్డర్ బ్యాటర్స్ జట్టును ఆదుకోవడంతో లక్ష్యం చెరువు వరకు వెళ్లినా గెలుపు సాధ్యపడలేదు. తుంగభద్ర బ్యాటర్లలో గుత్తా రోహిత్ 39 బంతుల్లో 60 పరుగులు 4 ఫోర్లు 4 సిక్సర్లతో మరియు సౌరబ్ కుమార్ 40 బంతుల్లో 34 పరుగులు 4 ఫోర్లతో పోరాడిన టీంకు విజయం దక్కలేదు దీంతో 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 140 పరుగులు మాత్రమే తుంగభద్ర జట్టు చేయగలిగింది దీనితో సింహాద్రి వైజాగ్ లైన్స్ జట్టు 21 పరుగుల తేడాతో విజయం సాధించింది వైజాగ్ బౌలర్లలో కామిల్ 3 వికెట్లు పడగొట్టగా ప్రమోద్ కుమార్ 2 వికెట్లు పడగొట్టాడు..




## ఎన్యూమరేషన్ ఫారాలను నూరుశాతం పంపిణీని వెంటనే పూర్తిచేయాలి

ప్రత్తిపాడు, జూన్ 27, ప్రభాతవార్త : ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)2026 కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలను నూరుశాతం పంపిణీని వెంటనే పూర్తిచేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. వట్టిచెరుకూరు మండలంలోని మేజర్ పంచాయతీ ముట్లూరు గ్రామంలో శనివారం బిఎల్ఓలు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని పరిశీలించి, తనే స్వయంగా ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇప్పటివరకు 94శాతం ఎన్యూమరేషన్ ఫారంలు పంపిణి చేయడం జరిగిందన్నారు. వీటిలో 20శాతం ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్ చేయడం జరిగిందని వివరించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ జూలై14వ తేదీ వరకు కొనసాగుతుందని, ఈనెల15వ తేదీ నుండి ప్రతి బూత్ లెవెల్ అధికారి తమ పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రతిఇంటిని సందర్శించి గణన ఫారంను ఓటర్లకు అందజేసి, వారు పూర్తిచేసిన ఫారాలను త్వరితగతిన డిజిటైజేషన్ చేయాలన్నారు. అర్హత కలిగిన ప్రతీ పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం, అదేసమయంలో అనర్హులైన వ్యక్తుల పేర్లు ఓటరు జాబితాలో చేరకుండా ఉండడం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ద్వారా ఓటర్ల జాబితాలో పేర్లను సరిచేయడం, డూప్లికేట్ పేర్లను తొలగించడం, కొత్తగా అర్హత కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేయడం జరగాలని తెలియజేశారు. పార్టీలకతీతంగా బిఎల్ఓలు విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ 2026 కార్యక్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఓటర్ల జాబితా పరిపూర్ణత కోసం జరుగుతున్న ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిఒక్కరి ఓటు విలువైనదేనని వివరించారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, బిఎల్ఓలు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ ఉపాధ్యక్షులు గా చక్కా కళ్యాణ్ నియామకం

మంగళగిరి, జూన్ 27, ప్రభాతవార్త : జాతీయ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అండ్ యాంటీ క్రైం బ్యూరో ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షులు గా మంగళగిరి పట్టణానికి చెందిన చక్కా కళ్యాణ్ నియమితులయ్యారు.సంస్థ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు డాక్టర్ కేవస్ జ్యోతీ శ్వర్ రెడ్డి ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. చక్కా కళ్యాణ్ గత 17 సంవత్సరాలుగా మీడియాలో సేవలందిస్తున్నారు. ప్రముఖ చానెళ్లలో పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఓ ప్రముఖ దిన పత్రికలో పాత్రికేయునిగా విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయనకు పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు, మంగళగిరి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు శనివారం శుభాకాంక్షలు తెలిపారు.



## అర్హులైన ఓటర్ల కోసమే ఎస్ఐఆర్ :ఎంఎల్సి ఆలపాటి

తెనాలి జూన్27(ప్రభాతవార్త): అర్హులైన ఓటర్ల కోసమే ఎస్ఐఆర్ కార్యక్రమమని, ప్రజాస్వామ్యంలో ప్రతీ ఓటు కీలకమేనని,ఓటర్ వెరిఫికేషన్ ద్వారా అర్హులు అయిన ఓటర్లను గుర్తించి అనర్హులను తొలగించటం ముఖ్య ఉద్దేశమని శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.శనివారం సాయంత్రం పట్టణంలోని 5,6 వార్డుల్లో సమగ్ర ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని పరిశీలించి, ఇంటింటికి వెళ్లి ఓటర్లతో ముఖాముఖి మాట్లాడారు.ఈ సందర్భంగా ఓటర్ వెరిఫికేషన్ ద్వారా అనర్హుల ఓట్లు తొలగించడం,అర్హులకు అలాగే కొత్త ఓటర్లను చేర్పించడం లాంటి కార్యక్రమాల్లో బిఎల్ఎ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బిఎల్ఓ తో పాటుగా ఇంటింటి సర్వే కి వెళ్లి ఓటరు యొక్క వివరాలు సేకరించి సమగ్ర ఓటర్ జాబితాలో సహాయపడాలని బిఎల్ఎ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.డి ఖుద్దూస్,ప్రధాన కార్యదర్శి వసంతం అశోక్, పార్టీ సీనియర్ నాయకులు,జాస్తి బుజ్జి, నసీం, మాదల కోటేశ్వరరావు, గానుగుల వరం,,వేమూరి శేషగిరిరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యపనులు పర్యవేక్షణలో మున్సిపల్ కమీషనర్

తెనాలి మున్సిపాలిటీ జూన్27(ప్రభాతవార్త): మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు శనివారం పట్టణ శివారు ప్రాన్త జె ఎమ్ జె కళాశాల, సుల్తానాబాద్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రధాన మురుగునీటి కాలువలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కల్వర్టులో, తూముల వద్ద చెత్త ఉండడాన్ని గమనించి వెంటనే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని కాలువలలో చెత్త ఇతర వ్యర్థాలు లేకుండా చూడాలని,నీటి పారుదలకు ఆటంకం లేకుండా చూడాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని చెత్త సేకరణ, చెత్త తరలింపు వంటివి సక్రమంగా జరిగే విధంగా చూడాలని సూచించారు.కమీషనర్ వెంట శానిటరీ సిబ్బంది,పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



## అమరేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన

అమరావతి, జూన్27(ప్రభాతవార్త): పంచారామ క్షేత్రమైన శ్రీ అమరేశ్వర స్వామి వారికి సొంత వైభవంగా శనివారం లక్ష బిల్వార్చన పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోత్స వాలతో స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ సహాయ కమిషనర్ కే రేఖ విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## అమరావతిలో పర్యటనకు వెళ్లిన వైసీపీ లీడర్లు! కోడిగుడ్లతో దాడి చేసిన రాజధాని రైతులు!

అమరావతి,జూన్27(ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మరోసారి ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఆ ప్రాంతంలో పర్యటించేందుకు యత్నించిన వైసీపీ నేతలను రాజధాని రైతులు అడ్డుకున్నారు.. తమను అన్యాయం చేసి ఇప్పుడు పర్యటనకు ఎందుకు వస్తున్నారని నిలదీశారు. అడుగు ముందుకు వేస్తే దాడులు చేస్తామని హెచ్చరించారు. వారిపై కోడిగుడ్లతో దాడులు చేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు పోలీసులు, ప్రత్యేక బలగాలు యత్నించాయి.అమరావతిలో ప్రభుత్వం అక్రమాలు చేస్తోందని బలవంతంగా భూములు లాక్కొంటోందని వైసీపీ చాలా కాలంగా ఆరోపిస్తోంది. రాజధాని పేరుతో కోట్ల రూపాయలు అప్పులు చేస్తోందని వాదిస్తోంది. కానీ అక్కడ ప్రజల, రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శిస్తోంది. ఇప్పటికే కొందరు రైతులు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌తో సమావేశమయ్యారు. వారి బాధలను చెప్పుకొన్నారు. వారి సమస్యలు విన్న జగన్ ప్రత్యేక కమిటీ వేస్తున్నట్టు వెల్లడించారు. వెంటనే పది మందితో సీఆర్డీఏ రైతు పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీ నేడు పెనుమాక గ్రామంలో పర్యటించింది. దీన్ని రాజధాని రైతులు వ్యతిరేకిస్తున్నారు..వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అమరావతిని చంపేసే ప్రయత్నం చేశారని రైతులు వాపోతున్నారు. మూడు రాజధానుల పేరుతో నాటకాలు ఆడారని మండిపడుతున్నారు. తమపై అక్రమ కేసులు పెట్టారని, ఆడవాళ్లను హింసించారని గుర్తు చేస్తున్నారు. ప్రశ్నించిన తమపై బూతులతో నేతలు రెచ్చిపోయారని చెబుతున్నారు. అలాంటి వ్యక్తులు ఇప్పుడు తమకు సమస్యలు ఉన్నాయనే వంకతో రాజధానిలో పర్యటించడం సరికాదని అంటున్నారు. అందుకే వైసీపీ నేతలు అడ్డుకుంటున్నామని రాజధాని రైతులు తెలిపారు..వైసీపీ నేతలు పేర్ని నాని, అంబటి రాంబాబు, లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్, ఎం. అరుణ్‌కుమార్, దొంతిరెడ్డి వేమారెడ్డి, వి.డైమండ్ బాబు, మనోహర్ రెడ్డి., సుదర్శన్ రాజధాని రైతులతో సమావేశమయ్యేందుకు యత్నించారు. వారిని రైతులు అడ్డుకున్నారు. వారికి వ్యతిరేకంగా మహిళలు సైతం రోడ్లపైకి వచ్చారు. మరోసారి అమరావతికి వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు వెళ్తున్న వాహనాలను అడ్డుకున్నారు. వారిని ముందుకు వెళ్లనీయకుండా రోడ్డుపై బైఠాయించారు.పోలీసులు జోక్యం చేసుకున్నా రైతులు వినిపించుకోలేదు. వైసీపీ నేతలు రాజధానిలో అడుగు పెట్టడానికి లేదని భీష్మించారు. ప్రత్యేక బలగాలు వచ్చిన వారిని అక్కడి నుంచి పంపే ప్రయత్నం చేశారు. భారీ సంఖ్యలో రైతులు రావడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలోనే కొందరు రైతులు తమ వెంట తెచ్చుకున్న కోడిగుడ్లతో వైసీపీ నేతల కార్లపై దాడి చేశారు. పరిస్థితి చేయి దాటిపోతుందని గ్రహించిన పోలీసులు వైసీపీ నేతలను అక్కడి నుంచి పంపేశారు.



## పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం: మున్సిపల్ కమిషనర్

తెనాలి మున్సిపాలిటీ జూన్27(ప్రభాతవార్త): ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ సాధనలో అందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు కోరారు. ఆదివారం జరగనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం పురపాలక సంఘ ఆధ్వర్యంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు జండా ఊపి




ర్యాలీని ప్రారంభించారు. పురపాలక సంఘ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ గాంధీ చౌక్ వరకు కొనసాగింది. మలేరియా విభాగ సబ్ యూనిట్ ఆఫీసర్లు అందెబాలచంద్రమోళి , శ్రీకంత ఉమాకాంత్, మలేరియా సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు ఆశా వర్కర్లు నగర దీపికలు ఆరోగ్య సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొని నిండు జీవితానికి రెండు చుక్కలు, పోలియో మహమ్మారిని తరిమికొడదాం అంటూ నినాదాలు చేస్తూ గాంధీచౌక్ సెంటర్లో మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు మాట్లాడుతూ భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గతంలో చాలామంది చిన్నారులు పోలియో భారిన పడి ఇబ్బందులు పడేవారని నేడు దానిని అధిగ మించి పోలియో వ్యాధిని దాదాపుగా నిర్మూలించడం జరిగిందని అన్నారు. మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి కుటుంబంలో ఉన్న ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పట్టణ పరిధిలో 58 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు రైల్వే స్టేషన్ బస్టాండ్ వంటి జన సమర్థత గల ప్రాంతాలలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి పోలియో మహమ్మారిని తరిమికొట్టాలని కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, అనుపమ ,తిరుమల శెట్టి ప్రసాద్, గుమ్మడి ప్రసాద్ మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు అందె బాలచంద్రమోళి, శ్రీకంత ఉమాకాంత్, హెచ్ వి విజయ కుమారి, మలేరియా విభాగ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బంది మున్సిపల్ సిబ్బంది నగర దీపికలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనాని పవన్ కళ్యాణ్ ను సత్కరించిన చిల్లపల్లి

మంగళగిరి, జూన్ 27, ప్రభాతవార్త: మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ హాలులో శనివారం ఉదయం 25 పార్లమెంట్ జనసేన నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ పరిశీలకులు, సభ్యులతో ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో హిందూపురం పార్లమెంట్ జనసేన పార్టీ సమాచార సేకరణ కమిటీ పరిశీలకులు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పార్టీ మంగళగిరి నియోజకవర్గం ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ను చిల్లపల్లి శ్రీనివాసరావు సత్కరించారు.




## నేడు మంగళగిరిలో కృత్రిమ అవయవాల ఎంపిక గుర్తింపు శిబిరం

మంగళగిరి, జూన్ 27, ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈనెల 28వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు కృత్రిమ అవయవాలు, వైకల్య సహాయ పరికరాల ప్రత్యేక గుర్తింపు శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ టి. సుగుణమ్మ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆమె ప్రకటన విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్




ఇండియా (ఎఎల్ఐ ఎంసీఓ) సంస్థ సహకారంతో అసిస్టెన్స్ టు డిజేబుల్ పర్సన్స్ (ఏడీఐపీ) పథకం ద్వారా గుంటూరు జిల్లా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అర్హత, అవసరం కలిగిన మోకాలి పైభాగం వరకు అవయవాలు కోల్పోయిన ఆర్థోపెడిక్ వికలాంగులకు ఆర్టిఫిషియల్ లింబ్స్ (కృత్రిమ అవయవాలు) కాలిఫర్స్ ( వైకల్య సహాయ పరికరాలు) అందజేసేందుకు లబ్ధిదారుల ఎంపిక కొరకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక గుర్తింపు శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మోకాలి పైభాగం వరకు అవయవాలు కోల్పోయిన ఆర్థోపెడిక్ వికలాంగులు తమ సదరం వైద్య ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రము/ ఆధార్ కార్డు, యూడీఐడీ కార్డు , రెండు పాస్ పోర్ట్ ఫోటోలు, ఫోన్ నెంబర్ తో ఈ ప్రత్యేక శిబిరానికి హాజరుకావాలని ఎంపీడీవో సుగుణమ్మ కోరారు.

## పోలియో చుక్కల ర్యాలీ ని ప్రారంభించిన తహసీల్దార్



పెదకూరపాడు, జూన్ 27, ప్రభాతవార్త: 0.05 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తహసిల్దార్ కుంభ శ్రీనివాసరావు తెలిపారు. 75 తాళ్లూరు పిహెచ్సి పరిధిలో అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఆటో ర్యాలీని ఆయన ప్రారంభించారు. 3932 మంది5 సంవత్సరాలలోపు చిన్నారులు మండల పరిధిలో ఉన్నారని వారికి తప్పకుండా 2చుక్కలు పోలియో మందు వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దిలీప్ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు 129వ జయంతి


క్రోసూరు( జూన్ 26 ప్రభాతవార్త ) పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు గ్రామంలో అల్లూరి సీతారామరాజు 129 వ జయంతి సందర్భంగా జూలై నెల 3, 4 తేదీల్లో



రాష్ట్రస్థాయిలో జరిగే క్రోసూరు లోని అచ్చంపేట వెళ్ళే రోడ్డు పక్కన ఉన్న స్విమ్స్ స్కూల్ లో ప్రసంగ పోటీలకు ముఖ్య అతిథులుగా కేంద్ర ఉక్కు గనుల మరియు భారీ పరిశ్రమల సహాయ శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మరియు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి అయిన రఘురామకృష్ణం రాజు ఆహ్వానించడానికి వెళ్లిన పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కడిమెళ్ళ నరసరాజు, కృష్ణాజిల్లా భారతీయ జనతా పార్టీ వైఎస్ ప్రెసిడెంట్ పాలన అశోక్ కుమార్ విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార ప్రముఖ యం.హనుమంతరావు కలవటం జరిగిందని వారు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## పోలియో ఆదివారం జయప్రదం కోరుతూ ప్రదర్శన

క్రోసూరు( జూన్ 26 ప్రభాతవార్త ): పోలియో ఆదివారం కార్యక్రమం జయప్రదం కోరుతూ శనివారం పల్నాడు జిల్లా క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు అంటూ నినాదాలు ఇచ్చారు. క్రోసూరు మండల వ్యాప్తంగా 21 పోలియో బూత్ లను ఏర్పాటు చేస్తున్నట్లు వైద్య అధికారులు రవికుమార్ అనిల్ కుమార్ లు




తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్, సూపర్వైజర్ శివుడు, స్టాఫ్ నర్స్ రాజ్యలక్ష్మి, ఫార్మసిస్ట్ ఫాతిమా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

---

## పల్స్ పోలియో విజయవంతం చేయండి

పెదనందిపాడు జూన్ 27 (ప్రభాతవార్త) పెదనందిపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని అన్ని గ్రామాల్లో శనివారం పల్స్ పోలియో కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు. తొలుత పెదనందిపాడు మండల ఆరోగ్య కేంన్ద్ర వద్ద మండల వైద్యాధికారి డాక్టర్ ఎస్ నందకుమార్ కుమార్ ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో అశోక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి హెచ్ ఓ ఎస్ ఆర్ ప్రసాద స్వామి. అశోక పాఠశాల డైరెక్టర్ రోటరీ క్లబ్ మీడియో కోఆర్డినేటర్ పోపూరి లక్ష్మీనారాయణ. హెచ్ ఈ షేక్ సుజ లు మాట్లాడుతూ పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఎస్. ఈ చెన్నయ్య. ఏఎన్ఎం భాగ్యలక్ష్మి. ఏ ఏ ఎమ్ లు ఆరోగ్య సిబ్బంది.ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## స్వచ్ఛమైన ఓటర్ లిస్ట్ తయారీయే లక్ష్యం

పెదకూరపాడు,జూన్27(ప్రభాతవార్త): బి ఎల్ ఓ లు ఇంటింటికి చేరుకుని ఎనిమరేషన్ పత్రాలను పంపిణీ చేస్తున్నారు. స్వచ్ఛమైన ఓటర్ లిస్టు తయారీ లక్ష్యంగా ఎన్నికల కమిషనర్ ముందుకు వెళుతుందని తహసిల్దార్ కుంభ శ్రీనివాసరావు అన్నారు. సార్ ప్రోగ్రాం లో భాగంగా బిఎల్ఓ లు జిల్లా టిడిపి మాజీ కార్యదర్శి అతిమల రమేష్ నివాసానికి చేరుకుని ఎనిమరేషన్ పత్రాలను అందించారు. ప్రతి విషయాన్ని క్లుప్తంగా అడిగి పారాన్ని బిఎల్ఓ శ్రీనివాసరెడ్డి పూరించారు. రమేష్ మాట్లాడుతూ గ్రామాల వారీగా బిఎల్వోలు ఇంటింటికి పర్యటించి స్వచ్ఛమైన ఓటర్ జాబితాను రూపొందించేందుకు కృషి చేస్తున్నారని అందుకు ప్రతి ఒక్క ఓటరు సహకరించి వివరాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కరీముల్లా తదితరులు పాల్గొన్నారు



## నారాయణ అష్టాక్షరీ దివ్యక్షేత్ర ఏర్పాటుకు సహకరించండి

తెనాలి జూన్27(ప్రభాతవార్త): శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో తెనాలిలో చేపట్టిన నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం కు సేకరిస్తున్న భూదాన విరాళం లో భక్తులందరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు పేర్కొన్నారు.శనివారం స్థానిక బాలాజీరావు పేట లోని ప్రియ థియేటర్ ఎదురు గల కోట బదరీ నాథ్ గుప్తా స్థల ప్రాంగణం నందు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం నిర్వహించారు. తొలుత శ్రీ వెంకటేశ్వర స్వామికి, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి సంకీర్తన బృందం అధ్యక్షురాలు మూర్తి అనురాధ నేతృత్వంలో సభ్యులు ,భక్తులు సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ గావించారు. ఈ సందర్భంగా వైఖానస పండితులు వేదాంత నాగ మారుతి మాట్లాడుతూ,కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీనివాసునికి తెనాలిలో నిర్మించదలచిన ఆలయానికి భక్తులు తమ శక్తానుసారం సహకారం అందించి తోడ్పడాలన్నారు. తన కుమార్తె శ్రీ మేధ పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన సంతోషంలో శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్టుకు ఒక అడుగు భూదాన విరాళం అందజేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ట్రస్ట్ నిర్వాహకులు ఆర్వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ, శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో జూన్ 13నుండి ఎనిమిది శనివారములు, వారానికి 8 సార్లు చొప్పున శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం కు ట్రస్ట్ సేకరిస్తున్న భూదాన విరాళం లో విద్యార్థులు ,యువత పాల్గొని భూదాన విరాళం అందజేయడం అభినంద నీయమన్నారు. దివ్య క్షేత్రం భూదాన విరాళంలో భక్తులందరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. భూదాన విరాళంలో భాగంగా ఫస్టు తొలివిడతగా 108 మంది భక్తులకు భూదాన పరకామణి కైంకర్య సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. సేవలో పాల్గొనదలచిన భక్తులు ముందుగా పేరు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.ట్రస్ట్ చేపట్టే ఆధ్యాత్మిక సేవలలో సంకీర్తన బృంద సభ్యులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు. విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం లో భాగంగా వైఖానస పండితులు వేదాంతం నాగ మారుతి దంపతులకు ట్రస్టు సభ్యులు స్వామి వారు వస్త్రాన్ని, జ్ఞాపికను అందజేశారు. సంకీర్తన బృందం అధ్యక్షురాలు మూర్తి అనురాధ మాట్లాడుతూ, కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామికి తెనాలిలో ట్రస్టు నిర్మించే ఆలయం కు సేకరిస్తున్న భూదాన విరాళంలో ప్రతి ఒక్కరు భూదాన విరాళం అందజేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పారాయణలో పాల్గొన్న మహిళలకు సంకీర్తన బృందం నారాయణాద్రి గ్రూప్ సభ్యులు పసుపు, కుంకుమను అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మూర్తి వెంకటేశ్వరావు, మదుపల్లి చంద్రశేఖర్ ,గుడివాడ బాలకృష్ణ, జంజం రామారావు, ట్రస్ట్ సభ్యులు రొంపిచర్ల సురేష్,మాజేటి వెంకటేష్, అంబటి శ్రీనివాసరావు,కోట రవిశంకర్, బచ్చు లీలా ప్రసాదరావు,సంకీర్తన బృందం సభ్యులు పాల్గొన్నారు.



## వేమూరు నియోజకవర్గ ఎంఆర్పిఎస్ అధ్యక్షులుగా జగ్గారావు నియామకం:

తెనాలి జూన్27(ప్రభాతవార్త): వేమూరు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా పెదపూడి జగ్గారావు నియమితులైనారు.ఈ మేరకు శనివారం పట్టణం లోని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కిన్నెర నాగరాజు ప్రకటించారు. ఈ సందర్భంగా కిన్నెర నాగరాజు మాట్లాడుతూ, వేమూరు నియోజకవర్గంలో బడుగు, బలహీనుల కోసం జగ్గారావు తమ వంతు కృషి చేయాలని సూచించారు.ఎన్నికైన జగ్గారావు మాట్లాడుతూ, ఉసురుపాటి బ్రహ్మన్న నాయకత్వంలో మాదిగ జాతి కోసం అధినాయకత్వం ఏ పిలుపు నిచ్చిన కట్టుబడి ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు చిలువూరి నాగరాజు మాదిగ,తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు పిడపర్తి గోపాలకృష్ణ,బీసీ నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పరస్పరం రాళ్లు రువ్వుకున్న రాజధాని రైతులు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు

అమరావతి,జూన్27(ప్రభాతవార్త): వైఎస్సార్సీపీ నేతల అమరావతి పర్యటనలో ఉద్రిక్తత చెలరేగింది. ఉండవల్లిలో రాజధాని రైతులు వైఎస్సార్సీపీ నేతలను అడ్డుకున్నారు. రైతులను తోసుకుంటూ ముందుకెళ్లేందుకు వైఎస్సార్సీపీ నేతలు ప్రయత్నించారు. ఈ మేరకు రాజధాని రైతులు, వైఎస్సార్సీపీ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. వైఎస్సార్సీపీ నేతలు గో బ్యాక్ అంటూ పెనుమాక, కృష్ణాయపాలెంలో రైతుల ర్యాలీ చేపట్టారు. రాజధాని రైతులు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. వైఎస్సార్సీపీ నేతలను వెనక్కి తరిమికొట్టారు. ఈ పరస్పర దాడులలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కు గాయాలయ్యాయి. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. తుళ్లూరు డీఎస్పీ సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి అదుపులోకి తెచ్చారు.



## సిపిఎం సానుభూతిపరులు, రిటైర్డ్ సర్వేయర్ దొప్పలపాడు సుబ్బారావు మృతి

పెదనందిపాడు జూన్ 27 (ప్రభాతవార్త) పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు సోదరుడు సిపిఎం సానుభూతిపరులు, రిటైర్డ్ తాలూకా సర్వేయర్, పాలపర్రు గ్రామ వాస్తవ్యులు దొప్పలపూడి సుబ్బారావు(84) శుక్రవారం సాయంత్రం అనారోగ్య కారణాలతో మరణించారు. వారికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సుబ్బారావు వారి సర్వీస్ లో పెదనందిపాడు, కాకుమాను, చిలకలూరిపేట, యడ్లపాడు, నాదెండ్ల, గుంటూరు తదితరచోట్ల పనిచేసి, రైతుల సర్వే సమస్యలపై వేగంగా స్పందించి మంచి పేరు తెచ్చుకున్నారు. సిపిఎం పార్టీ మరియు రైతు సంఘం కార్యక్రమాలో ఉత్సాహంగా పాల్గొని, వారికి తన వంతు సహాయ సహకారాలు అందించేవారు. సుబ్బారావు అంత్యక్రియలు వారి స్వగ్రామం పాలపర్రులో శనివారం ముగిశాయి. వీరి భౌతిక కాయాన్ని సిపిఎం మండల సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, నాయకులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర లు సందర్శించి, ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## చిన్నారుల సమస్యలపై అవగాహన కార్యక్రమం



పెదనందిపాడు జూన్ 27 (ప్రభాతవార్త) పెదనందిపాడు మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో గల అంగన్వాడీ కేంద్రం లో బాలల సమస్యల పై జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ ఎండి జరీనా అధ్యక్షతన నిర్వహించినారు, ఈ కార్యక్రమంలో జిల్లా పరిరక్షణ విభాగం నుండి విచ్చేసిన కే భార్గవి మాట్లాడుతూ చిన్న పిల్లలు ఎదుర్కొనే సమస్యలు గురించి, పిల్లల ఆత్మహత్య లు చేసుకోవడం వల్ల జరిగే నష్టాలు వాటి నివారణ చర్యలు గురించి అంగన్వాడీ కార్యకర్తలకు తల్లులకు తెలియచేశారు. మరియు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, మరియు చిన్న పిల్లల హక్కులు,బాల్యవివాహాలు చేయటం వల్ల జరిగే అనర్థాలు, మరియు పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు ,ఈ సమావేశం లో అంగన్వాడి టీచర్స్ ధనలక్ష్మి. అమరేశ్వరి. కార్యకర్తలు. చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

28-6Pg5exHMNWJQERVS_28-6Pg5exHMNWJQERVS.qxd 27/Jun/26 11:28 PM Page 1



# ఏనుగుల దాడిలో రైతు దుర్మరణం బాధాకరం: డి.సిఎం పవన్

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా, పాకాల మండలం, పల్ల గుట్టపల్లి గ్రామానికి చెందిన రైతు బి.తిమ్మారెడ్డి (65) ఏనుగుల దాడిలో దుర్మరణం పాలైన విషయం తెలుసుకొని పవన్ కళ్యాణ్ చింతించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అటవీశాఖ అధికారుల నుంచి తెలుసుకున్నారు. ఏనుగుల సంచారం, వాటి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమీప గ్రామ ప్రజలకు సమాచారాన్ని అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. తిమ్మారెడ్డి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అటవీశాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం ఆ కుటుంబాన్ని పరామర్శించి తక్షణం పరిహారం అందించాలని ఆదేశించారు.

### కె.భాగ్యరాజ్ ఆత్మకు శాంతి చేకూరాలి

ప్రముఖ దర్శకులు, నటులు, రచయిత కె.భాగ్యరాజ్ కన్నుమూశారని తెలిసి చింతించానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. భాగ్యరాజ్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని పేర్కొన్నారు.

### జగన్ సంతాపం

ప్రముఖ దర్శకుడు, నటుడు, రచయిత కె. భాగ్యరాజ్ మృతి పట్ల వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రిజగన్ సంతాపం వ్యక్తం చేశారు. జగన్ తన సంతాప సందేశంలో రచయితగా, సహాయనటుడిగా సినీ జీవితం ప్రారంభించిన భాగ్యరాజ్ తనఅసాధారణ ప్రతిభతో తమిళ సినిమా పరిశ్రమలో దర్శకుడిగా, హీరోగా ప్రత్యేకగుర్తింపు సంపాదించుకున్నారు. భారతీయ సినిమా రంగంపై ఆయన చెరగని ముద్రవేశారు అని పేర్కొన్నారు. భాగ్యరాజ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సినీ పరిశ్రమకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని తన సందేశంలో పేర్కొన్నారు.

# మధ్యాహ్న భోజనం వండుతున్న అక్కచెల్లెమ్మల జీవితాలతో సిఎం చెలగాటం

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి



**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నమెంటు స్కూళ్లలో మధ్యాహ్న భోజనం వండుతున్న దాదాపు 85వేల అక్క చెల్లెమ్మల జీవితాలతో సీఎం చంద్రబాబు చెలగాటం ఆడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ నరెడ్డి ఆరోపించారు. 'ఎక్స్' వేదికగా ఆయన సీఎంపై ఆరోపణలుచేసారు. దాదాపు 20ఏళ్లకు పైబడి పనిచేస్తున్నవారు చాలా మంది ఉన్నారు. ఇప్పుడు స్మార్ట్ కిచెన్స్ పేరుతో తనపార్టీవారి పొట్టలు నింపుతూ, అక్కచెల్లెమ్మలను మాత్రంరోడ్డున పడేసేకుట్ర చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఇప్పుడు వారికి ఇవ్వాల్సిన జీతాలు గత రెండు నెలలుగా బకాయి పెట్టారన్నారు.గతంలో మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.వేయి ఉండే జీతాన్ని రూ.3వేల వరకూ వైయస్సార్‌సీపీ ప్రభుత్వం పెంచితే, ఈ ఎన్నికలకు ముందు ఇంకా మేలు చేస్తామని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు స్మార్ట్ కిచెన్స్ పేరుతో వీరిని తొలగించి వారి జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నారన్నారు. మధ్యాహ్నభోజన కార్మికుల తరఫున పోరాడుతామని పేర్కొన్నారు.

# తెలుగు,సంస్కృత చైర్మన్ విల్సన్‌తో జాతీయ సంస్కృత వర్సిటీ విసి భేటీ

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు. సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్. డి.విల్సన్ శరత్ చంద్రతో తిరుపతి జాతీయ సంస్కృత యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్ కృష్ణ మూర్తి వడ్డేస్వరం లోని అకాడమీ కార్యాలయంలో భేటీ అయ్యారు. పలు అంశాలు చర్చించారు.ఈ సందర్భంగా ఆయన భవిష్యత్తు లో ఆంధ్రప్రదేశ్‌లో సంస్కృత అభివృద్ధి కి చేయాల్సిన కృషి గురించి చర్చించారు. ఆగస్టు నెలలో జరిపే సంస్కృత వికాస వారోత్సవాల్లో సభలుజరిపి సంస్కృత వ్యాప్తి కోసం చెయ్యాల్సిన కృషి గురించి మాట్లాడుతూ సంస్కృతం జీవ భాష అని దానిని అన్ని వర్గాలలోకి తీసుకెళ్లాల్సిన అవసరం గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా విల్సన్ అలియాస్ శరత్ చంద్ర మాట్లాడుతూ దేశ సమగ్రతకు జాతీయ భావాన్ని పెంపొందించడానికి సంస్కృతం ఉపయోగ పడుతుంది అన్నారు. అన్ని సామాజిక వర్గాల్లోకి సంస్కృత బాషా వ్యాప్తి చెందడానికి తగిన రీతిలో కార్యాచరణ రూపొందిస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో సంస్కృత భాషా వ్యాప్తి కి ఉపకరించేలా పుస్తకాలు ప్రచురిస్తాము అన్నారు. ఇప్పటికే పటిత సంస్కృతం పేరుతో పుస్తకాలు ముద్రించి జన బాహుళ్యం లోకి తీసుకెళ్తున్నాం అన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో సంస్కృత శిక్షణా కార్యక్రమాలు చేపడతాం అన్నారు.ఆర్. ఎస్. ఎస్ ప్రచారక్ సంస్కృతఉపాధ్యాయులు నరసింహచారి మాట్లాడుతూ అందరికీ సంస్కృతం.. అందరిలోకి సంస్కృతం పేరుతో ప్రచారం నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్ లోని సంస్కృత అకాడమీ ఉపకరించేలా కార్యాచరణ చేపట్టాలి అని కోరారు. వీసీ వెంట ప్రొఫెసర్ పి టీజీ రంగాచార్యులు, శతావధాని శ్యామలానంద ప్రసాద్, ఆర్ ఎస్ ఎస్ ప్రచారక్, డాక్టర్ సంస్కృత అధ్యాపకులు నరసింహాచారి, సంస్కృత పీఠం అధ్యాపకులు డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో అలజడికి వైసిపి కుట్ర: మంత్రి నాదెండ్ల



**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో అలజడి సృష్టించేం దుకు వైసీపీ కుట్ర చేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఇటీవల తమ పర్యటనలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని బట్టి ఆ పార్టీ నాయకుడు జగన్ రెడ్డికి అమరావతిపై ఎంత కక్ష ఉందో అర్థమవుతోందని తెలుస్తోందన్నారు. రైతులపై దండయాత్రలా వెళ్లి రాళ్ల దాడికి దిగడాన్ని రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. అమరావతిపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదని, జగన్ రెడ్డి పాలన ఈ ప్రాంతంలో విధ్వంసంతో ప్రారం భమైందని విమర్శించారు. ఈసందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ రాష్ట్రానికి మూ డు రాజధానులు అంటూ భూములు త్యాగం చేసిన రైతులను రోడ్డు మీదకు తెచ్చింది వైసీపీ ప్రభుత్వం. అమరావతి ప్రాంతంలో రైతులు నిరసనలు తెలుపు తుంటే అప్రజాస్వామికంగా వ్యవహరించింది. మహిళా రైతులను తీవ్రంగా అవమానించారు. జగన్ మెప్పు కోసం కొందరు నాయకులు ఈ ప్రాంతాన్ని శ్మశానంతో పోల్చారు. మూడు రాజధానుల విధానాన్ని రాష్ట్ర ప్రజలు ప్రజాస్వా మ్యబద్ధంగా తిరస్కరించారు. ఇప్పుడు జగన్ మావిగన్ అనే విచిత్రమైన రాజధాని గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అమరావతిలో చిన్నపాటి నిర్మాణం కూడా జరగలేదు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రానికి బలమైన రాజధానిగా అమరావతి ఉండాలనే ఉద్దేశంతో పనులను వేగవంతం చేశార్ అని అన్నారు. అమరావతి నిర్మాణాన్ని ఆపడం ఎవ్వరి తరం కాదన్నారు.ప్రజల కోరుకున్న రాజధాని అమరావతి అన్నారు.కూటమి ప్రభుత్వం ఈ నగరాన్ని అద్భుతంగా నిర్మిస్తుందన్నారు.

### రోడ్డుపై రైలింగ్‌కు ఢీకొన్న కారు: ఒకరు మృతి



**మర్రిపాడు (నెల్లూరు), జూన్ 27, ప్రభాతవార్త :** నెల్లూరులో జరుగుతున్న రొట్టెల పండుగను దర్శించుకునేందుకు అనంతపురం నుండి పసుపుల కరుణసాయి, పసుపుల హరినాథ్, రఘునాథ్, నిఖిత్‌లు బయలుదేరి మార్గ మధ్యంలో పెంచలకోనకు వెళ్ళి అక్కడ స్వామి వారిని దర్శించుకొని అక్కడి నుండి రొట్టెల పండుగకు వెళ్ళాలని శుక్రవారం రాత్రి బయలుదేరారని, శనివారం తెల్లవారు జామున ఒంటిగంట సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించ బోయి రోడ్డుప్రక్కనే ఉన్న రైలింగ్ గుద్దుకోగా ముందు సీటులో కూర్చున్న పసుపుల కరుణసాయికి బలమైన గాయం తగిలి మరణిం చాడు. హరినాథ్‌కు చేయి ఫ్రాక్చర్ అయిందని , మిగిలిన ఇద్దరికి ఎలాంగా గాయాలు కాలేదని తెలిసింది. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మన్నారు.

# తిరుమలలో అనూహ్యంగా భక్తుల రద్దీ


## సర్వదర్శనానికి 28గంటలుపైమాటే

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా వేసవిసెలవులు ముగిసి విద్యాసంస్థలు తెరచుకున్నా ఆపదమొక్కులవాడి మొక్కులు తీర్చుకునేందుకు భారీగా భక్తులు తిరుమలకు రావడంతో కొండంత కష్టాలు చవిచూస్తున్నారు. వారాంతం ఆపై వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో శనివారం ఉదయం 5గంటలకే వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లోని కంపార్టుమెంట్లు నిండిపోయి నారాయణగిరి షెడ్లలో కిటకిటలాడుతూ ఏకంగా ఐదుకిలోమీటర్లు గోగర్భమ్ డ్యామ్ వరకు వెలుపల భక్తుల లైన్లు ఉన్నాయి. ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేని సామాన్యభక్తులు ఈ లైన్లలోంచి ప్రవేశిస్తే ఆదివారం మధ్యాహ్నానికి నారాయణగిరిషెడ్లకు చేరుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఎక్కడ భక్తులు అక్కడే నిరీక్షించాల్సి వస్తుండటంతో సౌకర్యాలు కూడా అరకొరగానే ఉన్నాయని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం 11గంటల ప్రాంతంలో గోగర్భమ్ డ్యామ్, కల్యాణవేదిక ప్రాంతాల్లోని క్యూలైన్లలో నిలబడి నిరీక్షిస్తున్న భక్తులను పలకరిస్తే కనీస సౌకర్యాలు అందడంలేదని అసహనం చెందారు. ఇప్పటికే టిటిడి అధికారులు కూడా జులై 10వతేదీ వరకు సిఫార్సు లేఖలు రద్దుచేసిన విషయం విదితమే. శనివారం ఉదయానికే సర్వదర్శనానికి 28గంటలపైమాటే నిరీక్షణ తప్పడం లేదు. పెరిగిన భక్తుల రద్దీకి తగ్గట్లు టిటిడి అధికారులు తగిన ఏర్పాట్లుచేసినా వెలుపల క్యూలైన్లలో ఉన్న వారికి అందడంలేదనేది శనివారం ఉదయం భక్తుల వాదన. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 30వేలమంది భక్తులు అర్థరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. పెరిగిన రద్దీతో శనివారం మధ్యాహ్నం 12గంటలకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీచేసే టైమ్‌స్లాట్ టోకెన్లను ఉదయం 9గంటలకే మూడు గంటల ముందే ఇచ్చేయడంతో సమయానికి వచ్చిన భక్తులు నిరసన తెలిపారు. సమయానికి గాకుండా ముందే ఎలా జారీచేస్తారని, తామంతా ఆ దేవుని దర్శనమ్ ఎలా చేసుకోవాలని ఆందోళన చేపట్టారు. పోలీసులు ,విజిలెన్స్ సిబ్బంది అక్కడ భక్తులకు సర్దిచెప్పి శాంతింపజేశారు.

నిత్యం 1.20లక్షల మందివరకు భక్తులు వస్తున్నారు. వీరిలో దాదాపు 30నుండి 40వేల మందివరకు సాధా రణ సర్వదర్శనమ్‌లోనే స్వామివారిని దర్శనం చేసుకునేందుకు సామాన్యభక్తులు రెట్టింపవుతోంది. ఈ నేపథ్యంలో రోజువారీగా 80వేల మంది వరకు మాత్రమే భక్తులకు తిరుమలేశుని దర్శనమ్ చేయించే అవకాశం కలుగుతోంది. మిగిలిన మరో 20వేల మంది భక్తులు ఆరుబయటే నిరీక్షణ తప్పడంలేదు. రెట్టింపవుతున్న భక్తులకు తక్కువ సమయంలో ఏడుకొండల వాని దర్శనమ్ చేయించాలనేది ఆలోచన ఉన్నా సాధ్యం కావడంలేదు.

# కుర్చీ ఆరాటం మీది..ప్రజాసేవ పవన్‌ది: మంత్రి దుర్గేష్

## వైసీపీ నేతల వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం



**విజయవాడ.జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఐదేళ్ల పాటు అధికార దాహంతో రాష్ట్రాన్ని దోచుకున్న వైసీపీ నేతలకు, పదవులు ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల పక్షాన నిలబడే జనసేనాని పవన్ కళ్యాణ్ నైతికతను విమర్శించే స్థాయి లేదని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో ఫైర్ అయ్యారు. కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ సాధిస్తున్న అద్భుత విజయాలు, ప్రజాదరణను చూసి వైసీపీలోని కాపు నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. రాజకీయాల్లో ఇచ్చిన మాటపై నిలబడ్డ ఏకైక వ్యక్తి పవన్ కళ్యాణ్. ఆయన వ్యక్తిత్వాన్ని, విజన్‌ను అర్థం చేసుకోవడానికి వైసీపీ నేతలకు ఈ జన్మ సరిపోదు. ఆయన పదవులు చూసి మురిసిపోయే నాయకుడు కాదు.. వచ్చిన పదవికి వంద శాతం న్యాయం చేసే గట్స్ ఉన్న వ్యక్తి.. పల్లె పండుగ ద్వారా దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన గ్రామాల్లో, ఏజెన్సీ ఏరియాల్లో రహదారులు నిర్మించి, పంచాయతీరాజ్ శాఖకు అవార్డుల పంట పండించిన ఘనత డిప్యూటీ సీఎంది అన్నారు.సొంత ప్రయోజనాల కోసం కాకుండా, భవిష్యత్తు తరాల కోసం అవసరమైతే తన సర్వస్వం వదులుకునే నాయకుడు పవన్ అని పేర్కొన్నారు. అమరావతిలో వైసీపీ నేతల పర్యటనలు కేవలం ప్రజలను రెచ్చగొట్టేందుకేనని ఆయన మండిపడ్డారు. 'రాజధాని విషయంలో ఈ దేశంలోనే అత్యంత అస్పష్టత, చేతకానితనం ఉన్న ఏకైక పార్టీ వైసీపీ. మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడి, ఆపై మాట మార్చి రాష్ట్రాన్ని దిక్కులేనిదిగా చేసిన చరిత్ర మీది. నోరు ఉంది కదా అని అమరావతిపై అడ్డగోలుగా మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరు. మీ అధినాయకుడిని అసలు రాష్ట్ర రాజధాని ఏదో అడిగే దమ్ముందా?' అని మంత్రి దుర్గేష్ ప్రశ్నించారు. 'ప్రపంచం మొత్తం అమరావతి వైపు చూసేలా చేసిన విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు, ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి రోజు రోజుకూ బలపడుతోంది. ఈ భయమే వైసీపీ నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో, ప్రెస్ మీట్లలో నోటికొచ్చినట్టు అబద్ధాలు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోవడానికి ఇది మీ తుగ్లక్ రాజ్యం కాదు.. ఇది ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం.. ప్రతి అబద్ధాన్ని నిజాలతో తిప్పికొడతామని మంత్రి కందుల దుర్గేష్ ఘాటుగా స్పందించారు.

# అమరావతిలో పర్యటించే నైతిక అర్హత వైసీపీ నేతలకు లేదు: హోంమంత్రి అనిత




**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ నేతలకు అమరావతిలో పర్యటించే నైతిక అర్హత లేదని హోం మంత్రి అనిత అన్నారు.శనివారం టీడీపీ గ్రీవెన్స్ సెల్‌కు వచ్చిన ఆమె మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతలను రాజధాని రైతులు అడ్డుకోవడంపై స్పందించారు. రైతులను పరామర్శించడానికి వెళ్లారా లేక రాజధానిలో రౌడీయిజం చేయటానికి వెళ్లారా అని ప్రశ్నించారు. మీరు వెళ్తే సమస్య వస్తుందని పోలీసులు ముందే చెప్పారు. మీరు వెళ్లిన పెనుమాకలో 90 మంది రైతులు రాజధానికి భూములు ఇచ్చిన వారే. రైతులపై రౌడీయిజం చేయడానికి గూండాలని వెంటబెట్టుకుని వెళ్లారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులే తప్పు చేసినట్టు ఇప్పుడు వైసీపీ నేతలు మాట్లాడటం సరికాదన్నారు. వైసీపీ నేతల వెంట వెళ్లిన వారిలో ఎంత మంది రౌడీ షీ టర్ లు ఉన్నారో డిపార్ట్మెంట్ దగ్గర మొత్తం సమాచారం ఉందన్నారు. వైసీపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేస్తామన్నారు. అమరావతి ప్రజల కలల రాజధాని ఈరోజు శరవేగంగా ముందుకు వెళుతోందని అన్నారు. 2027 నాటికి అమరావతి పూర్తి కావాలని అందరం అహర్నిశలూ కష్టపడుతున్నామని హోం మంత్రి వెల్లడించారు. ఆనాడు అమరావతి రాజధాని అని ఒప్పుకొని తర్వాత మూడు రాజధానుల డ్రామాలాడారని విమర్శించారు. మరలా ఇప్పుడు మావిగాన్ అంటూ ఏ ముఖం పెట్టుకొని రాజధానిలో పర్యటిస్తారని ప్రశ్నిం చారు. అమరావతి పూర్తయితే తమకి మనుగడ కూడా ఉండదని వైసీపీ ఈ డ్రామాలు చేస్తోందని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ అమరావతి రైతులపై రౌడీ మూకలతో చేసిన దాడే అని అన్నారు. జరిగిన ఘటనపై అధికారులను అడిగి సమాచారం తెలుసుకున్నట్లు తెలిపారు. అమ రావతి రైతులు కడుపు మంటతో ఉన్నారన్నారు. అమరావతి రైతులకు అండగా ఉన్నందుకు గతంలో చంద్రబాబుపై భావ ప్రకటన స్వేచ్ఛ అంటూ దాడులు చేశారని.. కానీ మేము అలాంటి వాటిని ప్రోత్స హించడం లేదని అనిత అన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటుందని విచారణ కూడా చేస్తామన్నారు. వైసీపీ నేతలను అడ్డుకుంది అమరావతి రైతులేనని.. టీడీపీ కార్యకర్తలు కాదని స్పష్టం చేశారు. ఆనాడు టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన రౌడీలు, గూండాలు నేడు రాజధాని రైతులపై దాడికి వచ్చారన్నారు. వారందరి విజువల్స్ కూడా ఉన్నాయని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

**అనితను కలిసిన భూమన అనుచరులు దాడిలో గాయపడిన యువకుడు:** టీడీపీ కేంద్ర కార్యాలయంలోని గ్రీవెన్స్‌లో మం త్రి అనిత పాల్గొన్నారు. భూమన అనుచరులు చేసిన దాడుల్లో గాయపడిన రాజంపేట యువ కుడు అనితను కలిశాడు. ఫేస్‌బుక్ కామెంట్‌తో తనను కిడ్నాప్ చేసి హత్యాయత్నం చేశారని బాధితుడు ఆరోపించాడు. కేసును విచారించి న్యాయం చేయాలని అనితకు వినతిపత్రం అం దజేశాడు. అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని హోంమంత్రి అనిత ఆదేశించారు.

# మార్కెట్‌లోకి జొన్నగిరి బంగారం

## కర్నూలు బంగారం దుకాణాలలో విక్రయాలు

## 99.9 శాతం స్వచ్ఛతతో మేడిన్ ఆంధ్రప్రదేశ్ గోల్డ్ బార్స్ విక్రయం



**కర్నూలు, జూన్ 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా స్థానికంగా తవ్వి శుద్ధి చేసిన జొన్నగిరి బంగారం మార్కెట్‌లోకి విడుదలైంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామంలో వెలికితీసిన ఈ బంగారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా ఆవిష్కరించగా, ప్రస్తుతం కర్నూలులోని ప్రముఖ బులియన్, జ్యువెలరీ దుకాణాల్లో విక్రయాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో ఇది మరో కీలక మైలురాయిగా నిలిచింది. 2015 నుంచి జొన్నగిరి ప్రాంతంలో జియో మైసూర్ సంస్థ చేపట్టిన బంగారు నిక్షేపాల అన్వేషణ విజయవంతమై, ఇప్పుడు వాణిజ్యపరంగా బంగారం ఉత్పత్తి, విక్రయాల దశకు చేరుకుంది. ఆంధ్రప్రదేశ్ అధికారిక చిహ్నంతో రూపొందించిన గోల్డ్ బార్స్ ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. జొన్నగిరి గోల్డ్ మైన్‌లో తయారైన తొలి బంగారు బిస్కెట్ కర్నూలు మార్కెట్‌కు చేరుకోవడం బంగారు వ్యాపారులు, వినియోగదారుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. వెంకటాచలపతి షరాఫ్ బజార్‌లో ఈ బంగారు బిస్కెట్లు విక్రయానికి అందుబాటులో ఉందని స్థానిక వ్యాపారులు వెల్లడించారు. దేశ స్వాతంత్రం అనంతరం ప్రైవేట్ రంగంలో ప్రారంభమైన తొలి వాణిజ్య బంగారు గనిగా జొన్నగిరి గోల్డ్ మైన్ గుర్తింపు పొందగా, దేశీయ బంగారం ఉత్పత్తికి ఇది ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని భావిస్తున్నారు. స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా నుంచి దిగుమతి అయ్యే అంతర్జాతీయ ప్రమాణాల బంగారానికి సమానమైన నాణ్యతతో, 99.9 శాతం స్వచ్ఛత కలిగిన జొన్నగిరి బంగారం అందుబాటులో ఉందని వ్యాపారులు తెలిపారు. మొదటి విడతలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా కర్నూలుకు చెందిన ముగ్గురు వ్యాపారులతో పాటు కోయంబత్తూర్‌కు చెందిన ఎమ్రాల్డ్ కంపెనీ ప్రతినిధికి గోల్డ్ బార్స్ అందజేశారు. వాసవి బులియన్ కార్పొరేషన్ అధినేత కామసిటి జగదీష్, ఎమ్రాల్డ్ కంపెనీ ప్రతినిధి శ్రీనివాసన్ చెరో కిలో బంగారం కొనుగోలు చేయగా, కేఎంఎస్ జువెలర్స్ శ్రీహరిమూర్తి, సాయి సంతోష్ జువెలర్స్ చక్ర పాణి చెరో అరకిలో బంగారం తీసు కుని తమ షోరూమ్‌లలో విక్రయాలకు ఉంచారు. స్థాని కంగానే బంగారం అందుబాటులోకి రావడం వల్ల రవాణా, బీమా వ్యయాలు తగ్గడంతో పాటు వినియోగదారులకు కూడా మరింత సులభంగా లభించే అవకాశం ఏర్పడిందని వ్యాపారులు పేర్కొన్నారు. ప్రస్తుతం 50 గ్రాములు, 100 గ్రాములు, 500 గ్రాములు, ఒక కిలోబరువుల గోల్డ్‌బార్స్ విక్రయానికి సిద్ధంగాఉన్నాయి. స్థానిక జ్యువెలరీ వ్యాపారులు మాట్లాడుతూ, కార్పొరేట్ సంస్థల కంటే ముందుగా కర్నూలు రిటైల్ దుకాణాలకు తొలి విడత గోల్డ్ బార్స్ రావడం గర్వకారణమని తెలిపారు.అంతర్జాతీయ ప్రమాణాల జొన్నగిరి బంగారాన్ని వినియోగదారులకు అందించనున్నామని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా బంగారం స్వీకరించడం తమకు చిరస్మరణీయ అనుభూతిగా నిలిచిందని పేర్కొన్నారు. ఒకప్పుడు రతనాల సీమగా పేరొందిన రాయలసీమ, జొన్నగిరి గోల్డ్‌మైనింగ్ ప్రాజెక్టుతో మరోసారిబంగారు నిక్షేపాల కేంద్రంగా గుర్తింపు పొందుతూ కొత్తఆర్థికఅవకాశాలకు నాంది పలుకుతోందనిస్థానికులుఅభిప్రాయ పడుతున్నారు.

# కొత్తకోడూరు బీచ్‌లో విషాదం: అలల ఉధృతికి ఇద్దరు చిన్నారుల బలి

## ఒకరి మృతదేహం లభ్యం

## మరో బాలిక కోసం కొనసాగుతున్న గాలింపు

**తోటపల్లి గూడూరు (నెల్లూరు), జూన్ 27, ప్రభాతవార్త :** తోటపల్లి గూడూరు మండలం కోడూరు పంచాయతీ పరిధిలోని కొత్తకోడూరు సముద్ర తీరంలో ఆదివారం విషాద ఘటన చోటు చేసుకుంది. రొట్టెల పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి నెల్లూరుకు వచ్చిన ఇద్దరు చిన్నారులు సముద్ర స్నానానికి వెళ్లి అలల ఉధృతిలో చిక్కుకుని గల్లంతయ్యారు. చిత్తూరు జిల్లా సోమాల మండలం కందూరు గ్రామానికి చెందిన మహమ్మద్ సూఫీయాద్ (11), నఫీసా రూక్సాసా (17) సముద్రంలో దిగిన కొద్దిసేపటికే భారీ అలలు రావడంతో కొట్టుకుపోయారు. సమాచారం అందుకున్న స్థానికులు, పోలీసులు, మత్స్యకారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. గాలింపు చర్యల్లో మహమ్మద్ సూఫీయాద్ మృతదేహాన్ని గుర్తించి వెలికితీయగా, నఫీసా రూక్సాసా కోసం రాత్రి వరకు గాలింపు కొనసాగింది. ఆమె ఆచూకీ ఇంకా లభిం చకపోవడంతో పోలీసులు, మత్స్యకారులు విస్తృతంగా గాలిస్తున్నారు. ఈ ఘటనతో పండుగకు ఆనందంగా వచ్చిన కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఘటనపై తోటపల్లి గూడూరు ఎస్సై వీరేంద్రబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కొత్తకోడూరు బీచ్ వద్ద జరిగిన ఈ విషాద ఘటన స్థానికులను కలచివేసింది.

# తిరుమల సమాచారం

### రేపు పౌర్ణమి గరుడసేవ



**తిరుమల, జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** జ్యేష్ట పౌర్ణమి సందర్భంగా సోమవారం సాయంత్రం తిరుమలలో గరుడసేవ జరగనుంది.ప్రతినెలాపౌర్ణమి ఘడియల్లో మలయప్పస్వామి విశేషఆభరణాల అలం కృతుడై గరుడవాహనంపై ఊరేగుతాడు.ఆలయ నాలుగు మాఢవీధుల్లో భక్తులను కటాక్షిస్తాడు,28వతేదీ సాయంత్రం 7గంటలకు ఈ వాహనసేవ జరుగుతుంది.



### తెప్పపై విహరించిన పద్మావతిదేవి

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతి అమ్మ వార్షిక తెప్పోత్సవాల్లో శనివారం సాయంత్రం పద్మసరోవరంలో సిరులతల్లి పద్మావతిదేవిగా తెప్పపై మూడు చుట్లు విహరించి భక్తులకు దివ్య దర్శనం ప్రసాదించారు. మధ్యాహ్నంఅమ్మవారి ఉత్సవమూర్తికి పాలు, పెరుగు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకం జరిపారు. సాయంత్రం ఉత్సవమూర్తులను పద్మపుష్కరిణి వద్దకు వేంచేపు చేసి, తెప్పోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్,ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఎవిఎస్ఒ రాధాకృష్ణ, సూపరింటెండెంట్‌లు సురేష్, రమేష్, ఆలయ ఇన్స్పెక్టర్ చలపతి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

### పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి

#### తిరుమలలో పల్స్ పోలియో అవగాహన కార్యక్రమం



**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని వివిధ ప్రాంతాల నుండి శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులు కూడా తమ 0-5ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఇందుకోసం టిటిడి తిరుమలలో అన్ని ఏర్పాట్లు చేపట్టింది. తిరుమలలో అన్ని ప్రాంతాల్లో ఈ పోలియో చుక్కలు (నేడు)ఆదివారం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటలవరకు వైద్యఆరోగ్యసిబ్బంది ప్రత్యేక శిబిరాలు వద్ద అందుబాటులో ఉంటారు. యాత్రలో ఉన్న యాత్రికులేగాక స్థానికులు కూడా 0-5పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ మేరకు శనివారం ఉదయం తిరుమలలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీని ఎస్వీ హైస్కూల్ నుండి బాలాజీ నగర్ వరకు నిర్వహించారు. ఐదేళ్లలోపు పిల్లలకు నేటి నుండి 30వ తేదీ మంగళవారం వరకు తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో పల్స్ పోలియో చుక్కలు వేస్తారు.టిటిడి అశ్విని ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

### ముత్యపు కవచంలో మురిపించిన మలయప్ప



**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశునికి జరుగుతున్న జ్యేష్ఠాభిషే కంలో రెండోరోజు శనివారం శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామి ముత్యపుకవచం ధరించి నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులను మురి పించారు. ఈ క్రతువులో భాగంగా ఉదయం 6.30 గంటలకు మలయ ప్పస్వామి ఉభయనాంచారులతో కలిసి ఆలయంలోపల సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఉదయం 8గంటలకు ఆలయ అర్చకులు, వేదపారాయణ దారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం నిర్వహించారు. అనంతరం ఉదయం 9నుండి 11 గంటల వరకు మలయప్ప స్వామికి, దేవేరులకు అభిదేయక అభిషేకాన్ని కన్నులపండుగగా చేపట్టారు. సాయంత్రం మలయప్పస్వామికి, అమ్మవార్లకు ముత్యపు కవచ సమర్పణ వేడుకగా జరిగింది.సహస్రదీపాలం కార సేవలో స్వామి ముత్యపు కవ చంలో భక్తులను అనుగ్రహించారు. సంవత్సరంలో ఒకమారు మాత్రమే ముత్యపు కవచాన్ని ధరించిన స్వామివారి ముగ్ధమనోహర రూపాన్ని చూసి భక్తులు తన్మయత్వం చెందారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి దంపతులు, ఆలయ డెప్యూటీ ఇఒలోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ ఎవిఎస్ఒ రాజశేఖర్, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో ఎర్రచందనం స్మగ్లింగ్ తగ్గింది: డిజిపి


**కాణిపాకం, జూన్ 27 ప్రభాతవార్త:** గత రెండేళ్ళలో ఎర్రచందనం స్మగ్లింగ్ గణనీయంగా తగ్గినట్లు రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు.



కాణిపాకం స్వామివారి దర్శనానంతరం ఆయన ఆలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ గత రెండేళ్ళ కాలంలో ఎర్రచందనం గ్యాంగ్‌లను అరెస్ట్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎర్రచందనం నేరస్తులకు వందశాతం శిక్షపడుతుండడంతో స్మగ్లింగ్ తగ్గినట్లు తెలిపారు. అలాగే జిల్లా శాంతి భద్రతలు బాగున్నాయని, పోలీసు శాఖ బాగా పనిచేస్తోందని కితాబునిచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరపరిశోధనలో సాంకేతికతను ఎలా వినియోగించుకోవాలి? ప్రజలకు ఏవిధంగా మెరుగైన సేవలందించాలనే విషయమై జిల్లా పోలీసు శాఖకు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే కాణిపాకం దేవస్థానం ఇటీవల కాలంలో ఎంతో అభి వృద్ధి చెందిందని, ఇక్కడి స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా వుందని హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర అదనపు డీజీపి మధుసూధన్‌రెడ్డి ఎస్పీ తుషార్ డూడి, కాణిపాకం ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ పెంచల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

28-6Pg6exHMNWJQE_28-6Pg6exHMNWJQE.qxd 27/Jun/26 11:15 PM Page 1





# జానపద కళలను పరిరక్షించడం మనందరి బాధ్యత

## జాతీయ సంగీత నృత్యపోటీల్లో వక్తలు

**తిరుపతి,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతి మహతి కళాక్షేత్రం వేదికగా జరుగు తున్న కృష్ణదేవరాయ కళా దర్బార్ - రాయలసీమ రంగస్థలం జాతీయస్థాయి జానపద సంగీత, నృత్య పోటీలు కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి వచ్చిన కళా బృందాలు తమ అద్భుతమైన జానపద సంగీత, నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. బహుమతి ప్రదానోత్సవంలో మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఎమ్మెల్యే మోహన్, తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, టిఎన్‌పీయూసీ నగరఅధ్యక్షుడు కస్పా పద్మనాభం తదితరులు పాల్గొని విజేతలకు ప్రతిభా పురస్కా రాలు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆధునిక వినోద మాధ్యమాల ప్రభావంతో కనుమరుగవుతున్న జానపద కళలను పరిరక్షించడం, ప్రోత్సహించడం సమా జంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతి బింబమని, వాటిని భావితరాలకు అందించేందుకు ఇలాంటి జాతీయస్థాయి పోటీలు ఎంతో దోహద పడతాయని అన్నారు.గత 35 సంవత్సరాలుగా తిరుపతిని వేదికగా చేసుకుని నిరంతరాయంగా జాతీయస్థాయి సంగీత, నృత్య, జానపద పోటీలను నిర్వహిస్తూ కళాకారులకు ప్రోత్సాహం అందిస్తున్న రాయలసీమ రంగస్థలం సేవలను వారు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న సంస్థ చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, కార్యదర్శి రాజాతోపాటు నిర్వాహక బృందాన్ని ప్రత్యేకంగా

# ఉదయ్ కిరణ్‌కు లండన్‌లో అరుదైన గౌరవం

**తిరుపతి,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి ఎస్వీ విశ్వవిద్యాలయం యువ పరిశోధకుడు, సామాజిక అధ్యయనశీలి గొర్తి ఉదయ్ కిరణ్ కు లండన్‌లో అరుదైన గౌరవం దక్కింది. ఈ వేడుకలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్) సంస్థ సిఇఒ సంతోష్ శుక్లా, రాజేష్ శుక్ల, బ్రిటన్ పార్లమెంటు సభ్యులు గరేత్ బకాన్, వీరేంద్ర శర్మ, మిస్ ఇంగ్లాండ్ లిమిటెడ్ డైరెక్టర్ యాంజీ బిస్లె తదితరులు అవార్డును అందజేశారు. "గ్రామీణ యువతపై సోషల్ మీడియా ప్రభావం- ఒక అధ్యయనం" అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధనా పత్రానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. లండన్ నగరంలోని బ్రిటన్ పార్లమెంట్ సభా మందిరంలో ఉదయ్ కిరణ్ ను ఘనంగా సత్కరించారు. సామాజికవేత్త డాక్టర్



నల్లాని రాజేశ్వరి, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు గొర్తి వెంకటస్వామి కుమారుడు ఉదయ్ కిరణ్‌ను ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.



తెలంగాణ రాష్ట్రదేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావుకు మెమొంటో అందిస్తున్న ఇఓ వెంకటేశులు

# దోష నివారణ పూజలు జరిపించుకున్న అధికారి

**శ్రీకాళహస్తి,జూన్ 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజల్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు కుటుంబసభ్యులతో జరిపించుకున్నారు. ఆయన కుటుంబసభ్యులతో రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ బికె వెంకటేశులు, ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్,ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్‌బాబు, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. కమిషనర్ రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవవాలని ఇఓ వెంకటేశును కోరగా ఆయన టెంపుల్ ఇన్సెపెక్టర్ వెంకటస్వామికి ఆదేశించారు. సహస్రలింగేశ్వరాలయం వద్ద ప్రత్యేక పూజల టిక్కెట్టును కొనుగోలు చేసి వేదపండితుల ద్వారా పూజలు జరించారు. తరువాత వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. పూజల అనంతరం వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఈ సందర్భంగా ఇఓ వెంకటేశులు ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించారు. ఆలయ నిర్వహణ చక్కగా ఉందంటూ కమిషనర్ హనుమంతరావు అభినందించారు. పూజా విధానాలు ఆలయంలో శానిటేషన్ చక్కగా ఉందని అభినందించారు. ఏర్పాట్లును ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణయం యాదవ్, టెంపుల్ ఇన్సెపెక్టర్ వెంకటస్వామి ఎపిఆర్ఓ రవి తదితరులు పర్యవేక్షించారు.

# శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, పూజలు

**శ్రీకాళహస్తి,జూన్ 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయం శనివారం త్రయోదశి సందర్భంగా భక్తులతో కిటకిట లాడింది. ఈ శనివారం త్రయోదశికి ఎంతో ప్రాముఖ్యత ఉందని పండితులు ప్రకటించటంతో భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. దక్షిణ భారత దేశంలో విగ్రహ రూపంలో వెలసిన దివ్యక్షేత్రం దక్షిణ కైలాసం. ఇక్కడ శనిశ్వరస్వామికి బంగారు తాపడంతో ప్రత్యేకత చోటు చేసుకుంది. శనీశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు.దక్షిణ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తీశ్వరాలయలో శనీశ్వరస్వామికి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉన్నారు. ప్రతిశనివారం ఇక్కడ స్వామికి తైలాభిషేకం నిర్వహించటం జరుగుతుంది. ఈ నేపథ్యంలో శనివారం విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శనివారం సమీపంలోని అభయ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేకాలంకారాలు జరిపారు. సాధారణంగా ఇక్కడ వెలసిన వెంకటేశ్వరస్వామి అభయమిచ్చినట్లు ఉంటుంది. ఈ నేపథ్యంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు.వచ్చిన భక్తులు అతిధులకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, ఆలయ ఇఓ వెంకటేశు, ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్సెపెక్టర్ వెంకటస్వామిలు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం శని త్రయోదశి సందర్భంగా కిట కిట లాడింది. శుక్రవారం రాత్రి నుంచే భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. దాంతో పట్టణంలోని నాలుగుమాడావీధుల్లోని లాడ్జిలు,అతిధి గృహాల్లో గదుల రేట్లు పెరిగాయి. కాగా శనివారం ఉదయం నుంచి 3,4 గేట్లు వద్ద రద్దీ అధికమైంది.



కాగా సన్నిధివీధి, దిగువ సన్నిధివీధుల్లో పార్కింగ్‌తో సామాన్య ప్రజలకు ఇక్కట్లు తప్పలేదు.శనివారం ఉదయం నుంచి భక్తుల తాకిడి అధికంగా ఉన్నా ఆర్‌టిసి నిర్వాహకులు లెక్క చేయక బిక్షాల గాలిగోపురం నుంచి సన్నిధివీధిలోకి రావటంతో ట్రాఫిక్ తిప్పలు తప్పలేదు.ఓ వైపు మాడు పగుల గొట్టె ఎండలతో తల్లడిల్లుతున్న భక్తులకు ఆర్‌టిసి

**నిర్లక్ష్యం శాపంగా మారింది.సమన్వయం లోపం : గందరగోళం: దళారుల ఇష్టారాజ్యం!**

శనివారం త్రయోదశి సందర్భంగా తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు,కర్నాటకల నుంచి భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు.అయితే ఆలయంలోపలకు వెళ్ళాలంటే ఆన్‌లైన్ టిక్కెట్లు కష్టాలతో ఇబ్బందులు ఎదుర్కొని క్యూలైన్‌లోకి వెళ్ళితే లైన్లో ఉన్న వారు లైన్లోనే దళారులు రాజమార్గంలో తమ పార్టీలను తీసుకెళుతుంటే భక్తుల సహానం కోల్పోయారు. తోసులాట తొక్కసలాటకు పాల్పడ్డారు. కేకలు వేయటం తో గందరగోళ:గా మారింది.

# సీఆర్డీయే రైతు పరిరక్షణ కమిటీపై అమరావతి రైతుల దాడి

## వాహనాలు ధ్వంసం, పలువురు పోలీసులకు గాయాలు

**విజయవాడ, జూన్ 27 ప్రభాతవార్త:** రాజధాని అమరావతి ప్రాంతంలో శనివారం ఉదయం వైసీపీ సీఆర్‌డీఏ పరిరక్షణ బృందం పర్యటన ఉద్రిక్తతకు దారితీసింది. తాడేపల్లి మండలం ఉండవల్లి సెంటర్ వద్ద వైసీపీ నేతలు పేర్ని నాని, అంబటి రాంబాబు, లేళ్ల అప్పిరెడ్డి తదితరులు రాజధాని భూములను పరిశీలించేందుకు వెళుతుండగా కూటమి సానుభూతిపరులు, రాజధాని రైతులు వారిని అడ్డుకున్నారు.గో బ్యాక్ వైసీపీ అంటూ నినాదాలు చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. పెనుమాక పర్యటనకు బయల్దేరి వెళ్లిన వైసీపీ సీఆర్డీఏ పరిరక్షణ కమిటీని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను తాడేపల్లిలోని ఉండవల్లి వద్ద అమరావతి రైతులు, మహిళలు అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే వైసీపీ నేతలకు, అమరావతి రైతులకు మధ్యన వాగ్వాదం, తోపులాట జరిగింది. ఈ వాగ్వాదం, తోపులాట మరింత శ్రుతిమించి వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి కారుపై రాళ్లు, కర్రలతో దాడి చేసే వరకూ వెళ్లింది. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్ గాయపడ్డారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు భారీగా పోలీసులు మోహరించారు. రాజధాని పేరుతో రూ.కోట్ల అప్పులు చేస్తోందని వైసిపి వాదిస్తోంది. కానీ అక్కడ ప్రజలు, రైతుల సమస్యలు పట్టించు కోవడం లేదని విమర్శిస్తోంది. ఇప్పటికే కొందరు రైతులు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌తో సమా వేశమై



వైసిపి నేతలను అడ్డుకుంటున్న అమరావతి రైతులు

వారి బాధలను చెప్పుకొన్నారు. దీంతో పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసి శనివారం అమరావతిలో పర్యటించారు. ఈ క్రమంలోనే కొందరు రైతులు తమ వెంట తెచ్చుకున్న కోడిగుడ్లతో వైసీపీ నేతల కార్లపై దాడి చేశారు. పరిస్థితి చేయి దాటిపోతుందని గ్రహించిన పోలీ సులు వైసీపీ నేతలను అక్కడి నుంచి పంపేశారు.వైసీపీ నేతలు, రాజధాని రైతుల మధ్య జరిగిన పెనుగులాటలో గుర్తు తెలియని వ్యక్తుల రాళ్ల దాడిలో పోలీసు గాయపడ్డాడు. ఆయన్ని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**వైసీపీని అడ్డుకుంది రైతులు కాదు, టీడీపీ గూండాలు: అంబటి రాంబాబు:** గుంటూరు జిల్లా ఉండవల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నేతలపై దాడికి పాల్పడింది తెలుగుదేశం పార్టీ (టీడీపీ)శ్రేణులు అని మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ దాడి వెనుక నారా లోకేష్ హస్తం ఉందంటూ ఆయన సం చలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మీడి యాతో మాట్లాడిన ఆయన టీడీపీ అధినేత చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ లక్ష్యంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. వైసీపీ నేతలు పేర్ని నాని, లేళ్ల అప్పిరెడ్డి కుడా మీడియాతో మాట్లాడారు.

# రేపు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, జూన్ 27, ప్రభాతవార్త :** శ్రీ దుర్గమ్మవారు వేంచేసియున్న ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ ఈనెల 29న సోమవారం ఉదయం 5.55 గంటలకు ప్రారంభవుతుందని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. పౌర్ణమి పర్వదినాన ఘాట్‌రోడ్డు వద్ద వున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్దనుండి గిరి ప్రదక్షిణ ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్తంభాల సెంటర్, సితార,పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, రథం సెంటర్‌ల మీదుగా శ్రీ మల్లిఖార్జున మహా మండపమునకు చేరుకుంటుందన్నారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన చిన్మయి సాయి రూ.1,00,116/ విరాళము చైర్మన్ బొర్రా రాధాకృష్ణకు శనివారం అందించారు. అమరావతి సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ చింత ఒకరోజు నిత్యాన్నదానమునకు అయ్యే ఖర్చు రు.6,00,000ల విరాళం ఆలయ ఈవో వికె శీనా నాయక్‌కు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషశస్త్రం అందించారు. వేద పండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# రాష్ట్రంలో డంపింగ్ యార్డు లేకుండా ప్రత్యేక ప్రణాళిక

## 1.75 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ

## రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

**కాణిపాకం, జూన్ 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో డంపింగ్ యార్డు లేకుండా చేయడానిని ప్రత్యేక ప్రణాళిక చేపడుతున్నామని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. శనివారం ఆయన కుటుంబసమేతంగా కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా దేవస్థానం అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛంద్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పరిశుభ్రత వ్యర్థా నిర్వహణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతున్నట్లు తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు సూచనలు మేరకు వ్యర్థాలను సమస్యగా కాకుండా వనరుగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సుమారు 1300 కోట్లుతో వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే 8 ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే వ్యర్థాల నుండి రైతులకు ఉపయోగ పడేలా కంపోస్టు తయారీ కేంద్రాలను రాబోయే రెండేళ్ళలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు పట్టాభిరామ్ తెలిపారు. గత ప్రభుత్వంలో 85 లక్షల టన్నుల చెత్తను తొలగించకపోగా ఆ చెత్తపై పన్ను విధించినట్లు తెలిపారు. చిత్తూరు పట్టణంలో మాత్రం 15 ఎకరాల్లో 1.50 లక్షల టన్నుల చెత్తను విడిచిపెట్టినట్లు పట్టాభిరామ్ తెలిపారు. చిత్తూరు డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. అలాగే రాష్ట్రంలో 8 కోట్ల వ్యయంతోఏర్పాటు చేస్తున్న ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ద్వారా భవిష్యత్తులో డంపింగ్ యార్డు అవసరం లేకుండా వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 107 ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్‌లు, 8 వేస్టటు ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



పట్టాభిరామ్‌కు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ చైర్మన్, ఈఓలు

**గణనాధుని సేవలో పట్టాభిరామ్**

రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ శనివారం కుటుంబసమేతంగా కాణి పాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ చైర్మన్ వి.మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే శ్రీవీరాంజనేయస్వామి ఆలయం నవగ్రహ ఆలయంలలో కూడా వారు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వేదమండపంలో ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, తీర్థ, ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు.ఈకార్యక్రమంలో డీపీఓ సుధాకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ విజయ్‌కుమార్, చిత్తూరు మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, హెల్త్ ఆఫీసర్ లోకేష్ తదితరులు పాల్గొనా న్నరు.

# అనూహ్యరద్దీ: విఐపి బ్రేక్, శ్రీవాణి దర్శన కరెంట్ బుకింగ్ కోటా రద్దు

**తిరుమల, జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం వరుససెలవులతో సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు టిటిడి ప్రత్యేక చర్యలు తీసుకుంది. సోమవారం విఐపి బ్రేక్, శ్రీవాణి దర్శన కరెంట్ బుకింగ్ టికెట్ల కోటా రద్దు చేసినట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ప్రకటించారు. తిరుమలలో శనివారం అనూహ్యంగా భారీ సంఖ్యలో భక్తులు చేరుకున్న నేపథ్యంలో సాధారణ భక్తులకు వీలైనంత త్వరగా శ్రీవారి దర్శనం కల్పించడంతో పాటు భద్రత, సౌకర్యాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ టిటిడి యంత్రాంగం నిరంతరం సేవలందిస్తోందని వెంకయ్య చౌదరి తెలిపారు. శనివారం రాత్రి ఆయన పాచికాల్వ గంగమ్మ గుడి సర్కిల్ వద్ద క్యూ లైన్లను పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుమలలో సాధారణ రోజుల్లో సైతం రోజుకు సగటున 85 వేల నుంచి 87 వేల మంది భక్తులకు శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామని, ఇందుకోసం టీటీడీ అధికారులు, ఉద్యోగులు, విజిలెన్స్, పోలీసులు, అన్నప్రసాద విభాగం, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు రాత్రింబవళ్ళు కృషి చేస్తున్నారని తెలిపారు.అయితే శనివారం తిరుమల చరిత్రలోనే అరుదుగా కనిపించే స్థాయిలో లక్షన్నర మందికి పైగా భక్తులు దర్శనం కోసం వేచి ఉన్న పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఇంత భారీ సంఖ్యలో భక్తులు ఒకేసారి రావడంతో అన్నివిభాగాలు సమన్వయంతో పని చేస్తూ,భక్తులకుసమాచారం అందిస్తున్నామన్నారు.

# కోనలో వైభవంగా నృసింహుని కళ్యాణోత్సవం

**రాపూరు (నెల్లూరు), జూన్ 27, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో పెద్ద ఎత్తున శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి దరనానికి వచ్చిన భక్తులతో శనివారం ఆలయ ప్రాంగణం నిండిపోయింది. పెద్ద ఎత్తున భక్తులు కోనకు చేరుకోని తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామున స్వామి వారి మూల మూర్తికి ప్రత్యేకంగా అభిషేకం,గోపూజ, పూలాంగి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారికి ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వైభవంగా స్వామి వారి కళ్యాణాన్ని ఆలయఅర్చక స్వాములు,వేదపండితులు వేదమంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి తిరుచ్చి ఉత్సవం, స్వామి వారికి భక్తులు సమర్పించిన 100 గోడుగులతో, గిరిజన వాయిద్యాల నడుమ వేడుకగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి సౌకర్యాలతో పాటు,క్యూలైన్లలో భక్తులకు మంచినీరు,మజ్జిగ పంపిణీ వంటి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణ నిర్వహించారు. శనివారం స్వామి వారికి భక్తుల ద్వారా రూ. 6,62,829 రాబడి వచ్చినట్లు ఆలయ ఉప కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు. స్వామి వారి నిత్య అన్నదానానికి విరాళల రూపేణా రూ. 1,59,000 లు, శ్రీవారి అభిషేకం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.30,750లు,నిత్య కళ్యాణం ద్వారా రూ.19,664 లు ప్రత్యేక దర్శనం టిక్కెట్లద్వారా రూ.1,25,900లు,దేవస్థానం వసతి ద్వారా రూ.24,000 లు, తలనీలలు 1747 మంది సమర్పించగా తద్వారా రూ. 69,880లు, లడ్డు ప్రసాదాల విక్రయం ద్వారా రూ. 1,93,605లు, పులిహోరా విక్రయం ద్వారా రూ.29,420లు,వాహనాల పూజల ద్వారా రూ.1,925 లు చొప్పున మొత్తం రూ.6,62,829 రాబడి వచ్చినట్లు జనార్ధన్ రెడ్డి తెలిపారు. స్వామి వారి అన్న ప్రసాదాన్ని 2135 మంది స్వీకరించారని, రాత్రి 6 గంటల 30 నిమిషాల వరకు మొత్తం 6,355 మంది భక్తులు స్వామి,అమ్మవార్లను దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ప్రధానార్చకులు పాల్గొన్నారు.

# రొట్టెల పండుగకు భారీ బందోబస్తు

## ఏర్పాట్లు పరిశీలించిన గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠి

## సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు

**నెల్లూరు క్రైమ్, జూన్ 27, ప్రభాతవార్త:** బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ -2026 సందర్భంగా ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠి, జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దర్గా ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, భక్తుల రాకపోకలు, క్యూ లైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులు మరియు సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. రొట్టెల పండుగను ప్రశాంత వాతావరణంలో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతంగా నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఐజీ తెలిపారు. విధుల్లో ఉన్న ప్రతి



పోలీసు సిబ్బంది భక్తులతో మర్యాదపూర్వకంగా, మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. మెయిన్ దర్గా క్యూ లైన్లు, ఘాట్ ఏరియా, గేట్-1, గేట్-2 వైపు నుండి వచ్చే అప్రోచ్ రోడ్లను నిరంతరం పర్యవేక్షించాలని, రోడ్లపై ఎలాంటి అడ్డంకులు లేకుండా భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్ కార్ట్స్ లేదా ఇతర రోడ్ అబ్రస్ట్రక్షన్స్ వల్ల ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.

ప్రధాన ఘట్టమైన గంధ మహోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో బందోబస్తు అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దర్గా పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ప్రాంతాలను 96 సీసీ కెమెరాలు, 26 డ్రోన్ కెమెరాల ద్వారా 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భారీ జనసమ్మర్థాన్ని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య, ఏఆర్ అదనపు ఎస్పీ అప్పారావు, ఏఎస్‌పి దీక్ష, డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసరావు, చంద్రమోహన్, ఇతర పోలీస్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మంత్రి ఆనం

**శ్రీశైలంప్రాజెక్టు,జూన్27,ప్రభాతవార్త:**అష్టదశ శక్తిపీఠం,ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను శనివారం ఏపి దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి శ్రీభ్రమరాంబ, మల్లికార్జునస్వామివార్లను దర్శిం చుకున్నారు.ముందుగా అతిధి గృహం వద్ద నుండి ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్నారు. అక్కడ శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు, అర్చక స్వాములు ఘనంగాస్వాగతం పలికారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఆలయ ప్రవేశం చేసి ప్రత్యేక పూజలు చెసుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకారమండపంలో వేదపండితులు వేధాశీర్వచనం వల్లించగా, అర్చకస్వాములు తీర్థ ప్రసాదాలను అందజేసారు. తదుపరి ఆలయ ఈఓ శేషవస్త్రములతో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను బహూకరించారు.తదుపరి భక్తుల సౌకర్యాలపై అధికారులకు కీలక ఆదేశాలు జారి చేసారు. ముఖ్యంగా మల్లన్న ధర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదే విదంగా దర్శన ఏర్పాట్లు,త్రాగునీరు. పారిశుధ్యం,క్యూలైన్ల



నిర్వహానపై అధికారులతో సమీక్షించారు.ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులను స్వయనా కలసి ముచ్చటించారు. శ్రీశైలదేవస్థానం ఉద్యోగుల కోరకు నూతనంగా నిర్మించిన వసతి గృహాలను సందర్శించారు.అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ ఉద్యోగల కోరకు ఏర్పాటు చేసిన వసతి గృహ సముదాయంలోకి శ్రీశైలం నుండి సుండిపెంటకు తరలించే ప్రక్రియ త్వరలోనే చేయడం జరుగుతుందని అన్నారు.మాస్టర్ ప్లాన్ త్వరలోనే క్లియర్ అవుతుందని చెప్పారు.దేవస్థానంకు కావాలసిన భూమి కోరకు అటవీశాఖ నుండి గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుండి కొంత భూమి అవసరము అవుతుందని దేశ ప్రధాని నరేంద్రమోదీ శ్రీశైలం వచ్చినప్పుడు లేఖను అందిస్తూ ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి వివరించడం జరిగిందని చెప్పారు.శ్రీశైలం అభివృద్ధికి సహాకరించాలని తెలియపరచినట్లు అన్నారు.

MN 11 common gnt vij_MN 11 common gnt vij.qxd 28-06-2026 AM 01:18 Page 1



# కొండపై భక్తుల ఆకలికేకలు

## తిరుమలలో కాటేజీల వద్ద పూర్తిగా నిండిన జనం మంచినీరు, అన్నప్రసాదాల కోసం పడిగాపులు



తిరుమలలో సి,డిటైప్ వద్ద ఖాళీస్థలాల్లో విశ్రాంతి తీసుకుంటున్న భక్తులు

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఆకలి అనేది తెలియకుండా భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తున్న టిటిడి అందుకు భిన్నంగా భక్తజనసంద్రంగా మారిన తిరుమలలో భక్తులకు అన్నప్రసాదాలు అందక ఆకలికేకలతో అలమటిస్తున్నారు. కనీసం తాగడానికి మంచినీళ్లు కూడా సరఫరా చేయడంలేదని వాపోతున్నారు. వెలుపల గోగర్భమ్ వరకు వ్యాపించిన క్యూలైన్లలోనే ఈ పరిస్థితి గాక కొండపై మొత్తం సి టైప్,డి టైప్ క్వార్టర్స్,ఉద్యావనాలు, ఖాళీస్థలాల్లో వేచివుంటున్న వేలాదిమంది భక్తుల దీనగాథ ఇదీ.

తిరుమలలో భక్తుల సౌకర్యార్థం తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం, పిఎసి 4,పిఎసి 5లలో నిరంతరాయంగా అల్పాహారం, అన్నప్రసాదాలు పంపిణీ చేస్తారు. ఇక వెలుపల ఉన్న భక్తుల కోసం రాంభగీచా విశ్రాంతి గృహాల ప్రాంతం, సుదర్శన్ ,గోవర్ధన్‌సత్రాలు, ఎఎన్‌సి కాటేజీలసమీపంలో ఫుడ్‌కౌంటర్లు నడుపుతూ కలిపిన సాంబారు అన్నం శ్రీవారి సేవకులు భక్తులకు అందిస్తున్నారు. ఇక్కడ భక్తులే స్వయంగా వెళ్ళి సాంబారు అన్నం అందుకుని తినాల్సి ఉంది. రోజువారీగా 2లక్షలమంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తుంటారు. అయితే గత వేసవిసెలవుల అనంతరం వారాంతం వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో దేవదేవుడి దర్శనం కోసం భారీగా భక్తులు కొండకు తరలివస్తున్నారు. వీరిలో తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాల భక్తులు అధికశాతమంది ఉన్నారు.

శ్రీవారి దర్శనానం తరం,దర్శనానికి ముందు వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోకి వెళ్ళినా, పిఎసి 4వెళ్ళినా భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్నారు. అయితే శనివారం అనూహ్యంగా నిండిన కొండపై భక్తులు ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు పొందిన వారితోబాటు ఎటువంటి టోకెన్లు లేని భక్తులు కూడా కొండంతా నిండిపోయారు. శనివారం టోకెన్లు పొందిన భక్తులకు ఆదివారం ఉదయం 11గంటల నుండి రాత్రివరకు దర్శనం సమయం కేటాయించారు. కొండపైకి తరలివచ్చిన భక్తులకు వసతి గదులు కూడా లభించకపోవడంతో ఎక్కడబడితే అక్కడ కాటేజీల మధ్య, విశ్రాంతి గృహాల వద్ద, ఖాళీస్థలాల్లో, పార్కుల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. వీరికి కనీస సౌకర్యాలు మాత్రం అందడం గగనమే. వెలుపల క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్తులకు కూడా సకాలంలో అన్నప్రసాదాలు అందడంలేదని పలువురు భక్తులు మీడియాతో వెల్లడించారు. అయితే శనివారం అనూహ్యంగా కొండంతా భక్తులు నిండిపోవడంతో వారికి అన్నప్రసాదాలు, తాగునీరు అందించలేని పరిస్థితిలో టిటిడి ఉంది. ఇలా ఎక్కడ బడితే అక్కడ విశ్రాంతి తీసుకుంటే అన్నప్రసాదాలు ఎలా పంపుతామనేది కొందరు వాదన. ఈ నేపథ్యంలో ఫుడ్‌కౌంటర్లు అందు బాటులో లేని ప్రాంతాల్లో శనివారం కొండంతా భక్తులు నిరీక్షిస్తున్నారు. పలు కాటేజీలు, విశ్రాంతి గృహాల ప్రాంతాల్లో ,ఖాళీస్థలాల్లో నిండిపోయారు. అయితే వీరికి తాగునీళ్లు, అన్నప్రసాదాలు అందించడం గగనంగా మారింది. రోజువారీగా 2లక్షలమంది నుండి 2.30లక్షల మంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తుండటం విశేషం.తిరుమలలో నిరంతరాయంగా ఉదయం 8.30గంటల నుండి రాత్రి 11గంటల వరకు వెంగమాంబ అన్నప్రసాద భవనంలో నాణ్యమైన అన్నంతోబాటు సాంబారు, రసం, మజ్జిగ, చక్కెరపొంగలి, తాళింపు(కర్రీ)ని, మసాలవడ రుచికరంగా వడ్డిస్తున్న విషయం తెలిసిందే.

దాతలు కూడా అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరివిగా విరాళాలందిస్తున్నారు. ప్రస్తుతం 2,500 కోట్లరూపాయలపైగానే ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు నిధులు డిపాజిట్లురూపంలో ఉన్నాయి. దీనిద్వారా వచ్చే వడ్డీతోనే ప్రతిరోజూ భక్తులకు నాణ్యమైన రుచికరంగా, శుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్నారు.

అయితే నిండిన కొండంతా భక్తులకు మాత్రం ఆకలి తీర్చడంలో టిటిడి అన్నప్రసాదం విభాగం ముందుచూపు లేకపోవడం విచారకరం. రోజువారీగా 14 టన్నుల బియ్యం, 8టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. ఇప్పుడు వెలుపల ఖాళీస్థలాల్లో, కాటేజీల వద్ద నిరీక్షిస్తున్న భక్తులు పస్తులతో దేవుడి దర్శనానికి వేచివుండటం కొసమెరుపు.

## న్యూటన్స్ క్యాంపస్ ఎంపికల్లో అయిదుగురికి ఉద్యోగాలు

మాచర్ల, జూన్ 27 ప్రభాతవార్త: మాచర్ల మండల పరిధిలోని న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన క్యాంపస్ డ్రైవ్‌లో అయిదుగురు విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి తెలిపారు. బెంగళూరుకు చెందిన అర్షిత్ గ్రూప్ కంపెనీ నిర్వహించిన డ్రైవ్‌లో నెలకు 4 లక్షల ప్యాకేజీతో అయిదుగురు ఉద్యోగాలు సాధించినట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, కళాశాల అకడమిక్ డైరెక్టర్ జున్నా చక్రధర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఎస్.నరసింహారావు, వైస్ ప్రిన్సిపల్ బి.నరసింహారావు, టీపీఓ వైవీ రాజారెడ్డి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.



## నేడు పల్స్ పోలియో

పిడుగురాళ్ల, జూన్ 27 ప్రభాతవార్త : మండల పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలింగ్ కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయనున్నారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని వైద్యాధికారులు సూచించారు.

## చీఫ్ ఫార్మసీ ఆఫీసర్‌గా కోటేశ్వరరావు



పిడుగురాళ్ల, జూన్ 26 ప్రభాతవార్త : పిడుగురాళ్ల పట్టణానికి చెందిన గుదె కోటేశ్వరరావు శనివారం పిడుగురాళ్ల గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ చీఫ్ ఫార్మసీ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. యూనియన్ తరంగ ఫార్మసీ ఉద్యోగులకు ఆయన చేసిన కృషి స్లాగనీయం. రానున్న రోజుల్లో పల్నాడు ప్రాంతంలో ఉన్న పిడుగురాళ్ల జీహెచ్ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తారని, ఫార్మసీ ఉద్యోగుల అభ్యున్నతికి పాటుపడతారని ఆసుపత్రి సూపరింటెండెంట్ గౌరీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ విజయలక్ష్మి, లక్ష్మీకుమారి, ఫార్మసీ ఆఫీసర్ ముంజంపల్లి శివకుమార్, వినోద్, నాగరాజు, మానస, బిందు, సుచిత, వాణి తదితరులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమంలో పాల్గొన్న నిఖిల్‌బాబు



పిడుగురాళ్ల, జూన్ 27 ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా జరుగుతున్న సర్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 8వ వార్డులో 287 బూత్‌లో ఓటరుగా ఉన్న టీడీపీ యువనేత యరపతినేని నిఖిల్‌బాబును బీఎల్‌వో అరుణాబాయి, టీడీపీ బీఎల్ఏ మూధావత్ సామానాయక్, వార్డు ఇన్‌చార్జి మైనార్టీ విభాగ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీతో కలిసి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, నాగమణిల 2002 ఓటర్ లిస్టుకు మ్యాపింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో 286, 287 బూత్ కన్వీనర్‌లు షేక్ అబ్దుల్ రసూల్, మూధావత్ సామానాయక్, పఠాన్ మదీనా, బీఎల్‌వోలు అరుణబాయి, శివ, వడ్డపల్లి సర్వేశ్వరరావు, కనిగిరి శ్రీను, గండికోట వెంకటేశ్వర్లు, లెక్కల వెంకటేశ్వర్లు, తెల్లబాటి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమంపై సమీక్ష



గురజాల, జూన్ 26 ప్రభాతవార్త : పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్ కార్యక్రమంపై కమిషనర్ శివన్నారాయణ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సవరణల ప్రక్రియను డ్రైవ్ మోడల్‌లో వేగవంగం చేయాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, తక్షణ డివిజలైజేషన్, డ్రైవ్ మోడ్ తదితర వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## లింగా కోటయ్యకు నివాళులు!



కారంపూడి, జూన్ 27 ప్రభాతవార్త: మండల పరిధిలోని పెదకొదమగుండ్ల గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు లింగా కోటయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గ్రామానికి చేరుకుని కోటయ్య పార్థీవ దేహానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే వెంట టీడీపీ సీనియర్ నాయకులు పంగులూరి అంజయ్య, కొంగర లక్ష్మీనారాయణ, చప్పిడి రాము, మునిగోటి సత్యనారాయణ, కోదాటి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## లాక్‌ఔట్ ప్రచార నేపథ్యంలో కార్మికుల ఆందోళన
### 29న శ్రీచక్ర యాజమాన్యం కీలక సమావేశం

కారంపూడి, జూన్ 27 ప్రభాతవార్త: మండల పరిధిలోని శ్రీచక్ర సిమెంటు ఫ్యాక్టరీ త్వరలో మూడపడుతుందన్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో శ్రీచక్ర సిమెంటు ఫ్యాక్టరీ యాజమాన్యం జులై 1 నుంచి ఫ్యాక్టరీలో లాక్‌ఔట్ ప్రకటిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే శ్రీచక్ర సిమెంట్స్ స్థానిక అధికారులు, కార్మికులకు సమాచారం అందజేసింది. అంతేకాకుండా కార్మికుల వద్ద ఉన్న మెటీరియల్‌ను కూడా స్టోర్‌రూమ్‌లో అప్పజెప్పాలని, క్వార్టర్స్‌లో ఉండే కార్మికులు కూడా ఖాళీ చేయాలని సూచించారు. దీంతో యాజమాన్యం లాక్‌ఔట్ దిశగా అడుగులు ముందుకు వేస్తున్నట్లు తెలుస్తుంది. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా అకస్మాత్తుగా లాక్‌ఔట్ ప్రకటిస్తే సుమారుగా 450 కార్మిక కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంది. కార్మికులు, ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం యాజమాన్యం లాక్‌ఔట్ ప్రకటించే సమయంలో మూడు నెలలు ముందుగా కార్మికులకు నోటీసు ద్వారా తెలియజేయాలి. ఎలాంటి నోటీసు లేకుండా అర్థంతరంగా యాజమాన్యం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం కార్మిక చట్టాలకు వ్యతిరేకం అని కొందరు కార్మికులు మీడియా దృష్టికి తీసుకెళ్లారు. యాజమాన్యం చర్యల నేపథ్యంలో కార్మికులు ఆందోళన చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. దీనిపై శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యం కూడా ఈ నెల 29న కార్మికులు, ఉద్యోగులతో కీలక సమావేశం జరపనున్నట్లు విశ్వసనీయ సమాచారం.



## విధుల్లోకి రండి.. జీతాలు చెల్లిస్తాం
### పారిశుద్ధ్య కార్మికులతో చర్చలు జరిపిన జిల్లా పంచాయతీ అధికారి

కారంపూడి, జూన్ 27 ప్రభాతవార్త: కారంపూడి మేజర్ గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత 14 నెలలుగా గ్రామ పంచాయతీ అధికారులు జీతాలు చెల్లించకపోవడంతో ఇటీవల ఆందోళన చేపట్టి విధులకు రాకపోవడంతో పంచాయతీ అధికారులు శనివారం స్థానిక గ్రామ సచివాలయంలో చర్చలు జరిపారు. విధులకు రండి.. జీతాలు చెల్లిస్తామని జిల్లా పంచాయతీ అధికారి ఎస్వీ నాగేశ్వరరావు కార్మికులతో చర్చించారు. జీతాలు చెల్లించాలంటే ఇప్పటి వరకు ఆన్‌లైన్ ఎందుకు చేయించుకోలేదని ప్రశ్నించారు. ప్రతి పారిశుద్ధ్య కార్మికుడు ఆధార్, పాన్‌కార్డు, తదితర పత్రాలతో వెంటనే ఆన్‌లైన్ చేయించుకోవాలని ఆదేశించారు. ఈ నెల 29న కార్మికులకు కొంతకాలపు జీతాలు చెల్లిస్తామని జిల్లా పంచాయతీ అధికారి కార్మికులకు తెలిపారు. గతంలో పారిశుద్ధ్య కార్మికులు జీతాలు చెల్లించాలని జిల్లా కలెక్టరు దృష్టికి కూడా తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ పారిశుద్ధ్య కార్మికులకు జీతాలను తక్షణమే చెల్లించాలని గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించినా ఫలితం శూన్యం. కార్మికులు కూడా మరికొంతకాలం స్థానిక అధికారులతో కూడా చర్చలు జరిపారు. ఎట్టకేలకు రోడ్డెక్కిన కార్మికులతో అధికారులు చర్చలకు దిగి వచ్చారు. జీతాలు చెల్లించే విధంగా ఒప్పందం కుదిరినట్లు తెలుస్తుంది. కార్యక్రమంలో డివిజనల్ డెవలప్‌వమెంట్ ఆఫీసర్ గబ్రూనాయక్, ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, కార్యదర్శులు కసిన్యానాయక్, కోటేశ్వరరావు నాయక్, కార్మికులు పాల్వాయి ప్రభుదాసు, ఆనంద్, యేసుపాదం, దేవదానం తదితరులు ఉన్నారు.

**కార్యదర్శులు పద్ధతులు మార్చుకోండి : డీపీఓ**

గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ పద్ధతులు మార్చుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరరావు అన్నారు. గ్రామ పంచాయతీలకు అందుబాటులో ఉండి సచివాలయ సిబ్బంది పనితీరును పరిశీలించాలన్నారు. సచివాలయానికి రాకపోవడంతో కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదులు వస్తున్నాయని, పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. పద్ధతులు మార్చుకోకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## జూలై 4న రేపల్లెలో దళిత క్రైస్తవుల సదస్సు



రేపల్లె, జూన్ 27, ప్రభాతవార్త:దళిత క్రైస్తవుల మహాసదస్సు జూలై 4న రేపల్లె పట్టణంలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.శనివారం స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ భవన్‌లో జరిగిన సదస్సులో మహాసదస్సుకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళిత క్రైస్తవులపై దాడులు పెరిగాయని,ఎస్సీ సర్టిఫికెట్లను ప్రభుత్వం రద్దు చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షణ,రాజ్యాంగబద్ధ హక్కుల సాధన,భవిష్యత్ కార్యాచరణపై సదస్సులో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ సదస్సులో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ,ఐఆర్ఇఎఫ్ బిషప్ డాక్టర్ రెబ్బా ఇమ్మానియేల్,రిటైర్డ్ ఐఎఎస్ అధికారి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె ఎస్సీఎస్టీబిసిమైనార్టీ సమైక్య సంఘం అధ్యక్షుడు డి.సాంబశివరావు,బాపట్ల జిల్లా దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు వాగోలు బాబూరావు,ఫాస్టర్లు కె.లారెన్స్, కె.శామ్యూల్,విజయరాజు, జక్రయ్య,రెబ్బా జాన్‌పాల్,సిహెచ్.మణిలాల్,కె.ఆశీర్వాదం,ఎమ్మార్పీఎస్ నాయకులు బి.భాస్కరరావు,దున్న రాబర్ట్,కిషోర్,ఆలూరు బిక్షాలు తదితరులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలులో పల్స్‌పోలియో ర్యాలీ

రేపల్లె, జూన్ 27, ప్రభాతవార్త:భట్టి ప్రోలులో ఆదివారం జరిగే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం ర్యాలీ నిర్వహించారు. 29,30 తేదీలలో ఇంటింటికీ తిరిగి పల్స్ పోలియో చుక్కలు వేస్తామని ర్యాలీలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భట్టి ప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎం.తాజ్,డాక్టర్ ఇమ్రాన్ భాషా,సిహెచ్‌వో మంగరాజు,ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# అటవీ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యానికి పెద్దపీట

## ఏలూరు అటవీ అభివృద్ధి సంస్థ సర్వసభ్య సమావేశంలో కీలక నిర్ణయాలు




**ఏలూరు, జూన్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** అడవుల సంరక్షణ, అభివృద్ధిలో వన సంరక్షణ సమితుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఏలూరు అటవీ అభివృద్ధి సంస్థ సర్వసభ్య సమావేశం నిర్ణయించింది. ఈ మేరకు శనివారం ఏలూరులోని జిల్లా అటవీ శాఖాధికారి కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి రాజమహేంద్రవరం ప్రధాన అటవీ సంరక్షణ అధికారి జ్యోతి, జిల్లా అటవీ శాఖాధికారి, వివిధ వన సంరక్షణ సమితుల ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో పునరుత్పత్తి పథకం కింద చేపడుతున్న పనులు, వెదురు, నీలగిరి, టేకు తోటల నరికివేత కార్యక్రమాలకు ఆమోదం తెలిపారు. వన సంరక్షణ సమితుల సభ్యులకు అందాల్సిన ఆదాయ వాటా పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించారు. అలాగే నరికివేత ఖర్చులు, పునరుత్పత్తి పనులు, సభ్యులకు చెల్లించాల్సిన వాటాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం విడుదల చేయాలని తీర్మానించారు. పర్యావరణ పర్యాటకం, నగర వనాలు, ప్రధాన అటవీ ప్రాంతాల అభివృద్ధి, అటవీ కార్యాలయాల్లో సమావేశ మందిరాల ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఎజెండాలో చేర్చారు. ధవళేశ్వరంలో కలప, వెదురు

**అభివృద్ధి కేంద్రానికి ఆమోదం:** ఉప ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న కలప, వెదురు ఆధారిత అభివృద్ధి కేంద్రాన్ని రాజమహేంద్రవరం ధవళేశ్వరంలోని ప్రభుత్వ కలప కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. దీని ద్వారా వెదురు, కలప ఆధారిత ఉత్పత్తుల తయారీతో పాటు స్థానిక గిరిజనులు, గ్రామీణ యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు.

**వెదురు ఆధారిత ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యం**

వెదురు నరికివేత పనుల్లో గ్రామస్థులు, వన సంరక్షణ సమితుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రత్యేక ప్రయోగాత్మక ప్రాజెక్టు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. దీనివల్ల సభ్యులకు ఆర్థిక లబ్ధి చేకూరేలా అవగాహన కల్పించారు.

**రెండు నెలల్లో నరికివేతలకు అనుమతులు**

న్యాయస్థానాల్లో కేసులు ఉన్నాయనే కారణంతో పనులు నిలిపివేయబోమని అధికారులు స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న నూజివీడు, చాట్రాయి ప్రాంతాల ప్రతిపాదనలను పరిశీలించి, రాబోయే రెండు నెలల్లో అవసరమైన అనుమతులు పొంది నరికివేత పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**అడవుల రక్షణలో సమితుల బాధ్యత**

అడవులపై ఆక్రమణలు జరగకుండా కాపాడాల్సిన బాధ్యత పూర్తిగా వన సంరక్షణ సమితులదేనని అధికారులు స్పష్టం చేశారు. సమితులు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ అటవీ భూముల పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.

**రూ.40 కోట్ల ఆదాయ లక్ష్యం:** జిల్లాలో ప్రస్తుతం మొత్తం 97 ప్లాంటేషన్లు ఉండగా, వాటి ద్వారా సుమారు రూ.40 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని సమావేశంలో వెల్లడించారు. ఇందులో వన సంరక్షణ సమితుల వాటా సుమారు రూ.20 కోట్ల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ నిధులను గ్రామాభివృద్ధి, సామాజిక అవసరాలు, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే శాశ్వత పనుల కోసం వినియోగించాలని జిల్లా అటవీ శాఖాధికారి సూచించారు. సమావేశంలో చర్చించిన అన్ని అంశాలకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.



## పుణ్యక్షేత్రంలో భక్తి శ్రద్ధలతో నగర సంకీర్తన

**తిరుపతి,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో శనివారం తెల్లవారుజామున భక్తి పారవశ్యంలో మునిగిపోతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిస్తున్నారు. భజన మండలి సభ్యులు శనివారం వేకువజామున నిర్వహించిన నగర సంకీర్తన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తులు సంప్రదాయ వస్త్రధారణలో, నుదుటిపై గోవింద నామాలతో గోవిందరాజస్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి శ్రీహరి నామస్మరణల మధ్య మేళతాళాలు, మంగళ వాయిద్యాల నాదంతో నగర సంకీర్తన ఘనంగా ప్రారంభ మైంది."గోవింద.. గోవింద.." అంటూ మారుమోగే నామసంకీర్తనతో తిరుపతి వీధులన్నీ భక్తి భావంతో నిండిపోయాయి. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు, ప్రముఖ ప్రవచనకర్త చంద్రమౌళి, మునినాథరెడ్డి, భాస్కరాచారి, జ్యోతి, వాసుదేవ రెడ్డి, గుండాల గోపీనాథ్‌రెడ్డి,, అన్నూరు మునిరత్నమాచారి, పురుషోత్తమ యాదవ్, రాజేంద్రన్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి , అరుణమ్మ, జయమ్మ, విజయ కుమారి, అమరావతి, శ్రావణి, పావని, తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీనోట్లు చెల్లవని చేస్తున్న ప్రచారం అవాస్తవం

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వివరణ

**ముంబయి,జూన్ 27:** మహాత్మా గాంధీ సిరీస్‌లోని 2005కు ముందు ముద్రించినరూ.10, రూ.20, రూ.50, రూ.100 నోట్లు జూన్ 30 తర్వాత చెల్లవంటూ ప్రచారం జరుగుతోంది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వాటిని స్వీకరించదంటూ సోషల్ మీడియాలో ఓ మెసేజ్ వైరలవుతోంది. దీంతో పాత నోట్లు ఉన్నవారిలో ఆందోళన నెలకొంది.

ఈ ప్రచారంపై బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర అధికారికంగా స్పందించింది. తమ పేరుతో ప్రచారంలో ఉన్న సమాచారం పూర్తిగా అవాస్తవమని, అలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు తన అధికారిక ఫేస్‌బుక్ ఖాతాలో వివరణ ఇచ్చింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కూడా 2005కు ముందు ముద్రించిన మహాత్మా గాంధీ సిరీస్ నోట్లు ఇప్పటికీ చట్టబద్ధమైన కరెన్సీయేనని గతంలోనే స్పష్టం చేసింది. 2015లో వాటి చలామణి తగ్గిందని, అవసరమైతే వాటిని కొత్త నోట్లతో మార్చుకోవచ్చని సూచించింది. కానీ ఆ నోట్లను రద్దు చేస్తున్నట్లు ఎప్పుడూ ప్రకటించలేదు. కొత్త నోట్లలో అధునాతన భద్రతా ఫీచర్లు ఉండటంతో నకిలీ నోట్లను అరికట్టడం సులభమవుతుందని మాత్రమే ఆర్‌బీఐ పేర్కొంది. పాత నోట్లు చెల్లవన్న ప్రచారానికి ఎలాంటి ఆధారాలు లేవని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మరోసారి స్పష్టం చేసింది. ప్రజలు సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దని సూచించింది. అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని తెలిపింది.

# అభివృద్ధిపథంలో రేపల్లె నియోజకవర్గం

## -రెండేళ్లలో రూ.1845 కోట్ల అభివృద్ధి

రేపల్లె-ప్రభాతవార్త: 1955లో రేపల్లె నియోజకవర్గం ఆవిర్భవించాక మునుపెన్నడూ ఆశించిన స్థాయిలో జరగని అభివృద్ధి రెండు సంవత్సరాల కూటమి పాలనలో రూ.1845 కోట్లతో సాధించిన అభివృద్ధికి కారకులైన స్థానిక శాసనసభ్యుడు,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,పర్యవేక్షిస్తున్న అనగాని శివప్రసాద్‌లు ప్రజాదరణ పొందుతున్నారు.2014,2019,2024 ఎన్నికలలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచిన అనగాని సత్యప్రసాద్‌కు కూటమి ప్రభుత్వంలో కీలకమైన రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్,స్టాంప్స్ శాఖ మంత్రి పదవి లభించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అత్యంత విశ్వాసపాత్రుడుగా ఉంటూ విస్తృతంగా పర్యటిస్తూ రా ష్ట్రాభివృద్ధితో పాటు రేపల్లె నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమం,అభివృద్ధికి కృషి చేస్తున్నారు.గత వైకాపా ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తున్నారు.రేపల్లె నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేయిస్తూ అభివృద్ధి పనులు సజావుగా పూర్తయ్యేందుకు సోదరుడు అనగాని శివప్రసాద్‌కు పర్యవేక్షణా బాధ్యతలను సత్యప్రసాద్ అప్పజెప్పారు.రాష్ట్రంలోనే అభివృద్ధిపరంగా రేపల్లె నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా నిలబెట్టేందుకు అన్నదమ్ములు అనగాని శివప్రసాద్,అనగాని సత్యప్రసాద్‌లు శక్తివంచనలేకుండా కృషి చేస్తున్నారు.నియోజకవర్గంలోని ప్రభుత్వ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు సవ్యంగా జరిగేలా,వివిధ ప్రభుత్వ,సామాజిక కార్యక్రమాలలో, నియోజకవర్గ అభివృద్ధికి స్థానిక నేతలు,ప్రజాప్రతినిధులతో కలిసి అనగాని శివప్రసాద్ చురుకుగా పాల్గొంటున్నారు. ప్రతి వారం ప్రజాదర్బార్ నిర్వహిస్తూ ప్రజా సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరిస్తూ పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి చెందుతున్నారు. ప్రధానంగా రేపల్లె నియోజకవర్గంలోని ప్రజలు శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించే చర్చించుకుంటున్నారు.





**రెండేళ్ళ ప్రగతిపైనే అందరి దృష్టి..** కూటమి ప్రభుత్వ రెండేళ్ళ పాలనలో రేపల్లె నియోజకవర్గంలోని 42,696 మందికి పెన్షన్ల రూపంలో రూ.447.60 కోట్లు ఖర్చు చేశారు.తల్లికి వందనం పథకం కింద అర్హులైన 27 వేల 203 మందికి రూ.35 కోట్ల 36 లక్షలు చెల్లించారు.రేపల్లె,చెరుకుపల్లి, నగరం,నిజాంపట్నం మండలాల్లోని 28,634 మంది రైతులకు పంట పెట్టుబడి సహాయంగా రూ.57 కోట్ల 26 లక్షలు చెల్లించారు.నియోజకవర్గంలోని 2342 డ్వాక్రా గ్రూపులకు రూ.324 కోట్ల 24 లక్షల ఆర్థిక సహాయం అందిందింది.సముద్రంలో వేట నిషేధకాలానికి సంబంధించి 15,643 మంది మత్స్యకారులకు రూ.31 కోట్ల 28 లక్షల మత్స్యకార భృతి చెల్లించారు.ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 1470 మందికి వైద్యఖర్చుల కోసం రూ.16 కోట్ల 20 లక్షల ఆర్థిక ప్రయోజనాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్ అందించారు.3931 స్వయం సహాయక గ్రూపులకు స్త్రీ నిధి,బ్యాంకు లింకేజీ ద్వారా రూ.419 కోట్ల 50 లక్షలు మంజూరు చేశారు.రేపల్లె నియోజకవర్గంలోని 1054 మంది ఆటో డ్రైవర్లకు రూ.కోటి 55 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో భాగంగా రూ.7 కోట్ల 74 లక్షల విలువైన ఉచిత సోలార్ ప్యానెల్స్‌ను 992 ఇళ్ళపై ఏర్పాటు చేయించారు.రేపల్లెలో రహదారులు,మురుగునీటి పారుదల వ్యవస్థ,అల్ట్రా మోడ్రన్ పార్కులు వంటి మౌలిక సదుపాయాల కోసం రూ.88 కోట్లు ఖర్చు చేశారు.రాబోయే 3 సంవత్సరాలలో రేపల్లె మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దటమే తన సంకల్పమని సత్యప్రసాద్ ప్రకటించారు.చెరుకుపల్లి,నగరం మండలాల రెవెన్యూ కార్యాలయాల అధునాతన భవన నిర్మాణాల కోసం రూ.కోటి 80 లక్షలు మంజూరు చేయించారు.రేపల్లె నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధి కోసం రూ.5 కోట్ల 70 లక్షల సిపిఎఫ్ నిధులను విడుదల చేయించారు.రూ.25 లక్షల డిఎంఎఫ్ నిధులతో రేపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధునీకరణకు చర్యలు తీసుకున్నారు.రేపల్లె పట్టణంలో విద్యుత్ సరఫరా హెచ్చు తగ్గులు లేకుండా ఉండేందుకు రూ.7 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి మంత్రి అనగాని సత ్యప్రసాద్ చర్యలు తీసుకున్నారు.తాగునీటి వ్యవస్థను పూర్తిస్థాయిలో మెరుగుపర్చేందుకు రూ.69 కోట్లు నిధులు కేటాయించారు.రేపల్లె-గంగడిపాలెం డబుల్ రహదారి నిర్మాణానికి రూ.49 కోట్లు ఖర్చు చేస్తున్నారు.నియోజకవర్గంలో 745 గోకులం షెడ్ల నిర్మాణం కోసం రూ.15 కోట్ల నిధులను కేటాయించారు.రూ.76 కోట్ల వ్యయంతో ఆర్అండ్‌బి రహదారుల అభివృద్ధి జరుగుతోంది.రూ.20 కోట్ల ఎంజిఎన్ఆర్ఇజిఎస్,నాబార్డు నిధులతో బీటి రహదారుల నిర్మాణ పనులు పూర్తయ్యాయి.

28-06pg10_28-06pg10.qxd 27/Jun/26 11:19 PM Page 1






## దాయాది పాకిస్థాన్‌ను 7-1 గోల్స్‌తో
# చిత్తు చేసిన భారత్

**లండన్, జూన్ 27:** భారత హాకీ వీరులు... నాలుగు రోజుల వ్యవధిలో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను మరోసారి చిత్తుచేసింది.లండన్‌లో జరుగుతున్న ఎఫ్ఐహెచ్ పురుషుల ప్రొ హాకీ లీగ్ టోర్నీలో శనివారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో భారత్... 7-1 గోల్స్ తేడాతో పాక్‌పై ఘనవిజయం సాధించింది. ఈ వారం మొదట్లో 4-3తో నెగ్గిన భారత్... ఈసారి కూడా మరీ చిత్తుగా ఓడించింది.

మ్యాచ్ ఆరంభం నుంచి భారత్ హాకీ ప్లేయర్లు దూకుడుగా ఆడితే తొలి క్వార్టర్‌లో పాక్ ఆధిక్యం ప్రదర్శించింది. తొమ్మిదో నిమిషంలోనే భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించగా, దాన్ని హర్మన్‌ప్రీత్ సింగ్ గోల్‌గా మలచడంలో విఫలమయ్యాడు. మరో నాలుగు నిమిషాలకే పాక్ పాకెచ్చింది. 13వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను అబ్రార్ అఫ్జల్ గోల్‌గా మలిచి పాక్‌కు 1-0 ఆధిక్యం అందించాడు. మ్యాచ్ మొత్తంలో పాక్ సాధించిన ఏకైక గోల్ ఇదే.

తొలి క్వార్టర్ పాక్ ఆధిక్యం చాటగా.. ఆ తర్వాత లీడ్ అంతా భారత్‌దే. 20వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను సుఖ్‌జీత్ సింగ్ గోల్‌గా మలచగా, మరో ఆరు నిమిషాలకు లభించిన పెనాల్టీ కార్నర్‌ను హర్మన్‌ప్రీత్ సింగ్ గోల్ చేశాడు. మొత్తంమీద తొలి 30 నిమిషాల్లోనే భారత్‌కు ఆరు పెనాల్టీ కార్నర్లు లభించగా, రెండింటిని మాత్రమే గోల్‌గా మలిచింది.

ఇక మూడో క్వార్టర్ నాలుగో నిమిషంలో లభించిన మరో పీసీని వైస్ కెప్టెన్ హార్దిక్ సింగ్ గోల్‌గా మలిచాడు. మరో నిమిషం తర్వాత సుఖ్‌జీత్ అందించిన పాస్‌ను రివర్స్ ఫ్లిక్‌తో అభిషేక్ అద్భుతంగా గోల్ సాధించాడు. ఇక 44, 54 నిమిషాల్లో లభించిన బ్యాక్ టు బ్యాక్ పెనాల్టీ కార్నర్లను రాజ్‌కుమార్ పాల్, దిల్‌ప్రీత్ సింగ్ గోల్ చేశారు. దీంతో భారత్ తిరుగులేని 7-1 గోల్స్‌తో దాయాది పాక్‌పై విజయం అందుకుంది. ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు 15 మ్యాచ్‌లను పూర్తి చేసుకున్నాయి. 17 పాయింట్లతో భారత్ 7వ స్థానంలో ఉండగా... ఆడిన 15 మ్యాచ్‌ల్లోనూ ఓడిన పాక్ అట్టడుగుస్థానంలో కొనసాగుతోంది. భారత్ తమ చివరి మ్యాచ్‌ను నేడు ఇంగ్లండ్‌తో ఆడనుంది.



## యుఎస్ ఓపెన్‌లో భారత్ షట్లర్ల జోరు

**కాలిఫోర్నియా, జూన్ 27:** యూఎస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు జోరు చూపుతున్నారు. యువ షట్లర్ రౌనక్ చౌహాన్ సంచలనం సృష్టించాడు. కిదాంబి శ్రీకాంత్ తో కలిసి పురుషుల సింగిల్స్ విభాగంలో సెమీస్‌కు దూసుకెళ్లాడు. మహిళల సింగిల్స్‌లోనూ దేవిక సిహాగ్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 18 ఏళ్ల యువ షట్లర్ రౌనక్ చౌహాన్ సంచలనాల మోత మోగిస్తున్నాడు.ప్రీక్వార్టర్ ఫైనల్లో టాప్ సీడ్, 6వ ర్యాంకర్ టియెన్ చెన్‌ను వరుస గేమ్‌ల్లో ఓడించిన రౌనక్... క్వార్టర్స్‌లోనూ అదే దూకుడు చూపాడు. కేవలం 38 నిమిషాల్లోనే ఇజ్రాయెల్ టాప్ ప్లేయర్ మిషా జిల్బెర్‌మన్‌ను చిత్తు చేశాడు. వరుస గేమ్‌ల్లో 23-21, 21-11 తేడాతో విజయం సాధించి తొలిసారి మెగా టోర్నీ సెమీస్‌లో అడుగు పెట్టాడు.

ఇక ఏస్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్ మూడు సెట్ల హోరాహోరీ పోరులో చైనీస్ తైపీ ఆటగాడు లియావో జైపు పై గెలుపొందాడు. తొలి గేమ్‌ను నెగ్గిన శ్రీకాంత్... రెండో గేమ్‌లో తలవంచుకున్నాడు. ఇదే అదనుగా లియావో 21-12తో నెగ్గి సమవుజ్జీగా నిలిచాడు. ఇక ఫలితం తేల్చే మూడో గేమ్‌ను 21-18తో ముగించి... నాలుగో సీడ్ ఒకిమోటో(జపాన్)తో సెమీస్ పోరుకు సిద్ధమయ్యాడు. మహిళల సింగిల్స్‌లో దేవిక మరోసారి నిలకడైన ప్రదర్శనతో జపాన్ క్రీడాకారిణి రికో గుంజిని 22-20, 21-19 తేడాతో ఓడించింది. సెమీఫైనల్లో డెన్మార్క్ క్రీడాకారిణి లైన్ క్రిస్టోఫర్సన్‌తో తలపడనుంది.

## ఆసియా క్రీడలకు సిద్ధమవుతున్న నీరజ్ చోప్రా

**న్యూఢిల్లీ, జూన్ 27:** భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా... జపాన్‌లో జరిగే ఆసియా క్రీడల్లో బరిలోకి దిగనున్నాడు. ఈ మేరకు భారత అథ్లెటిక్స్ సమాఖ్య సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ అదిల్లే సుమరివాలా ధృవీకరించారు. ఈ ఆసియా క్రీడలు సెప్టెంబర్‌లో జపాన్‌లో జరగనున్నాయి. గత ఏడాది టోక్యో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు ముందు నీరజ్ చోప్రా గాయపడ్డాడు. అప్పటినుంచి పోటీలకు దూరంగా ఉన్నాడు. గాయం నుంచి కోలుకుని ఇటీవలే దోహా డైమండ్ లీగ్ బరిలోకి దిగిన నీరజ్ చోప్రా మెడల్ సాధించడంలో విఫలమయ్యాడు. అతను 85.69 మీటర్లు త్రో విసిరి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. నీరజ్ చోప్రా గాయం నుంచి పూర్తి స్థాయిలో కోలుకున్నాడని, ఆసియా క్రీడల్లో మరోసారి పతకంతో మెరుస్తాడని సుమరివాలా ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీలంకపై భారత్-ఏ జట్టుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం

**గాలే, జూన్ 27:** గాలేలో జరుగుతున్న మొదటి అనధికారిక టెస్ట్‌లో భారత బౌలర్లు జోరు చూపారు. శ్రీలంక-ఏ తొలి ఇన్నింగ్స్‌ను 330పరుగులకే కుప్పకూల్చారు. యువ బౌలర్ అకీబ్ నబీ 4 వికెట్లు తీసి శ్రీలంక పతనాన్ని శాసించాడు. దీంతో భారత్-ఏకు 160 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్-ఏ మూడో రోజు ఆటముగిసేసరికి వికెట్ నష్టపోకుండా 48 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్(7) రిటైర్డ్‌హర్ట్ కాగా.... ఆయుష్ పాండే(20 నాటౌట్), దేవదత్ పడిక్కల్(20 నాటౌట్) క్రీజ్‌లో నిలిచారు.

ఓవర్ నైట్ స్కోర్ రెండు వికెట్లకు 113 పరుగులతో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన శ్రీలంక-ఏను యశ్ ఠాకూర్(2/51) దెబ్బకొట్టాడు. అర్ధశతకంతో విసిగించిన నువనిదు ఫెర్నాండో(84)ను బౌల్ట్ చేసిన ఠాకూర్ వికెట్ల వేటకు తెరతీశాడు. మరో ఎండ్‌లో అంజుల బండారా(70)ను వెనక్కి పంపిన అకీబ్ నబీ.. లోయర్ ఆర్డర్ పనిపట్టాడు. నబీ ధాటికి శ్రీలంక-ఏ తొలి ఇన్నింగ్స్‌లో330 పరుగులకే ఆలౌటైంది. శ్రీలంక ఇన్నింగ్స్‌లో ఫెర్నాండో 84 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. బండారా, అరాచిగే అర్ధసెంచరీతో రాణించడంతో శ్రీలంక-ఏ ఫాలోఆన్ తప్పించుకుంది. భారత బౌలర్లలో నబీ 58 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. యశ్ ఠాకూర్, హర్ష్ దూబే చెరో రెండు వికెట్లు తీశారు.

# జర్మనీకి ఈక్వెడార్ షాక్

న్యూయార్క్, జూన్ 27: ఫిఫా ప్రపంచకప్ 2026లో సంచలనం నమోదైంది. నాలుగు సార్లు ప్రపంచ ఛాంపియన్ జర్మనీకి ఈక్వెడార్ షాకిచ్చింది. గ్రూప్-ఈలో భాగంగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఈక్వెడార్ జట్టు 2-1 గోల్స్ తేడాతో జర్మనీపై విజయం సాధించింది. ఈ గెలుపుతో ఈక్వెడార్ నాకౌట్‌కు దూసుకెళ్లింది. జర్మనీ ఇప్పటికే నాకౌట్‌కు అర్హత సాధించింది.

మ్యాచ్ ప్రారంభమైన తర్వాత జర్మనీ మెరుపు దాడికి దిగింది. రెండో నిమిషంలోనే జర్మనీ ఆటగాడు ఫ్లోరియన్ విర్ట్జ్ అందించిన అద్భుతమైన పాస్‌ను లెరాయ్ సనే గోల్‌గా మలిచాడు. జర్మనీ ప్రపంచకప్ చరిత్రలోనే ఇది రెండో అత్యంత వేగవంతమైన గోల్. అయితే, ఈక్వెడార్ ఏమాత్రం వెనకడుగు వేయలేదు. 9వ నిమిషంలో మిడ్‌ఫీల్డ్‌లో బంతిని అందుకున్న ఈక్వెడార్ యువ ఆటగాడు నిల్సన్ అంగులో సుదూరం నుంచి ఒక అద్భుతమైన లాంగ్‌రేంజ్ షాట్ కొట్టాడు. అది నేరుగా నెట్‌లోకి దూసుకెళ్లింది. దీంతో ఫస్టాఫ్ ముగిసే సరికి ఇరు జట్లు 1-1తో సమానంగా నిలిచాయి.

రెండో అర్ధభాగంలో జర్మనీ వేగానికి ఈక్వెడార్ బ్రేకులు వేసింది. 77వ నిమిషంలో లభించిన కార్నర్ కిక్‌ను ఈక్వెడార్ చక్కగా వినియోగించుకుంది. కెవిన్ గాల్లోకి లేచి బంతిని ఫ్లిక్ చేయగా అక్కడ సిద్ధంగా ఉన్న గొంజాల్లో ప్లాటా మెరుపు వేగంతో స్పందించి బంతిని గోల్ పోస్ట్‌లోకి నెట్టాడు. దీంతో ఈక్వెడార్ 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. చివరి నిమిషాల్లో గోల్స్ సమం చేయడం కోసం జర్మనీ సర్వశక్తులూ ఒడ్డింది. కానీ, ఈక్వెడార్ డిఫెండర్లు చక్కగా ఆడుకున్నారు. జర్మనీ ప్రయత్నాలన్నింటినీ తిప్పికొట్టి 2-1తో చారిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఈక్వెడార్ ప్రపంచకప్ గ్రూప్ స్టేజ్ దాటి నాకౌట్ చేరడం ఇది కేవలం రెండో సారి. 2006 మొదటిసారి నాకౌట్ కు అర్హత సాధించింది.





# చరిత్ర సృష్టించిన కాబో వెర్డే

**హూస్టన్, జూన్ 27:** చిన్న దేశం పెద్ద ఆటతో అదరగొడుతున్న కాబో వెర్డే.. ఫిఫా ప్రపంచకప్ 2026లో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఒక్క మ్యాచ్‌కూడా గెలవకుండానే.. ఆడుతున్న తొలి సాకర్ వరల్డ్ కప్‌లోనే నాకౌట్‌లో ప్రవేశించింది. స్పెయిన్, ఉరుగ్వేలతో మ్యాచ్‌లను డ్రా చేసిన కాబో వెర్డే... సౌదీ అరేబియాతో జరిగిన మూడో మ్యాచ్‌ను కూడా డ్రాగా ముగించింది. మూడు పాయింట్లతో స్పెయిన్ తర్వాత రెండో స్థానంతో గ్రూప్-హెచ్ నుంచి నాకౌట్ చేరింది. ఈ క్రమంలో ఫిఫా ప్రపంచ కప్‌లో నాకౌట్ దశకు అర్హత సాధించిన అత్యంత చిన్న దేశంగా కాబో వెర్డే రికార్డు కొట్టింది.

**తొలి ఫిఫాలోనే సంచలనం!**

సాకర్ వరల్డ్‌కప్‌లో ఆడుతున్నతొలిసారే కాబో వెర్డే అద్భుత ప్రదర్శన కనబరిచింది. స్పెయిన్, ఉరుగ్వే, సౌదీ అరేబియా వంటి జట్లున్న గ్రూప్-హెచ్‌లో అజేయంగా నిలిచింది. ఇప్పటికే స్పెయిన్, ఉరుగ్వే లాంటి బలమైన జట్లను నిలువరించిన కాబో వెర్డే తాజాగా సౌదీ అరేబియాతో మ్యాచ్‌ను కూడా డ్రా చేసుకుంది. ఈ మ్యాచ్ గోల్ లెస్ డ్రాగా ముగిసింది. ఒక్క మ్యాచ్‌లో కూడా విజయం సాధించకుండానే నాకౌట్‌కు చేరిన జట్టుగానూ కాబో వెర్డే అరుదైన ఘనత సాధించింది.ఇలాంటి సందర్భాలు ఫిఫా చరిత్రలో చాలా అరుదుగా నమోదు అయ్యాయి. 1958లో వేల్స్, 1990లో ఐర్లాండ్, నెదర్లాండ్స్ అలాగే 1998లో చిలీ జట్లు 3 పాయింట్లతో నాకౌట్ దశకు చేరుకున్నాయి.

**గ్రూప్-హెచ్ నుంచి రెండే**

ఈ గ్రూప్‌లో స్పెయిన్ టాప్‌లో నిలిచింది. మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, ఒక డ్రాతో ఏడు పాయింట్లు సాధించింది. దీంతో నాకౌట్‌కు దూసుకెళ్లింది. ఆ తర్వాత స్థానంలో ఉన్న కాబో వెర్డే కూడా రౌండ్ 32కు క్వాలిఫై అయ్యింది. దీంతో ఈగ్రూప్ నుంచి స్పెయిన్, వెర్డే జట్లు నాకౌట్‌కు వెళ్లగా, రెండు సార్లు ఛాంపియన్ ఉరుగ్వే, సౌది అరేబియా ఇంటిబాట పట్టాయి.

# ఎఫ్టీయేల జోష్‌తో టెక్స్‌టైల్ రంగం

**న్యూఢిల్లీ,జూన్ 27:** భారత్ వివిధ దేశాలతో చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ఎఫ్‌టీఏలు, పోటీ దేశమైన బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ, సామాజిక అస్థిరతతో దేశీయ టెక్స్‌టైల్ పరిశ్రమకు కొత్త ఊపు లభించింది. విస్తరణ, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు, ఆధునికీకరణ కోసం టెక్స్‌టైల్ కంపెనీలు భారీగా మూలధనం సమీకరించేందుకు స్టాక్ మార్కెట్‌కు వస్తున్నాయి.మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ఇప్పటికే ఐదు టెక్స్‌టైల్ కంపెనీలు ఐపీఓల ద్వారా రూ.500 కోట్లకు పైగా సమీకరించేందుకు దరఖాస్తులు సమర్పించాయి.వీటిలో 3 కంపెనీలు ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో, మరో రెండు కంపెనీలు ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్‌లో లిస్టింగ్‌కు సిద్ధమవుతున్నాయి. ఆల్పైన్ టెక్స్‌వర్ల్డ్, ఆస్థా స్పిన్‌టెక్స్, టీసీ టెర్రీ టెక్స్‌టైల్ కంపెనీలు ఐపీఓలు తీసుకురానుండగా శ్రీధర్ స్పిన్నర్స్, శ్రీరామ్ ట్విస్టెక్స్ ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్‌లో లిస్టింగ్ కానున్నాయి.రాష్ట్ర ప్రభుత్వాలు కూడా టెక్స్‌టైల్ రంగానికి ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు, మూలధన సబ్సిడీలు, ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రోత్సాహక పథకాలు అమలు చేస్తున్నాయి. భారత్ టెక్స్‌టైల్ మార్కెట్ పరిమాణాన్ని 2030 నాటికి 350 బిలియన్ డాలర్లకు పెంచాలని కేంద్రలక్ష్యంగా ఉంది.

ఇందుకు ఎగుమతులు వార్షికంగా 22 శాతం, దేశీయ డిమాండ్ 10 శాతం చొప్పున పెరుగుతాయని అంచనా వేస్తోంది.ప్రపంచ వస్త్రఎగుమతుల్లో భారత్ వాటా కేవలం 4 నుంచి 5శాతం మాత్రమే ఉండటంతో, చైనాపై ఆధారాన్ని తగ్గించాలనుకుంటున్న అంతర్జాతీయ బ్రాండ్ల నుంచి భారత్‌కు మరింత వ్యాపార అవకాశాలు లభించే అవకాశం ఉందని అంచనా. ఎఫ్‌టీఏలతో కొత్త ఆశలుయూకే, యూరోపియన్ యూనియన్, అమెరికాతో ప్రతిపాదిత ఎఫ్‌టీఏలుఅమల్లోకి వస్తే భారత టెక్స్‌టైల్ రంగానికి దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలు మెరుగుపడతాయని నిపుణులు భావిస్తున్నారు.




## ఐపిఓలతో 500కోట్ల సమీకరణకు రెడీ

గత ఐదేళ్లుగా యూరప్, యూకే మార్కెట్లలో 9 నుంచి 12 శాతం దిగుమతి సుంకాల కారణంగా భారత టెక్స్‌టైల్ రంగం ఇబ్బందులు ఎదుర్కొంది. తాజా ఎఫ్‌టీఏలతో పరిస్థితి పూర్తిగా మారింది. స్వతంత్ర మార్కెట్ విశ్లేషకుడు అరుణ్ కేజ్రీవాల్ మాట్లాడుతూ.. గుజరాత్‌కు చెందిన టెక్స్‌టైల్ కంపెనీలు సోలార్ ప్రాజెక్టులు,మూలధన పెట్టుబడులపై పన్ను రాయితీల వంటి ప్రభుత్వ ప్రోత్సాహకాలతో లాభపడుతున్నాయని తెలిపారు. బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న సామాజిక అశాంతి, ఆర్థిక మందగమనం భారత టెక్స్‌టైల్ కంపెనీలకు ప్రపంచ మార్కెట్లో తమ వాటాను పెంచుకునే అవకాశంగా మారిందన్నారు. చైనాలో తయారీ వ్యయాలు పెరగడం, ఎగుమతులపై ఆంక్షలు ఉండటంతో భారత ఎగుమతిదారులకు అదనపు ప్రయోజనం కలుగుతోందని, దీంతో అనేక కంపెనీలు మరింత వ్యవస్థీకృతంగా ఎదిగి స్టాక్ మార్కెట్ లోకి అడుగుపెడుతున్నాయని పేర్కొన్నారు.

# ఎంఎస్ఎంఇ రంగానికి 25 లక్షల కోట్ల రుణపరపతి లోటు



## డెల్లాయిట్ అధ్యయన నివేదిక

**న్యూఢిల్లీ,జూన్ 27:** భారత ఎంఎస్ఎంఈ రంగంలో రుణాల లోటు సుమారు రూ.25 లక్షల కోట్లుగా అంచనా వేసినట్లు డెల్లాయిట్ అధ్యయన నివేదిక తెలిపింది. ఈ రంగం దేశ జీడీపీలో చేస్తున్న వాటా, అవసరమైన క్రెడిట్‌టుజీడీపీ నిష్పత్తిని పరిగణనలోకి తీసుకుంటే ఈ లోటు రూ.50 లక్షల కోట్లకు మించి ఉండే అవకాశం ఉందని పేర్కొంది భారత్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా కొనసాగుతున్న నేపథ్యంలో, దీర్ఘకాలిక వృద్ధిని సాధించాలంటే ఆర్థిక సేవల విస్తరణతో పాటు చిన్న వ్యాపారాలకు రుణాల కేటాయింపును పెంచడం అత్యంత అవసరమని డెలాయిట్ అభిప్రాయపడింది.

డిజిటల్ చెల్లింపుల్లో భారీ పురోగతిదేశంలో ఆర్థిక సేవల విస్తరణలో గణనీయమైన పురోగతి నమోదైందని నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం దేశంలోని 89 శాతం మంది పెద్దలకు బ్యాంకు ఖాతాలు ఉండగా, యూపీఐ ద్వారా ప్రతి నెల 20 బిలియన్లకు పైగా లావాదేవీలు జరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగే రియల్‌టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో దాదాపు సగం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయని పేర్కొంది. దేశంలో 16 శాతం బ్యాంకు ఖాతాలు క్రియాశీలంగా లేవని, కేవలం 15 శాతం మంది మాత్రమే అధికారిక రుణాలను వినియోగిస్తున్నారని తెలిపింది. ప్రపంచ సగటు 24 శాతం కాగా, భారతదేశంలో ఈ సంఖ్య చాలా తక్కువగా ఉందని పేర్కొంది. బీమా విస్తరణ జీడీపీలో 3.7 శాతంగా ఉండగా, ఇది ప్రపంచ సగటులో సగానికి సమానమని వెల్లడించింది.ఎంఎస్ఎంఈలకు నగదు ప్రవాహం ఆధారిత రుణాలపై దృష్టిఆర్థిక సమ్మిళితతను మరింత బలోపేతం చేయాలంటే విధానపరమైన సంస్కరణలు అవసరమని నివేదిక సూచించింది. అకౌంట్ అగ్రిగేటర్ వ్యవస్థ ద్వారా నగదు ప్రవాహం ఆధారిత ఎంఎస్ఎంఈ రుణాలను విస్తృత స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొంది.


చిన్న వ్యాపారులు, దుకాణదారులు, కాంట్రాక్టర్లు, కళాకారులు తదితరులకు రుణాలు సులభంగా, తక్కువ ఖర్చుతో లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది.రుణాల ప్రాప్యతను పెంచడం, బీమా సేవలను విస్తరించడం, ఆర్థిక అవగాహనను పెంపొందించడం, డిజిటల్ సేవల ఉన్న అంతరాలను తగ్గించడం వంటి చర్యలు తీసుకుంటేనే ఆర్థిక సమ్మిళితత నిజమైన ఆర్థిక భాగస్వామ్యం, స్థిరమైన వృద్ధి, ఆర్థిక భద్రతకు దోహదపడుతుందని డెలాయిట్ నివేదిక స్పష్టం చేసింది. గ్రామీణ, అర్ధపట్టణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆర్థిక సేవలను విస్తరించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త వృద్ధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంది.

# ఇండియా కమర్షియల్ ప్రాజెక్టులపైనే ఇన్వెస్టర్ల ఫోకస్

## నైట్‌ఫ్రాంక్ ఇండియా సర్వే నివేదిక

**ముంబయి,జూన్ 27:** దేశీయ రియల్ ఎస్టేట్ రంగంలో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో తగ్గినప్పటికీ రియాల్టీలో బలహీనతకు సంకేతం కాదని, ప్రపంచ ఆర్థిక పరిస్థితుల ప్రభావమేనని నిపుణులు చెబుతున్నారు.ఈ ఏడాది తొలి అర్ధభాగంలో రియల్ ఎస్టేట్ రంగంలో మొత్తం 1.13 బిలియన్ డాలర్ల ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు నమోదయ్యాయి. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన 1.47 బిలియన్ డాలర్లతో పోలిస్తే 23 శాతం తగ్గుదల కనిపించింది.ఈ తగ్గుదలకు ప్రపంచవ్యాప్తంగా అధిక వడ్డీ రేట్లు, ద్రవ్య లభ్యత తగ్గడం, అభివృద్ధి చెందుతున్న దేశాలు అభివృద్ధి చెందిన దేశాల మధ్య రాబడుల వ్యత్యాసం తగ్గడం వంటి అంశాలు కారణమని నైట్ ఫ్రాంక్ ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శిశిర్ బైజాల్ వెల్లడించారు. పెట్టుబడిదారుల దృష్టి ప్రధానంగా ఆఫీస్ విభాగంపైనే కేంద్రీకృతమైంది. మొత్తం పెట్టుబడుల్లో 89 శాతం వాటా కార్యాలయ భవనాలకే దక్కింది. ఈ విభాగంలో పెట్టుబడులు గత ఏడాదితో పోలిస్తే 33 శాతం పెరిగి దాదాపు 998 మిలియన్ డాలర్లకు చేరాయి.

గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, బహుళజాతి సంస్థలు, దేశీయ కంపెనీల నుంచి కార్యాలయ స్థలాలకు పెరుగుతున్న డిమాండ్ ఇందుకు ప్రధాన కారణంగా నిలిచింది. ఇప్పటికే నిర్మాణం పూర్తయి అద్దె ఆదాయం అందిస్తున్న కార్యాలయ భవనాలపైనే పెట్టుబడిదారులు ఎక్కువ ఆసక్తి చూపారు.మొత్తం కార్యాలయ పెట్టుబడుల్లో 75 శాతం పూర్తయిన ఆస్తులకే వెళ్లగా, గత ఏడాది ఇదే వాటా 53 శాతంగా ఉంది. స్థిరమైన ఆదాయం, తక్కువ రిస్క్ కలిగిన ఆస్తులపై పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారని నైట్‌ఫ్రాంక్ తెలిపింది. నివాస గృహాల విభాగంలో మాత్రం పెట్టుబడులు గణనీయంగా తగ్గాయి. 2025 తొలి అర్ధభాగంలో 297 మిలియన్ డాలర్ల పెట్టుబడులు నమోదవగా, ఈ ఏడాది అదే కాలంలో అవి 128 మిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గృహాల డిమాండ్ బలంగానే ఉన్నప్పటికీ, నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టులపై పెట్టుబడిదారులు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు నివేదిక వెల్లడించింది.




నగరాల వారీగా చూస్తే ఢిల్లీఎన్‌సీఆర్ ప్రాంతం 411 మిలియన్ డాలర్ల పెట్టుబడులతో తొలి స్థానంలో నిలిచింది. తర్వాత పుణె, చెన్నై నగరాలు నిలిచాయి.మొత్తంగా చూస్తే, రియల్ ఎస్టేట్ రంగంలో ఇన్వెస్టర్ల వ్యూహం స్థిరమైన ఆదాయం, నాణ్యమైన ఆస్తులు, తక్కువ రిస్క్ ఉన్న ప్రాజెక్టుల వైపు మళ్లినట్లు నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక స్పష్టం చేసింది.

## రికార్డు స్థాయికి ఐటిసి వ్యాపారం

**ముంబయి,జూన్ 27:** నాన్‌సిగరెట్ ఎఫ్ఎంసీజీ వ్యాపారంలో ఐటిసి మరో రికార్డు సాధించింది.ఈ ఆర్థిక సంవత్సరంలో ఈకేటగిరీ కంపెనీ ఉత్పత్తులపై కస్టమర్లు చేసిన మొత్తం ఖర్చు 37వేల కోట్లను దాటింది.గత ఏడాదితో పోలిస్తే ఇది 9 శాతం పెరుగుదలగా సంస్థ వెల్లడించింది. ఐటిసి నివేదిక ప్రకారం సంస్థకు చెందిన 30కి పైగా స్వదేశీబ్రాండ్లు దేశవ్యాప్తంగా దాదాపు 28 కోట్ల కుటుంబాలకు చేరుతున్నాయి.ఈ బ్రాండ్లపై వినియోగదారుల వార్షిక వ్యయం 37వేల కోట్లకు పైగా నమోదైందని తెలిపింది.ఆశీర్వాద్, బింగో, సన్‌ఫీస్ట్, యిప్పీ, మంగళదీప్ వంటి ప్రముఖ బ్రాండ్లతో కూడిన నాన్‌సిగరెట్ ఎఫ్ఎంసీజీ విభాగం గత ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 100 కొత్త ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది.ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత, వ్యక్తిగత సంరక్షణ, సౌకర్యవంతమైన వినియోగం, ప్రీమియం ఉత్పత్తుల విభాగాల్లో ఈ కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టినట్లు ఐటీసీ తెలిపింది. సంస్థ లైఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ సెంటర్ పరిశోధనలు, ఉత్పత్తుల అభివృద్ధి బృందాల సహకారంతో ఈ ఆవిష్కరణలు జరిగాయని వెల్లడించింది.

## అనిల్ అంబానీ సెటిల్‌మెంట్ దరఖాస్తు తిరస్కరించిన సెబీ

**ముంబయి,జూన్ 27:** పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు మరో షాక్ తగిలింది.రూ.6,526కోట్ల నిధుల మళ్లింపువ్యవహారంలో సెటిల్‌మెంట్ కోరుతూ దాఖలు చేసిన దరఖాస్తులను సెబీ తిరస్కరించింది. ఇంజినీరింగ్ కాంట్రాక్టర్ సీఎల్ఈ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన రూ.6,526కోట్ల ఆర్థిక ఎక్స్‌పోజర్ కేసులో ఈనిర్ణయం తీసుకుంది.ఇతర దర్యాప్తు సంస్థలు కూడా ఇదే అంశంపై విచారణ జరుపుతున్నందున ప్రస్తుతం సెటిల్‌మెంట్‌కు అవకాశం లేదని సెబీ స్పష్టం చేసినట్లు సమాచారం.

ఈ వ్యవహారంలో రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిస్టింగ్ నిబంధనలు, మోసపూరిత మరియు అన్యాయ వాణిజ్య పద్ధతుల నిబంధనలు,



సంబంధిత పార్టీ లావాదేవీలకు సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించిందని సెబీ ఆరోపిస్తోంది. కంపెనీ నిధులను దుర్వినియోగం చేశారనే అభియోగాలు కూడా ఉన్నాయి. 2025 సెప్టెంబరులో సెబీ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసింది. 2018 నుంచి వసూలు కాకుండా ఉన్న రూ.6,526కోట్లను వడ్డీతో సహా కంపెనీకి తిరిగి చెల్లించాలని ఆనోటీసులో పేర్కొంది.వడ్డీతో కలిపితే మొత్తం రికవరీ మొత్తం దాదాపు రెట్టింపయ్యే అవకాశముందని తెలుస్తోంది. దాదాపు పదేళ్ల కాలంలో సీఎల్ఈకు సుమారు 17,670కోట్లు మళ్లించారని,అందులో కనీసం రూ.11,200 కోట్లు రిలయన్స్ ఏడీఏ గ్రూప్‌కు చెందిన సంస్థల్లో పెట్టుబడులుగా పెట్టినట్లు సెబీ ఆరోపించింది.సీఎల్ఈ పూర్తిగా స్వతంత్ర సంస్థేనని రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గతంలో స్పష్టం చేసింది.ఈ ఏడాది ప్రారంభంలో బాంబే హైకోర్టు మధ్యవర్తిత్వ కేంద్రంలో సీఎల్ఈతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు తెలిపింది.

## కోటక్ బ్యాంకు సిఇఒగా తప్పుకుంటున్న వాస్వానీ

**ముంబయి,జూన్ 27:** కోటక్ మహీంద్రా బ్యాంక్ ప్రస్తుత ఎండీ, సీఈఓ అశోక్ వాస్వానీ తన ప్రస్తుత పదవీకాలం ముగిసిన తర్వాత మరోసారి బాధ్యతలు చేపట్టబోనని బోర్డుకు తెలియజేశారు. ఆయన ప్రస్తుత పదవీ కాలం 2026 డిసెంబర్ 31తో ముగియనుంది. వ్యక్తిగత కారణాల వల్ల తిరిగి నియామకం కోరుకోవడం లేదని వాస్వానీ వెల్లడించినట్లు బ్యాంక్ శనివారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు ఇచ్చిన నివేదికలో తెలిపింది. ఆయన నిర్ణయాన్ని గౌరవించిన బోర్డు, కొత్త మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎంపిక కోసం వారసత్వ ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించినట్లు వెల్లడించింది. నియంత్రణ సంస్థల నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా కొత్త సీఈఓ నియామక ప్రక్రియను పూర్తి చేస్తామని బ్యాంక్ స్పష్టం చేసింది. వాస్వానీ పదవీకాలం ముగియడానికి ఇంకా ఆరు నెలలకుపైగా సమయం ఉండటంతో, వారసుడి ఎంపికకు బ్యాంక్‌కు తగినంత సమయం లభించనుంది.ఈ ప్రకటన నేపథ్యంలో సోమవారం కొటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు మార్కెట్లో పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంది. గత 52 వారాల్లో ఈ షేరు రూ.345.50 నుంచి రూ.453.20 మధ్య ట్రేడైంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14